

# కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 15 నవంబర్ 2025 16 పేజీలు


# అన్నీ తానై అన్నింటా ఆమె అయి..





క్షేత్రస్థాయిలో కార్యసాధకులై .. రాణిస్తున్న మహిళా ఖా(కీ)మణులు




2లో

కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త: మహిళలు అంటే ఒకప్పుడు సమాజంలో చిన్నచూపు ఉండేది. నాలుగు గోడల మధ్య వంటింటికే వారిని పరిమితం చేసింది అప్పటి సమాజం. కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది.పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. చిన్నచూపుకు గురైన చోటే సమాజంలోని అందరి చూపును తమవైపు తిప్పుకునే స్థాయికి ఎదిగారు. ఖాకీ యూనిఫామ్ కనపడితే భయపడిన వాళ్లు.... కాఠిన్యం అంటే తెలియనివాళ్ళు ఖాకీ బట్టలు వేసుకొని అదే రంగంలో రాణిస్తూ అందరికీ ఆదర్శప్రాయమై కరీంనగర్ జిల్లా కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు సిబ్బందిపై వార్త ప్రత్యేక కథనం....

## పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర పట్టుపడిన రూ.6500.. ముగ్గురు డాక్యుమెంట్ రైటర్స్, సబ్ రిజిస్ట్రార్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ఎసిబి



2లో

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు కలకలం రేపాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎసిబి అధికారులు ఏకకాలం లో పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చిన ఎసిబి అధికారులు ఆఫీసులో రికార్డులతోపాటు రిజిస్ట్రేషన్ల వివరాలపై జల్లెడ పట్టారు. సోదాల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయంలో ఉన్న ముగ్గురు డాక్యుమెంట్ రైటర్స్ నుంచి రూ.6500, వారి ఫోన్స్‌తోపాటు, సబ్ రిజిస్ట్రార్ కిరణ్‌కుమార్ ఫోన్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు.

## గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి



ప్రజా ప్రభుత్వ పాలన పేదలకు అండగా ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్..

నంది మేడారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం నంది మేడారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నంది మేడారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల, 2లెన్ల షిఫ్టింగ్ కోసం 36 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ సమాఖ్య మహిళా సంఘాల కోసం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల మంజూరు చేశామని, అంగన్వాడి భవన నిర్మాణం కోసం 11 లక్షలు మంజూరు చేసామని, తన దగ్గర ఉన్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి అదనంగా మరో 5 లక్షలు నుంచి 10 లక్షల వరకు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

## ఇందిరా మహిళా శక్తి చీరల ఉత్పత్తి లక్ష్యం చేరాలి

వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తాం.. మార్కెట్‌కు అనుగుణంగా ముందుకు వెళ్లాలి.. జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్.. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పై సమీక్ష సమావేశం



2లో

# అన్నీ తానై.... అన్నింటా "ఆమె" అయి....

### క్షేత్రస్థాయిలో కార్యసాధకులై .. రాణిస్తున్న మహిళా ఖా(కీ)మణులు

**కరీంనగర్ క్రైమ్,ప్రభాతవార్త:** మహిళలు అంటే ఒకప్పుడు సమాజంలో చిన్నచూపు ఉండేది. నాలుగు గోడల మధ్య వంటింటికే వారిని పరిమితం చేసింది అప్పటి సమాజం.కానీ ప్రస్తుతం పరిస్థితి మారింది.పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు. చిన్నచూపుకు గురైన చోటే సమాజంలోని అందరి చూపును తమవైపు తిప్పుకునే స్థాయికి ఎదిగారు. ఖాకీ యూనిఫామ్ కనపడితే భయపడిన వాళ్లు.... కాఠిన్యం అంటే తెలియనివాళ్ళు ఖాకీ బట్టలు వేసుకొని అదే రంగంలో రాణిస్తూ అందరికీ ఆదర్శప్రాయమై కరీంనగర్ జిల్లా కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీసు సిబ్బందిపై వార్త ప్రత్యేక కథనం....

### ఒక్కరితో మొదలై:

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం ఒక మహిళ ఎస్ఐ ఉండేది.కొంతకాలానికి మరో ఎస్ఐ చేరింది.తెలంగాణ ప్రాంతంలో వరంగల్ జోన్ పరిధిలో పోలీసు శాఖలో చేరాలంటే భయపడే స్థాయి నుండి మహిళలు కూడా పోలీస్ శాఖలో చేరేందుకు సిద్ధమయ్యారు.అప్పుడు మొదలైన మహిళల ధైర్యం నేడు ఎంతో మందికి ఆదర్శమైందని అనుకోవచ్చు. ఎస్ఐ ల తర్వాత కొంతమంది కానిస్టేబుల్ గా పోలీస్ శాఖలో చేరి విధులు నిర్వర్తించారు.అప్పటినుంచి పోలీసు నియామకాలు జరిగిన ప్రతి సమయంలో ఒకరిద్దరు మహిళా పోలీసులు రావడం కొంత సాధారణమైంది. కానీ 2010 తర్వాత యువతులు పోలీస్ శాఖలో చేరేందుకు ఉత్సాహం చూపించడం మొదలుపెట్టారు.ఫలితంగా ఉమ్మడి రాష్ట్రంలో మహిళా పోలీసుల సంఖ్య భారీగా పెరుగుతూ వచ్చింది.సాధారణ చదువులు చదివి పోలీస్ శాఖలో చేరిన చాలామంది యువత నేటి తరానికి ఆదర్శంగా మారారనే చెప్పుకోవచ్చు.ప్రభుత్వ ఉద్యోగాల కల్పన మరే ఇతర రంగంలోనూ కొలువులు పెద్దగా ఖాళీలు లేకపోవడంతో పోలీస్ శాఖలో చేరేందుకు బీటెక్,ఎంటెక్ చదివిన యువత కూడా పోటీ పడడం ప్రారంభమైంది.యువకులతో పాటు బీటెక్ ఎంటెక్ చదివిన యువతులు కూడా పోలీస్ శాఖలో చేరేందుకు ఆసక్తి కనబరచడంతో నేడు పోలీస్ శాఖలో ఒక్కో జిల్లాలో సుమారు 200 మందికి పైగా మహిళా సిబ్బంది పని చేస్తున్నారంటే పోలీస్ శాఖపై ఉన్న మక్కువ ఏమిటో అర్థమవుతుంది.ఇక ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో సుమారు 250కి



పైగా మహిళలు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తున్నట్లు సమాచారం..

### క్షేత్రస్థాయిలో కార్యసాధకులై:

పోలీసు శాఖలో చేరిన చాలామంది మహిళలు అధికారి స్థాయి వారిని పక్కకు పెడితే, కిందిస్థాయి సిబ్బంది నాలుగు గోడలకే పరిమితమయ్యేవారు. ఒకప్పుడు కల్లోలిత ప్రాంతంగా చెప్పుకున్న వరంగల్ జోన్ పరిధిలో పోలీస్ శాఖలో చేరిన మహిళలు స్టేషన్లకే పరిమితమై విధులు నిర్వర్తించేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. ఉన్నత చదువులు చదివి పోలీస్ శాఖలో చేరిన చాలామంది యువతులు సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉండడంతో అన్నింట తానై స్టేషన్ నిర్వహణతో పాటు శాంతి భద్రతల పర్యవేక్షణ కూడా పురుషులతో పోటీపడి విధులు నిర్వహిస్తున్నారు. స్టేషన్ రికార్డుల నిర్వహణ,సీసీటీఎన్ఎస్,కోర్టు విధులు,బందోబస్తుతోపాటు పెట్రోలింగ్ కూడా నిర్వహిస్తున్నారు.క్షేత్రస్థాయిలో శాంతిభద్రతల పర్యవేక్షణలో భాగంగా బ్లూ కోల్ట్స్ విధులు నిర్వహిస్తూ, ట్రాఫిక్ క్రమబద్ధీకరిస్తూ, వాహనాలు తనిఖీ చేస్తూ రాత్రివేళ గస్తీ నిర్వహిస్తూ అన్నితామై పోలీస్ శాఖ విభాగాలను నడిపిస్తున్నారు.ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మహిళలు పోలీస్ శాఖలో విధులు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తూ మగవారితో సమానంగా పోటీపడి ముందుకు సాగుతున్నారు.ఉమ్మడి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లో రికార్డుల నిర్వహణ, బందోబస్తు పెట్రోలింగ్ విధులతోపాటు ట్రాఫిక్ విభాగంలో కూడా మహిళా పోలీసులు మగవారితో సమానంగా రహదారులపై నిలబడి విధులు నిర్వర్తిస్తున్నారు. అన్ని తానే అయి....అన్నింటా తామై ముందుకు సాగుతున్న మహిళ పోలీసులు ఆదర్శంగా నిలుస్తున్నారు.





### ఇందిరా మహిళా శక్తి

# చీరల ఉత్పత్తి లక్ష్యం చేరాలి

### వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వ ఆర్డర్లు అందిస్తాం

### మార్కెట్‌కు అనుగుణంగా ముందుకు వెళ్లాలి

### జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ పై సమీక్ష సమావేశం

**సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త :** మహిళా సంఘాల సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ లక్ష్యం చేరాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో చేనేత జౌళి శాఖ అధికారులు, వస్త్ర పరిశ్రమ కార్మికులు, ఆసాములు, యజమానులతో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఇందిరా మహిళా శక్తి యూనిఫాం చీరల క్లాత్ ఆర్డర్ కేటాయింపు, ఉత్పత్తిపై మాక్స్ సొసైటీలు వారీగా సమీక్షించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన ఆర్డర్ ప్రకారం వస్త్ర పరిశ్రమ బాధ్యులు ఈ నెల 24 వ తేదీలోగా పూర్తి చేయాలని సూచించారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అన్ని ఆర్డర్లు అందిస్తామని స్పష్టం చేశారు. అలాగే పరిశ్రమ బాధ్యులు సైతం మార్కెట్ ఆర్డర్లు పొందేలా ముందుకు సాగాలని పేర్కొన్నారు. కార్మికుల విజ్ఞప్తి మేరకు ఐడీఓసీలో ఉన్న చేనేత జౌళి శాఖ కార్యాలయం సిరిసిల్లలోని కార్యాలయానికి తరలిస్తామని తెలిపారు. వస్త్ర పరిశ్రమలోని వారందరూ నేతన్న భద్రత, నేతన్న భరోసా పథకాల్లో నమోదు కావాలని సూచించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా యోజన, ప్రధాన మంత్రి సురక్ష భీమా యోజనలో నమోదు కావాలని కోరారు. దీంతో వారి కుటుంబాలకు ఎంతో భరోసాగా ఉంటుందని, ఈ నెల 18, 19 తేదీల్లో ప్రత్యేక క్యాంపులు పెట్టి అర్హులందరిని చేర్పించాలని ఆదేశించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కింద అమలు అవుతున్న పథకాల పూర్తి సమాచారం, సబ్సిడీ వివరాలతో కూడిన పంప్లేట్లు సిద్ధం చేసి, వస్త్ర పరిశ్రమ వారికి అందించాలని సూచించారు. ఆధునికత పై అవగాహన పెంచుకొని, నూతన పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాలని పేర్కొన్నారు.విద్యుత్, పాత బకాయిల విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని ఇంచార్జి కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో చేనేత జౌళి శాఖ ఏడీ రాఘవరావు, డీఆర్డీఓ శేషాద్రి, ఎల్డీఎం మల్లికార్జున రావు, అధికారులు, సిబ్బంది, వస్త్ర పరిశ్రమ బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు

### డాక్యుమెంట్ రైటర్స్ దగ్గర పట్టుపడిన రూ.6500

### ముగ్గురు డాక్యుమెంట్ రైటర్స్, సబ్ రిజిస్ట్రార్ ఫోన్ స్వాధీనం చేసుకున్న ఎసిబి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:** పెద్దపల్లి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఎసిబి సోదాలు కలకలం రేపాయి. రాష్ట్ర వ్యాప్తంగా ఎబిసి అధికారులు ఏకకాలంలో పలు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో సోదాలు నిర్వహించారు. అందులో భాగంగా శుక్రవారం సాయంత్రం పెద్దపల్లి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయంకు వచ్చిన ఎసిబి అధికారులు ఆఫీసులో రికార్డులతోపాటు రిజిస్ట్రేషన్ల వివరాలపై జల్లెడ పట్టారు. సోదాల సమయంలో నిబంధనలకు విరుద్ధంగా కార్యాలయంలో ఉన్న ముగ్గురు డాక్యుమెంట్ రైటర్స్ నుంచి రూ.6500, వారి ఫోన్స్‌తోపాటు, సబ్ రిజిస్టార్ కిరణ్‌కుమార్ ఫోన్‌ను సైతం స్వాధీనం చేసుకున్నారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో పనిచేసే డ్రైవర్ ఫోన్ నెంబర్‌కు, పలువురు డాక్యుమెంట్ రైటర్ల నుంచి ఆన్‌లైన్‌లో మనీ లావాదేవీలు జరిగినట్లు ఎసిబి అధికారులు గుర్తించారు. అలాగే శుక్రవారం రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో చేసిన ఐదు డాక్యుమెంట్స్‌పై కోడ్స్ రాసి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. దీంతో కేసు నమోదు చేసి విచారణ చేపట్టి త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామని ఎసిబి డీఎస్పీ విజయ్‌కుమార్ తెలిపారు.



# గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి

### ప్రజా ప్రభుత్వ పాలన పేదలకు అండగా

### ఎల్లవేళలా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్.. నంది మేడారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పెద్దపల్లి జిల్లా బ్యూరో/పెద్దపల్లి, ప్రభాతవార్త:** గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధి ప్రజా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. ధర్మారం మండలం నంది మేడారంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షతో కలిసి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ నంది మేడారం గ్రామ అభివృద్ధి పై ప్రత్యేక దృష్టి సారించడం జరిగిందని అన్నారు. గ్రామంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాల, కరెంట్ షిఫ్టింగ్ కోసం 36 లక్షలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు. గ్రామ సమాఖ్య మహిళా సంఘాల కోసం భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల మంజూరు చేశామని, అంగన్వాడి భవన నిర్మాణం కోసం 11 లక్షలు మంజూరు చేసామని, తన దగ్గర ఉన్న స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుంచి అదనంగా మరో 5 లక్షలు నుంచి 10 లక్షల వరకు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. నంది మేడారం గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. 30 పడకల ఆసుపత్రి నిర్మాణం పూర్తయిందని అందులో అవసరమైన సిబ్బంది, పరికరాలు త్వరగా ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు ప్రారంభిస్తామని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతును రాజు చేసేందుకు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ 25 లక్షల మంది రైతులకు 21 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ రెండు లక్షల వరకు పంట రుణమాఫీ పూర్తి చేసామని , రైతన్నలకు మద్దతు ధరతో పాటు సన్న వడ్లకు క్వింటాల్ 500 రూపాయల బోనస్ , రైతు భరోసా క్రింద 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో జమ చేశామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ సరఫరా ఆరోగ్యశ్రీ 10 లక్షల పెంపు, ఉగాది నుంచి రేషన్ లో సన్న బియ్యం సరఫరా, 11 లక్షల నూతన రేషన్ కార్డుల జారీ వంటి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పేదలకు సొంతింటి కార్యక్రమం విస్మరిస్తే ప్రజా ప్రభుత్వంలో మొదటి సంవత్సరం 4.5 లక్షల ఇండ్లు మంజూరు చేశామని, అర్హులైన ప్రతి ఒక్కరికి రాబోయే రోజులలో 3 విడతల్లో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తాను తీసుకుంటానని, ప్రతి సోమవారం లబ్ధిదారులకు ఖాతాలలో ఇందిరమ్మ ఇండ్ల డబ్బులు జమ చేస్తున్నామని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడారు. తదనంతరం మంత్రి నంది మేడారం మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ధర్మారం మండలానికి సంబంధించి వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మిషన్ భగీరథ, ఇరిగేషన్, పంచాయతీరాజ్ శాఖ, రెవెన్యూ శాఖ, విద్యుత్ శాఖలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పెండిరగ్ లో ఉన్న పనుల, అవసరమైన నిధుల గురించి, మంత్రి సమీక్షి ంచారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య, రెవెన్యూ డివిజనల్ అధికారి గంగయ్య, డీసీపీ కరుణాకర్, విద్యుత్ శాఖ సూపర్‌ండెంట్ గంగాధర్, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి పరిరక్షణకై ఐక్య ఉద్యమానికి జేఏసీ పిలుపు

### సింగరేణి పరిరక్షణకై ఐక్య ఉద్యమానికి జేఏసీపిలుపు

### గుర్తింపు సంఘాలకు కార్మిక సంఘాల ఐక్యవేదిక విజ్ఞప్తి

గోదావరిఖని ,ప్రభాతవార్త:

సింగరేణి పరిరక్షణకై గుర్తింపు పొందిన ప్రాథమిక కార్మిక సంఘాలు కలిసి పోరాట బాట ఎక్కడానికి సమయం ఆసన్నమైందని సింగరేణి కార్మిక సంఘాల జేఏసీ నాయకులు శుక్రవారం పిలుపునిచ్చారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక విధానాల ప్రభావంతో సింగరేణి సంస్థ భవిష్యత్తు అనిశ్చితిలో పడుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త బావులను ప్రారంభించకుండా, ఉన్న బావులను అమ్మకాలకు ఉంచడమే 42 వేల సింగరేణి కార్మికుల జీవితాలను గందరగోళంలోకి నెడుతోందని విమర్శించారు.శుక్రవారం ఐఎఫ్టీ యూ కార్యాలయంలో జరిగిన జేఏసీ సమావేశంలో ఈ అంశంపై విస్తృత చర్చ జరిగింది. సమావేశానికి జీఎల్బీకేఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ.కృష్ణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా జేఏసీ నాయకులు టి.శ్రీనివాస్, రియాజ్ అహ్మద్, మాదాసు రామమూర్తి, నీరటి రాజయ్య, కే.విశ్వనాథ్, మణిరామ్ సింగ్, పోచిమల్లు మాట్లాడుతూ!!సింగరేణి యాజమాన్యం కార్మికుల హక్కులు, భద్రత పట్ల నిరక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని, లాభాలలో నడుస్తున్న సంస్థను బలవంతంగా బావుల వేలంపాటల జోలికి తీసుకెళ్తే అది తీవ్ర ప్రతికూల ఫలితాలకే దారితీస్తుందని హెచ్చరించారు."సొంత బావులను మూసేసి పరాయి బావుల కోసం వెళ్లడం సరైన దిశ కాదు. గుజరాత్ మాదిరిగా సింగరేణి సంస్థకు నేరుగా బొగ్గు గనులు కేటాయించాలి" అని వారు డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి కొత్త బావుల తవ్వకాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నాలు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం మరియు యాజమాన్యం ముందుండాలని కోరారు.ఈ నెల 20న గోదావరిఖని ప్రాంతంలో జరగనున్న ఐక్యవేదిక సమావేశంలో సింగరేణి పరిరక్షణకై సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపుదిద్దుకుంటుందని జేఏసీ ప్రకటించింది. ఈ మేరకు గుర్తింపు సంఘాలకు మూడోసారి లేఖలు పంపినట్లు తెలిపారు.సమావేశంలో బొగ్గు గని కార్మిక సంఘం జనరల్ సెక్రటరీ జె.సీతారామయ్య, ఉద్యోగుల సంఘం నాయకులు కుమారస్వామి, ఏడుకొండలు, కొండి శ్రీనివాస్, ఐఎఫ్టీయూ నాయకులు నరేష్, రాజేశం, ఎడ్ల రవికుమార్, రాయ్ పోచం తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు విలువలు నేర్చుకుందాం

### విశ్వ భారతి బాలోత్సవం లో రామగుండం సీ ఐ ప్రవీణ్

గోదావరిఖని ,ప్రభాత వార్త:

విశ్వ భారతి విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వ భారతి బాలోత్సవం-2025 కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ముగిశాయి. నాలుగు రోజులపాటు సాగిన ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు క్రమశిక్షణ, సామాజిక విలువల పట్ల అవగాహన కలిగించాయి. ఈసారి విశ్వ భారతి బాలోత్సవం-2025" పేరిట విస్తృతంగా జరిపారు.జూనియర్, సీనియర్ విభాగాలుగా విభజించి సుమారు 30 అంశాలపై పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ పాటించాలని, వయసు పెరిగే కొద్దీ వినయం పెంపొందించుకోవాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో కూడా పిల్లలు ప్రతిభ కనబరిస్తే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఇలాంటి సృజనాత్మక ఆలోచనతో




కార్యక్రమాలు చేపట్టిన విశ్వ భారతి యాజమాన్యాన్ని ప్రశంసించారు.విశ్వ భారతి విద్యాసంస్థల చైర్మన్ బండారపు యాదగిరి గౌడ్ మాట్లాడుతూ, పిల్లల సమగ్ర అభివృద్ధి కోసం విద్యేతర కార్యక్రమాలను ప్రణాళికబద్ధంగా నిర్వహించామని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందించిన సహకారం ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ బండారపు తిరుపతి గౌడ్, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, జోసెఫ్ హైస్కూల్ హెడ్మాస్టర్ నోయల్ జోసెఫ్, ఇన్చార్జిలైన మధుకర్, శ్రీనివాస్, జగన్ పాల్గొన్నారు. న్యాయనిర్ణేతలుగా నేషనల్ యూత్ ప్రాజెక్టు సహకన్వీనర్ కె. యాదవరాజు, ప్రజా వార్త ప్రతినిధి గంగారపు వెంకటేశ్, సుజాత, అనూష రాజశ్రీ విధులు నిర్వహించారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొన్న కారు

### వధూవరులతో పాటు ఇద్దరికి గాయాలు

మానకొండూర్: ప్రభాతవార్త :



మానకొండూర్ మండలం సదాశివపల్లి గ్రామ శివారులో రైసుమిల్లుల వద్ద శుక్రవారం తెల్లవారు జామున జరిగిన రోడ్డు ప్రమాదంలో వధూవరులతో పాటు కారులో ప్రయాణిస్తున్న మరో ఇద్దరికి గాయాలయ్యాయి.స్థానిక పోలీసులు తెలిపిన వివరాల మేరకు..వీణవంక మండలం కొండపాక గ్రామానికి చెందిన సాయి చరణ్ అనే వ్యక్తి అదే మండలంలోని చల్లూరులో గురువారం జరిగిన వివాహానికి తన కారులో వెళ్ళాడు.శుక్రవారం తెల్లవారు జామున వధూవరులతో పాటు రిషికేష్ అనే వ్యక్తి కారులో చల్లూరు నుండి కరీంనగర్ వెళ్లేందుకు బయలుదేరారు.కారు మానకొండూర్ మండలం సదాశివపల్లి రైసుమిల్లుల ప్రాంతానికి చేరుకోగా ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి రోడ్డుపై పార్కింగ్ లైట్లు వేయకుండా నిలిపిన లారీని వెనుక నుండి ఢీకొంది.ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న వధూవరులతో పాటు సాయి చరణ్,రిషికేష్ గాయపడ్డారు.లారీ పార్కింగ్ లైట్లు వేయకుండా రోడ్డుపై లారీని నిలిపి ప్రమాదానికి కారణమైన లారీ డ్రైవర్ పై చర్యలు తీసుకోవాలని సాయి చరణ్ తండ్రి నరసింహా రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు. సదాశివ పల్లి నుండి మానకొండూరు వెళ్లే ప్రధాన రహదారి ఇరువైపులా రైస్ మిల్ల ఎదుట లారీలు, ట్రాక్టర్లు ప్రధాన రోడ్లపైనే నిలిపివేయడంతో పలు ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

## జూబ్లీహిల్స్ గెలుపుపై కాంగ్రెస్ సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజార్టీతో గెలుపొందడంపై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక రాజీవ్ రహదారి చౌరస్తా పై బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలు జెడ్పిటిసి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా హవా కొనసాగుతుందని అన్నారు. జూబ్లీహిల్స్ ఎన్నికలలో ప్రచారం నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దామోదర్ రావు, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, అమీర్శెట్టి తిరుపతి, తదితరులు పాల్గొన్నారు

## గుర్తు తెలియని కారు ఢీకొట్టడంతో ఇద్దరికీ గాయాలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ కల్లెడ గ్రామ శివారులో ధర్మపురి నుండి జగిత్యాల వైపు పల్సర్ బైక్ పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులను ఉదయం సమయంలో గుర్తుతెలియని కారు వచ్చి ఢీ కొట్టడంతో ఒకరి కుడి చేతికి మరొకరికి కాలికి రక్త గాయాలు కాగా జగిత్యాల లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారని ఫిర్యాదు మేరకు జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో బాధపడుతూ వ్యక్తి ఆత్మహత్య

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అనారోగ్యంతో బాధపడుతూ ఉరివేసుకుని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గొల్లపెల్లి మండలంలోని రంగదాముని పల్లిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి ఈర్తి హనుమంతు (47) గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు మానసిక పరిస్థితి కూడా బాగా లేకపోవడంతోపలు ఆసుపత్రిలలో చికిత్స పొందినా వ్యాధి నయం కాలేదు దీంతో జీవితం పై విరక్తి చెంది శుక్రవారం ఉదయం గ్రామ శివారులోని మామిడి చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుని భార్య ఈర్తి మల్లవ్వ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్ కానిస్టేబుల్ వెంకటేశం తెలిపారు.

## గంజాయి పెంపకం, సరఫరా అమ్మకానికి పాల్పడిన ముగ్గురు నిందితులకు 7 సంవత్సరాల జైలు శిక్ష

### ఒక్కరికీ 10,000 రూపాయల జరిమానా

### కీలక తీర్పును వెలువరించిన మొదటి అదనపు సెషన్స్ జడ్జ్ నారాయణ

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల పట్టణంలో 2024 సెప్టెంబర్ 28 పట్టణ పోలీసులు పెట్రోలింగ్ చేస్తుండగా, సాయంత్రం సమయంలో న్యూ బస్టాండ్ సమీపంలోని బాంబే షాపింగ్ మాల్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తిని దగ్గరకు పోలీసులు రాగానే ఆ వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించడంతో అతన్ని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న తెల్లని సంచిని పరిశీలించగా గంజాయి కనిపించడంతో వెంటనే తహసీల్దార్ జగిత్యాల ఇద్దరు పంచులను పిలిపించి పంచనామా నిర్వహించి చిలుక వాడకు చెందిన కిన్నెరి తన స్నేహితుడు ఆర్ముల్ల సాయి కుమార్ తో కలిసి అధిక లాభాల కోసం గోదావరి నది అవతల ఉన్న ఊట్నూర్ ప్రాంతంలో మడవి చందు అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు మొత్తం 250 గ్రాముల గంజాయి కొనుగోలు చేయడం జరిగిందని తెలిపాడు కేసు విచారణలో సేకరించిన ఆధారాలు, నిందితుల ఒప్పుకోలు, సాక్ష్యాలు ఆధారంగా, న్యాయమూర్తి నారాయణ నిందితులకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష ఒక్కరికీ రూ.10,000 జరిమానా విధించారు ఈ కేసులో నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ శ్రీ కిషోర్, పి.పి. కే. మల్లేశం గౌడ్ , సి ఎం ఎస్ ఎస్సై ఎస్. శ్రీకాంత్,కోర్ట్ కానిస్టేబుల్ లు శ్రీనివాస్,మహేందర్,సి ఎం ఎస్ కానిస్టేబుల్ రాజు నాయక్, కిరణ్ కుమార్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ప్రత్యేకంగా అభినందించారు ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పై కేసు లో నిందితుల చర్యలు చట్టవిరుద్ధమైనవే కాకుండా,సమాజానికి హానికరమైనవిగా పరిగానీచబడిందని గంజాయి వంటి మత్తు పదార్థాల పెంపకం,సరఫరా,విక్రయం వంటి అక్రమ కార్యకలాపాలపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ,ఇలాంటి నేరాలకు పాల్పడిన వారెవ్వరూ శిక్ష తప్పించుకోలేరని తెలిపారు.యువత చెడు అల్లవాట్లకు ,ఇటువంటి అక్రమ వ్యాపారాలకు దూరంగా ఉండి, చట్టాన్ని గౌరవించి సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు.

## జాతీయ స్థాయి పోటీల్లో అదరగొట్టిన గాయత్రి విద్యార్థులు

### విద్యార్థులను అభినందించిన కలెక్టర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఈ నెల 7 నుంచి 9 వరకు జాతీయ స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలు మహారాష్ట్రలో జరిగాయి. ఈ పోటీల్లో పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాయత్రి విద్యార్థులు ఎ.లాస్య ప్రియ, ఎ.మహిమ అదరగొట్టి ద్వితీయ స్థానం సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులను కలెక్టర్ కోయ శ్రీ హర్ష అభినందించారు. ఈ సందర్భంగా గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్య అందించడంతోపాటు పాఠశాలలోని ప్రతిభ గల క్రీడాకారులకు తగిన సహకారం అందించడం జరుగుతుందని అన్నారు. గాయత్రి విద్యార్థులు క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచి పాఠశాలకు, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ అల్లంకి రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్, కోచ్ అజయ్ కుమార్ తదితరులున్నారు.



# నిఘా నేత్రాల మధ్య కోరుట్ల పట్టణం

**కోరుట్ల !! 123 సిసి కెమెరాలు**
**24 గంటలు పని చేసే పోలీస్ సీసీ కెమెరా**
**123 సీసీటీవీ కెమెరాలను ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్**






**కోరుట్ల, ప్రభాతవార్త :** నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట, దొంగతనాలు అరికట్టేందుకు గాను కోరుట్ల పట్టణం నిఘా నేత్రాల చేతుల్లోకి వెళ్లిపోయింది. గత రెండు సంవత్సర కాలం నుండి కోరుట్ల పట్టణంలో విపరీతంగా నేరాలు జరుగుతుండడం చూసి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ నేరాల నియంత్రణకై కోరుట్ల పట్టణం పై ప్రత్యేక దృష్టి సారించి నేరాలను అడ్డుకునేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ చర్యల్లో భాగంగా కోరుట్ల పట్టణంలోని పలు విద్యాసంస్థలు వ్యాపార సంస్థల చొరువతో జగిత్యాల జిల్లాలోనే ఎక్కడా లేని విధంగా కోరుట్ల పట్టణంలో 123 కెమెరాలు ఏర్పాటు చేయగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ శుక్రవారం ప్రారంభించారు.నేరాల నియంత్రణ, కేసుల ఛేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధునిక యుగంలో నేరాల నియంత్రణ, కేసుల ఛేదన, ప్రజా భద్రత పరిరక్షణలో సీసీ కెమెరాల వినియోగం అత్యంత కీలకమని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ తెలిపారు. ప్రతి పట్టణం, ప్రతి గ్రామం సీసీ కెమెరాలతో నిండినప్పుడు పోలీసింగ్ మరింత సమర్థవంతంగా మారుతుందని అన్నారు."ప్రజల రక్షణకు, నేరాల అరికట్టడానికి సీసీ కెమెరాలు అమూల్యమైన సాధనాలు అని, ప్రతి వీధి, ప్రతి మూలలా కెమెరాలు అమర్చడం వలన నేరం జరిగిన వెంటనే గుర్తించడం, నిందితులను పట్టుకోవడం చాలా వేగంగా జరుగుతుందన్నారు. సీసీ కెమెరాలు లేకపోయి ఉంటే కేసులు ఛేదించడం లో ఆలస్యం జరిగేది, కానీ ఇప్పుడు వాటి సహాయంతో విచారణ చాలా వేగంగా జరుగుతుందన్నారు. ఇప్పటికే జగిత్యాల ,మెట్ పల్లి, ధర్మపురితో పాటు శుక్రవారం కోరుట్ల లో పెద్ద మొత్తంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని సీసీ కెమెరాల ఏర్పాటు వలన దొంగతనాలు, చోరీలు, గొడవలు, రోడ్డు ప్రమాదాలు వంటి ఘటనల్లో నిందితుల కదలికలు రికార్డ్ అయి పోలీసులు వెంటనే గుర్తించి అరెస్టులు చేయగలిగిన ఉదాహరణలు ఉన్నాయన్నారు."కెమెరాలు పోలీసుల 'మూడో నేత్రం'. ఏ సమయంలోనైనా, ఏ చోటైనా నేరాలు జరగకుండా ముందుగానే హెచ్చరికగా పనిచేస్తాయి అని, ఇవి ఉన్నాయన్న భయం నేరస్థుల్లో ఉంది అని పేర్కొన్నారు.ప్రజలు తమ ఇళ్లకు, వ్యాపార సంస్థలకు, అపార్ట్‌మెంట్లకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే వ్యక్తిగత భద్రతతో పాటు సమాజ భద్రత కూడా బలోపేతం అవుతుందని సూచించారు. ప్రత్యేకంగా ప్రధాన రహదారులు, క్రాస్ రోడ్లు, బిజీ సెంటర్లు, మార్కెట్ ఏరియాల్లో కెమెరాల ఏర్పాటు తప్పనిసరి అవసరం అని తెలిపారు.కొత్తగా కోరుట్ల లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఏర్పాటుకు సహకరించిన స్థానిక డాక్టర్లు ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, ఇతర సంస్థల ప్రతినిధులను ఎస్పీ అభినందించారు."ఈ వ్యవస్థ ప్రజల సహకారం లేకుండా చేయడం చాలా కష్టం అని, మీరు చూపిన చొరవ అభినందనీయం. ఇదే స్ఫూర్తితో కోరుట్ల పరిసర ప్రాంతాల ప్రజలు కూడా ముందుకు రావాలి" అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు, కోరుట్ల సీ.ఐ సురేష్ బాబు, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం, స్థానిక డాక్టర్లు, విద్యావేత్తలు, ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, పాల్గొన్నారు.

## జిల్లాలో స్పెషల్ డ్రైవ్ : మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యం

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

ఎస్పీ ఆదేశాల మేరకు మేడిపల్లిలో ఎస్సై ఆధ్వర్యంలో నార్కోటిక్ డాగ్, బాంబ్ డిస్పోజల్ టీమ్‌తో మేడిపల్లి మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు భద్రతా చర్యలను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు మేడిపల్లి పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించినట్లు ఎస్ఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ముఖ్యంగా మత్తు పదార్థాల (నార్కోటిక్) నిర్మూలన, భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై దృష్టి సారించి మేడిపల్లి ఎస్సై తమ సిబ్బందితో కలిసి ఈ తనిఖీలను చేపట్టారు.ఈ స్పెషల్ డ్రైవ్‌లో నార్కోటిక్ డాగ్ (గంజాయి వంటి పదార్థాలను గుర్తించే జాగిలం), బాంబ్ డిస్పోజల్ టీమ్ కూడా పాల్గొన్నాయి. మేడిపల్లిలోని ప్రధాన ప్రాంతాలైన పాన్ షాపులు, స్వీట్ హౌస్‌లు, బస్టాండ్ ఏరియా, టీ స్టాల్స్, ఇతర రద్దీ గల ప్రదేశాలలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేశారు. అనుమానాస్పదంగా కనిపించిన



వస్తువులు, ప్యాకేజీలు, సంచులు మరియు భద్రతకు ముప్పు కలిగించే అంశాలపై బాంబ్ డిస్పోజల్ టీమ్ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గంజాయి లేదా మరే ఇతర మత్తు పదార్థాలు కలిగి ఉన్నా లేదా ఇతరులకు విక్రయించినా, వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని తీవ్రంగా హెచ్చరించారు. శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరుతూ, ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపించిన వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌కు గానీ, లేదా 100 నంబర్‌కు గానీ సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు.

## జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన డిప్యూటీ సెక్రటరీ

**కోరుట్ల, ప్రభాతవార్త :** పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలను ఇంటర్మీడియట్ డిప్యూటీ సెక్రటరీ సుందర్ రాఘవ శుక్రవారం తనిఖీ చేశారు. ఇంటర్మీడియట్ బోర్డ్ సెట్ సెక్రటరీ ఆదేశాల మేరకు కళాశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను రికార్డుల పరిశీలించారు. రాబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని సూచించారు. ఈ కార్య క్రమంలో కళాశాల ప్రిన్సిపల్ గౌసు రహమాన్ ఎన్ఎస్ఎస్ పిఓ గంగ ప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, నటరాజన్, హబీబ్, శ్రీనివాస్, సంజీవ్, ప్రశాంత్, రాజు, వంశీ, శిరీష్, రెహమాన్, ఫాతిమా లతో పాటు పలువురు ఉపన్యాసకులు పాల్గొన్నారు.



## విద్యార్థులే ఉపాధ్యాయులు అయిన వే

**జాతీయ పిల్లల దినోత్సవం సందర్భంగా**
**ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు**

**భీమారం, ప్రభాతవార్త:** భీమారం మండలం మన్నెగూడెం గ్రామంలోని శ్రీ సరస్వతి విద్యా మందిర్ తుకారం విద్యాలయం, సిద్ధార్థ హై స్కూల్లో సోమవారం జాతీయ పిల్లల దినోత్స



వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు ఒక రోజు ఉపాధ్యాయులుగా విధులు నిర్వహించారు.తమ పిరియడింగ్ టేబుల్ ప్రకారం తరగతి గదిలోకి వెళ్లిన విద్యార్థులు, తామే ఉపాధ్యా యులుగా మారి పాఠాలు బోధించారు. పాఠాలు చెప్పిన అనుభవాన్ని తర్వాత పంచు కుంటూ,వారు ఉపాధ్యాయ వృత్తిలోని కష్టాన్ని, బాధ్యతను తెలుసుకున్నామన్నారు. పాఠశాల కరస్పాండెంట్స్ మాట్లాడుతూ" మీరు ఒక్క రోజు ఉపాధ్యాయులుగా చెప్పి మీ అనుభవాన్ని చెప్పారని, క్రమశిక్షణతో ఉంటే దేనినైనా సాధించవచ్చన్నారు. అనంతరం పలు పాఠశాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతి అనంతరం పలు పాఠ శాలల విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పలు పాఠశాలల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల వార్త



## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమమే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల గెలుపుకు నిదర్శనం

**కోరుట్ల, ప్రభాతవార్త :**



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు సంబరాలను కోరుట్ల పట్టణ బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్దకోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు అంబేద్కర్, కార్గిల్ చౌరస్తా వద్ద గల కొండా లక్ష్మణ్ బాపూజీ, వెంకటేశ్వర దేవాలయం వద్ద గల నెహ్రూ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కటి ఒక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు ఉప ఎన్నికల్లో గడపగడపకు తీసుకెళ్లడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన జూబ్లీహిల్స్ ప్రజలు ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను 24 వేల ఓట్ల పైచిలుకు మెజార్టీతో గెలిపించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహార సేవతో మెరిసిన బాలల దినోత్సవ వేడుకలు

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలో గల ప్రాథమిక పాఠశాల యస్.ఆర్.ఎస్.పి క్యాంప్ గడి పాఠశాలలో బాలల దినోత్సవం రోజున పలు కార్యక్రమాలు విజయ వంతంగా నిర్వహించారు. బడుగు బలహీన వర్గాలకు పౌష్టికాహారం లోపం కారణంగా ఉదయం అల్పాహారం చేయకుండానే పాఠశాలకు వచ్చే విద్యార్థుల సమస్యను గమనించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నునావత్ రాజు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా ట్రస్ట్ దృష్టికి తీసుకెళ్లగా, ట్రస్ట్ "ఎవ్వరు విద్య, ఆరోగ్యం, పౌష్టికాహారం లోపంతో ఉండకూడదు" అనే మహోన్నత ఉద్దేశ్యంతో పాఠశాలకి పది బ్యాగుల న్యూట్రిషన్ ఫుడ్ ను అందజేసిన ట్రస్ట్ కు పాఠశాల పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ పాఠశాల కు డిప్యుటేషన్‌పై వచ్చిన వెళ్లిన అంబటి మమత ఉపాధ్యాయు రాలిని పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. నవంబర్ 14న బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్ డే ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులే ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పాఠాలు బోధించి తమ అనుభవాలను పంచు కున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి పిల్లలకు మిఠాయిలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ పి, మంగ,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వడ్లకొండ గంగాధర్, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, రాజా కుమార్, ధన లక్ష్మి ృ, సుమలత, సరస్వతి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మనమంతా కలిసి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు కృషి చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

కొత్తపల్లి జడ్పీహెచ్ఎస్‌లో పేరెంట్ టీచర్స్ మీటింగ్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పిల్లల ఉజ్వల భవిష్యత్తు కల్పించేందుకు మన మంతా కలిసి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి మండలం కొత్తపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ మీటింగ్ సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, పిల్లల భవిష్యత్తు కోసం ప్రణాళికాబద్ధంగా మనమంతా కలిసి పనిచేయాలని అన్నారు. పిల్లల హాజరు, పాఠశాలలో నాణ్యమైన బోధన, ఆంగ్ల బోధన, కెరియర్ గైడెన్స్ వంటి వివిధ అంశాలలో విద్యార్థులకు తోడుగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. పిల్లలు పాఠశాలకు రెగ్యులర్ గా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠశాలకు విద్యార్థులు రాని పక్షంలో వెంటనే ఫాలో అప్ చేయాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందించే బోధనలో నాణ్యత పెంచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుందని , పిల్లలకు పాఠ్యాంశాలు, అర్థమయ్యే విధంగా బోధన పద్ధతులలో కూడా మార్పులు చేస్తున్నామని అన్నారు. పిల్లలు ఎదిగి సమాజంలో గౌరవప్రదమైన జీవితం సాధించేందుకు అవసరమైన అన్ని రకాల సహకారాలు అందించాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగేందుకు ఆంగ్ల భాష పరిజ్ఞానం, కమ్యూనికేషన్ స్కిల్స్, కెరియర్ గైడెన్స్, ఎక్స్పోజర్ విజిట్స్ చాలా అవసరమని అన్నారు. అనంతరం పాఠశాలలోని అంగన్వాడి కేంద్రాన్ని పరిశీలించి పిల్లలకు నాణ్యమైన భోజనంతోపాటు విద్యను కూడా అందించాలని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారు

ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్



**పెద్దపల్లి, ప్రభాతవార్త:** శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని సాధించగలుగుతారని, పిల్లల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన శ్రద్ధ వహించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మాతా శిశు ఆసుపత్రిలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కే.శ్రీధర్ పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి బాలలే రేపటి దేశ పౌరులని అన్నారు. జీవితంలో బాల్యం ఎంతో గొప్పదని, ఇప్పటి నుంచే తల్లిదండ్రులు పిల్లలకు క్రమశిక్షణ నేర్పించి, మంచి విద్యను అందిస్తే వారు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని అన్నారు. శీతాకాలంలో పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంఓ డాక్టర్ విజయ్ కుమార్, చిన్న పిల్లల వైద్యులు డాక్టర్ శ్రీధర్, డాక్టర్ రవి, డాక్టర్ సిరి చందన, జమున, నర్సింగ్, సీనియర్ అసిస్టెంట్ సామంత్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా బుద్దే కనకమ్మ సంస్మరణ సభ

ఓదెల, ప్రభాతవార్త:



ఓదెల మండల కేంద్రంలో నేత్రదాత బుద్దే కనకమ్మసంస్మరణ సభను వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు అలాగే సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించి,వచ్చిన బంధు మిత్రులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి నేత్ర అవయవ శరీర దానాలపై అవగాహన కల్పించారు పాల్గొన్న స్థానికఫౌండేషన్ సభ్యులు క్యాతం మల్లేశం మేర్గు .సారంగం జీడి నవీన్ చేతుల మీదుగా సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను కొడుకులు కోడండ్లు రాజయ్య రాజక్క సదానందం అనిత కూతుర్లు రాజయ్య రాజక్క లింగయ్య స్వరూప భాగ్యరాజు మనుమలు మనుమరాడ్లుకు ఇచ్చి ధన్యవాదాలు తెలిపారు. గత 17 సంవత్సరాలుగా అవయవ శరీర నేత్ర దానాలపై విశేష కృషి చేస్తున్న సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. నేత్రదానంతో ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన కుటుంబానికిసదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రవణ్.కుమార్, లింగమూర్తి కేస్ వాసు,భీష్మాచారి,క్యాతం మల్లేశం. మేర్గు సారంగం లు ధన్యవాదాలు తెలిపారు.

## విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించాలి : జడ్జి గణేష్



**ఓదెల ప్రభాతవార్త** ఓదెల మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలో సుల్తానాబాద్, ఓదెల సివిల్ జడ్జి డి గణేష్ ప్రత్యేక అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ జెండర్ ఈక్విటీ మన నుండి మొదలైతేనే భావితరాలకు అందించగలుగుతామని సూచించారు ఈ సందర్భంగా విద్యార్థినిలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు చదువు చట్టం పట్ల అవగాహన ఏర్పాటు చేసుకొని ఉన్నత విద్యను అభ్యసించాలని ఆకాంక్షి ంచారు విద్యార్థినిలకు బిస్కెట్లు పెన్నులు అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్జి వెంట బార్ కౌన్సిల్ మెంబర్స్ , ఎంఈఓ వై రమేష్, పాఠశాల ప్రత్యేక అధికారిని కె జ్యోతి ఉపాధ్యాయ బృందం సిబ్బంది విద్యార్థినిలు ఉన్నారు.

## సమష్టి కృషి ఉంటేనే సింగరేణి మనుగడ సాధ్యం

సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య

ఓసిపి 3లో 6.5 క్యూబిక్ మీటర్ల షావెల్ ప్రారంభం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

అందరి కృషి ఉంటేనే సింగరేణి సంస్థకు మనుగడ ఉంటుందని సింగరేణి ఆర్జీ 2 జీఎం బి.వెంకటయ్య అన్నారు. సింగరేణి ఓసిపి 3 కోసం రూ.4.85కోట్లతో కొనుగోలు చేసిన టాటా హిటాచీ కంపెనీకి చెందిన 6.5 క్యూబిక్ మీటర్ల భారీ యంత్రం షావెల్‌ను జీఎం బి.వెంకటయ్య శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రారంభించారు. కొత్త యంత్రాలను పూర్తిగా సద్వినియోగపరుచుకొని గనికి నిర్దేశించినటువంటి లక్ష్యాన్ని, రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని కోరారు. గని ఉత్పత్తి ఉత్పాదకత పెరిగినప్పుడే కొత్త యంత్రాల కొనుగోలు చేయవచ్చని, అందరు పూర్తి పని గంటలు భద్రత ప్రమాణాలు పాటిస్తూ పనిచేసి సింగరేణి సంస్థ ని లాభాల దిశలో పయనించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, ఎస్ఓటుజిఎం రాముడు, ఏరియా ఇంజనీర్ సుజన్ మెహ్రా, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ సంతోష్ కుమార్, డిజిఎంలు చంద్రశేఖర్, బూక్య దేశాయి, ఏరియా సెక్యూరిటి ఆఫీసర్ షరీఫ్, పిఓ ఉదయ్ హరిజన్, పిఈ జివి రాజాజి, మేనేజర్ భారత్ కుమార్, షావల్ డిజిఎం నాగేశ్వర రావు, సిఎంఓఏఐ ఎపెక్స్ మెంబర్ పెద్ది నర్సింహులు తదితరులున్నారు.

## ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి వ్యక్తి మృతి

**రుద్రంగి ప్రభాత వార్త:** రుద్రంగి మండల కేంద్రానికి చెందిన గంధం శంకర్(56) అనే వ్యక్తి ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి చికిత్స పొందుతూ శుక్రవారంమృతి చెందారు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం గంధం శంకర్ తన నిర్మాణంలో ఉన్న ఇంటిపైన గోడకు బుధవారం ఉదయం నీరుపడుతుండగా ప్రమాదవశాత్తు భవనంపై నుండి పడి శంకర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రగాయాలైన గంధం శంకర్ను కరీంనగర్లోని ప్రైవేట్ ఆసుపత్రికితరలించి చికిత్స అందిస్తుండగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడని తెలిపారు. మృతుడు శంకర్ కు భార్య, కుమారుడు ఉన్నారు.

## ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

.గోదావరిఖని, ప్రభాతవార్త:

భారత దేశపు తొలి ప్రధానమంత్రి, నవభారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలు రామగుండం నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే గౌరవ మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ నేతృత్వంలో, ఎన్ఎస్‌యూఐ జిల్లా వర్కింగ్ అధ్యక్షుడు మెంటం ఉదయ్ రాజ్ ఆధ్వర్యంలో నెహ్రూ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

## లక్ష రూపాయల నగదు దగ్ధం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన బురవేని సమత రేకుల ఇంట్లో శుక్రవారం రోజున ఉదయం సమయంలో ఇంట్లో షార్ట్ సర్క్యూట్ అయ్యి ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, కూలర్, మంచం, బట్టలు లక్ష రూపాయల నగదు కాలిపోయినాయి ఫిర్యాదు చేయడంతో జగిత్యాల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

## రెండు బైకులు ఢీకొని ఇద్దరికీ గాయాలు

చందుర్తి నవంబరు 14: ప్రభాత వార్త



రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో ఇద్దరు వ్యక్తులకు గాయాలైన సంఘటన మండలంలోని మర్రి గడ్డ గ్రామంలోని మూల మలుపు వద్ద శుక్రవారం సాయంత్రం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని కిష్టంపేట గ్రామానికి చెందిన చిగుర్ల ఎల్లయ్య, భూమండ్ల కొమురయ్య అనే ఇద్దరు వ్యక్తులు బైక్ పై వేములవాడ నుండి కిష్టంపేటకు వెళుతుండగా మార్గమధ్యలోని మర్రి గడ్డ గ్రామ శివారులో సనుగుల గ్రామం చెందిన మైనర్ బాలుడు బైక్ పై ఎదురుగా వచ్చి ఢీకొట్టారు. ఈ సంఘటనలో ఎల్లయ్య కొమురయ్యలకు కాలు విరగడంతో పాటు తీవ్ర గాయాలు కాగా చికిత్స నిమిత్తం వేములవాడలోని ఆసుపత్రికి తరలించారు.

## సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

కోనరావుపేట ప్రభాత వార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అన్నారు. కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం 72వ అఖిల భారత వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ బండ నర్సయ్య యాదవ్ అధ్యక్షతన సహకార జెండా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని దళారులకు అమ్మి మోసపోవద్దని సూచించారు.రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తామని తెలిపారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకోవడంతో పాటు సంస్థ అభివృద్ధి ప్రతి ఒక్కరి సహకారం అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ రమేష్ రెడ్డి,కెడిసిసి బ్యాంక్ మేనేజర్ దేవరాజు,సీఈవో కేశవులు, ప్యాక్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు లక్ష్యంతో విద్యానభ్యసించాలి

కోనరావుపేటరూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులు లక్ష్యం పెట్టుకొని చదువుకున్నప్పుడే ఉన్నత శిఖరాలను చేరుకుంటారని మండల విద్యాధికారి మురళి నాయక్ సూచించారు. శుక్రవారం మండలంలోని ధర్మారం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి జీవితంలో విద్యార్థి దశనే కీలకమన్నారు. ఆ దశనే మనిషి జీవితాలను నిర్ణయిస్తుందన్నారు. అనంతరం పిల్లలు ఉపాధ్యాయులుగా తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన.



**మెట్ పల్లి,ప్రభాతవార్త:** ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని,కేంద్రాల్లో కొనుగోలు చేసిన వరి ధాన్యం వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పేర్కొన్నారు. మెటుపల్లి మండలంలోని ఆత్మకూర్, ఆత్మనగర్, జగ్గసాగర్,ఇబ్రహీంపట్నం మండలంలోని అమ్మక్కపేట గ్రామాల్లో ప్రభుత్వ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలకి వచ్చిన ధాన్యం తేమ శాతం నాణ్యత ప్రమాణాలకు రాగానే త్వరగా కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలను పరీక్షించి నాణ్యమైన ధాన్యాన్ని తేమశాతం 17!! వచ్చిన వెంటనే కొనుగోలు చేయాలని,కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటి కప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, రైతులకు 24/48 గంటలలోగా ధాన్యం డబ్బులు చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు.అలాగే కొనుగోలు కేంద్రాలలో టార్పాలిన్,తూకం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు అవసరమైన మేరకు అందుబాటులో ఉండాలని నిర్వాహకులకు సూచించారు.రైస్ మిల్లుల వద్ద ఎటువంటి జాప్యం లేకుండా వాహనాల నుండి ధాన్యం అన్ లోడింగ్ అయ్యేలా చూడాలని,హమాలీల సమస్య లేకుండా తగు జాగ్రత్తలు వహించాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ధాన్యం ఏ గ్రేడ్ రకానికి రూ. 2389/,సాధారణ రకానికి రూ. 2369/,సన్నరకం ధాన్యానికి క్వింట కు రూ. 500/ బోనస్ ప్రభుత్వం అంది స్తుందని రైతులకు తెలిపారు. అధికారులు ఎప్పటి కప్పుడు కొనుగోలు కేంద్రాలను సంద ర్శించి, సెంటర్ నిర్వాహకులతో సమ న్వయం చేసుకుంటూ, రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా, కొనుగోళ్ల సజావుగా జరిగే విదంగా తగు చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు రైతు వివరాలు అందించాలని తెలిపారు. కలెక్టర్ వెంట మెట్ పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఒ రఘువరన్, మెటుపల్లి, ఇబ్రహీం పట్నం తహసీల్దార్ లు నీత,వర ప్రసాద్, సివిల్ సప్లై నాయబ్ తహశీల్దార్ శ్రీనివాస్,ఏవో దీపిక,ఆర్ఐ ఉమేష్, ఏపీఎం గట్ల అశోక్,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



## తొలి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ సేవలు చిరస్మరణీయం

మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్



**మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :** తొలి భారత ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మెట్ పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అన్నారు. శుక్రవారం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా టీపీసీసీ డెలిగేట్ మెంబర్ కల్వకుంట్ల సుజితరావు ఆదేశాల మేరకు పట్టణంలోని కల్వకుంట్ల సుజిత్ రావు నివాసంలో జవహర్ లాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఫిషర్మెన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్తా నారాయణ, కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మారుతి, మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు కుతుబుద్దీన్, మాజీ ఎంపిటిసి సిగారపు అశోక్, తోగిటి నాగరాజు, ఎండి జాఫర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రూక్లిన్ హైస్కూల్ లో ఘనంగా బాలల దినోత్సవం

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మెట్పల్లి పట్టణంలోని బ్రూక్లిన్ లో శుక్రవారం ఘనంగా బాలల దినోత్సవం జరిపారు. అనంతరం బ్రూక్లిన్ హైస్కూల్ ఆధ్వర్యంలో వెల్లుల్ల రోడ్డు లోని వి ఆర్ ఎం గార్డెన్లో బాలల దినోత్సవం అత్యంత ఉత్సాహ భరితంగా, రంగుల హరివిలాసంగా నిర్వహించబడింది. నవంబర్ 14 ఉదయం నుంచే పాఠశాలలో చిలిపి నవ్వులు, చిన్నారుల సందడి నిండిపోయాయి. పండుగ వాతావరణాన్ని ప్రతిబింబించేలా వి ఆర్ ఎం గార్డెన్ మొత్తం పూలతో, బెలూన్లతో అద్భుతంగా అలంకరించబడింది.సభ ప్రారంభం జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల అర్పణతో జరిగింది. చిన్నారులను ఎంతో ప్రేమించే నెహ్రూ గారి జన్మదినాన్ని"బాలల దినోత్సవం"గా జరుపుకోవడం ఎంత ముఖ్యమో అధ్యాపకులు పిల్లలకు వివరించారు. వారి ప్రసంగాలు పిల్లల్లో దేశభక్తి, సేవాభావం, క్రమశిక్షణ వంటి విలువలను మరింత బలపరిచాయి.తదుపరి కార్యక్రమాల్లో నృత్యాలు, గీతాలు, నాటికలు, వేషభూషణ ప్రదర్శనలు విద్యార్థుల ప్రతిభను ప్రతిబింబించాయి. ముఖ్యంగా చిన్నారులు చేసిన"మన హక్కులు – మన బాధ్యతలు" అనే నాటిక అందరినీ ఆకట్టుకుంది. క్రీడా విభాగం నిర్వహించిన సరదా ఆటలు, బెలూన్ రేస్, మ్యూజికల్ చైర్స్ వంటి పోటీలు పిల్లలను ఉత్సాహభరితంగా పాల్గొనేట్టు చేశాయి.ఈ సందర్భంగా పాఠశాల నిర్వాహకులు ప్రిన్సిపల్ బి. ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ!!బాలలలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ధైర్యవంతులు, సృజనాత్మకులు, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం" అని పేర్కొన్నారు. ఈ ఉత్సవం ప్రతి విద్యార్థికి చిరస్మరణీయంగా నిలిచి. నవ్వులు, ఆనందం, సృజనాత్మకత కలిసి నిజమైన బాలల దినోత్సవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి. బ్రూక్లిన్ స్కూల్ నిర్వహించిన ఈ బాలల దినోత్సవం పిల్లలలో కొత్త ఉత్సాహాన్ని నింపి, వారి భవిష్యత్తుకు ప్రేరణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు. పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విజ్ డమ్ హై స్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలు

మెట్ పల్లి టౌన్, ప్రభాతవార్త :



మాజీ ప్రధానమంత్రి భారతరత్న పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవం లో భాగంగా ఉదయం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా బోధనలు చేశారు. మధ్యాహ్నం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ ఏవి రామారావు మాట్లాడుతూ విద్యార్థులు దేశభక్తి, సేవా భావం, బాధ్యతాయుత పౌరులుగా, క్రమశిక్షణ తో కూడిన విలువలను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతల పరిరక్షణకు చర్యలు చేపట్టాలి

వార్షిక తనిఖీల్లో భాగంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయం తనిఖీ. జిల్లా ఎస్ పి అశోక్ కుమార్.





**మెట్ పల్లి,ప్రభాతవార్త:** శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులు చర్యలు చేపట్టాలని,వివిధ కేసులలో స్పష్టమైన విచారణ నిర్వహించాలని జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అశోక్ కుమార్ అన్నారు.వార్షిక తనిఖీల్లో భాగంగా మెట్ పల్లి సబ్ డివిజన్ పోలీస్ కార్యాలయాన్ని జిల్లా ఎస్ పి అశోక్ కుమార్ శుక్రవారం సందర్శించి,రికార్డ్స్ ను, పరిసరాలను తనిఖీ చేశారు.అలాగే డిఎస్పి కార్యాలయానికి సంబంధించిన ఇన్ఫర్మేషన్ బుక్,క్రైం రికార్డు, రిజిస్టర్ లను పరిశీలించారు.ఇందులో భాగంగా సబ్ డివిజన్ పరిదిలో నమోదవుతున్న గ్రేవ్ కేసులు, అండర్ ఇన్వెస్టిగేషన్ ఉన్న కేసులలో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్,ట్రయల్లో ఉన్న సిడి ఫైళ్లను ఎస్ పి పరిశీలించారు. గ్రేవ్ కేసులలో,ఫోక్సో కేసులలో నిందితులకు శిక్షలు పడే విధంగా నిక్కచ్చిగా విచారణ ఉండాలని సూచించారు.ఎస్ ఓ పి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేయాలని,5ఎస్ ఇంప్లిమెంటేషన్ ని పరిశీలించి ఫైల్ సక్రమమైన పద్ధతిలో ఉంచాలని, ఇంప్లిమెంటేషన్ చేయాలని సూచించారు.సబ్ డివిజన్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్ ల శాంతి భద్రతల పరిరక్షణకు ఆయా సి.ఐలు,ఎస్సై ల ద్వారా చర్యలు తీసుకోవాలని, తరచుగా సబ్ డివిజన్ పరిధిలోని పోలీస్ స్టేషన్ లను తనిఖీ చేయాలని, సిబ్బంది పనితీరును నిత్యం పర్యవేక్షిస్తూ ఉండాలనీ డీఎస్పీ రాములు కు సూచించారు.అనంతరం ఎస్ పి అశోక్ కుమార్ మాట్లాడుతూ.. సబ్ డివిజన్ పరిదిలోని రౌడీ షీటర్లు,హిస్టరీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి,వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలన్నారు.గంజాయి రవాణా,విక్రయ చేసే వారిపై నిఘా ఏర్పాటు చేసి తరచూ తనిఖీలు నిర్వహించి,గంజాయి ని సమూలంగా రూపుమాపేందుకు చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు.కమ్యూనిటీ పోలిసింగ్ లో భాగంగా పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలకు సైబర్ నేరాలు వివిధ సామాజిక అంశాలపై, ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని అన్నారు. సిసి కెమెరాల ప్రాముఖ్యత గురించి గ్రామాల్లో తెలియజేస్తూ,డివిజన్ పరిధిలోని ప్రతి గ్ర్రామలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈకార్యక్రమంలో మెట్ పల్లి డిఎస్పీ రాములు,డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్,మెట్ పల్లి, కోరుట్ల సి.ఐ లు అనిల్ కుమార్,సురేష్ బాబు,ఎస్ ఐ లు కిరణ్ కుమార్, అనిల్,రాజు,చిరంజీవి, శ్రీధర్ రెడ్డి,నవీన్,రామచంద్రం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## గ్రంథాలయాన్ని ప్రారంభించిన డిఈఓ

మల్లాపూర్ ప్రభాత వార్త



మోడల్ స్కూల్ మల్లాపూర్ లో లైబ్రరీ, హెల్త్ రూమ్, బ్యూటీ రూమ్లను డి ఈఓ రాము శుక్రవారం ప్రారంభించారు.విద్యార్థులు లైబ్రరీలోని పుస్తకాలను చదివి, అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో విలువైన సందేశం ఇచ్చారు.ప్రతీ విద్యార్థి కష్టపడి చదివి ఠీఠీది లో 550 మార్కులు సాధించాలని ప్రోత్సహించారు." ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దామోదర్ రెడ్డి ప్రిన్సిపల్ భూమేశ్వర్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు అనంతరం చిల్డ్రన్స్ డే ని నిర్వహించారు.

# యూ డైస్, అపార్ అప్డేట్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

అన్ని విద్యాలయాల్లో యూ డైస్ ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. యూ డైస్, అపార్, రెసిడెన్షియల్ విద్యాలయాలు, కేజీబీవీ లు తదితర అంశాలపై కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ జిల్లాలో వివిధ విద్యాలయాలు 628 ఉన్నాయని, అన్ని స్కూళ్లలో యూ డైస్ ప్రక్రియ, అపార్ అప్డేట్ 100 శాతం పూర్తి చేయాలని ఆదేశించారు. బర్త్ సర్టిఫికెట్ జారీలో ఏమైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత ఆర్డీవో, తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. ఈ ప్రక్రియ వంద శాతం పూర్తి చేస్తే ప్రతి ప్రభుత్వ పథకం అమలు, వసతుల కల్పన, సిబ్బంది నియామకం, నిధుల మంజూరుకు ఎంతో కీలకమని తెలిపారు. స్కూల్స్, కాలేజీల బాధ్యులు ప్రణాళిక ప్రకారం పనిని పూర్తి చేయాలని ఆదేశించారు. ఇటుక బట్టీలు, రైస్ మిల్లులు, క్వారీలు తదితర స్థలాల్లో పనిచేస్తున్న కూలీల



పిల్లలకు వర్క్ సైట్ స్కూల్స్ ఏర్పాటు చేయాలని, ఆ పిల్లలకు విద్యను అందించాలని ఆదేశించారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాల్లో విద్యార్థుల సంఖ్య పై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? కావాల్సిన వసతుల పై ఆరా తీశారు. ప్రతి విద్యాలయంలో సీసీ కెమెరా పెట్టాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, డీటీ డబ్ల్యూఓ సంగీత, జీసీడీఓ పద్మజ, మైనార్టీ సంక్షేమ అధికారి భారతి, కార్మిక శాఖ అధికారి నజీర్ అహ్మద్, కేజీబీవీల ఎస్ఓలు, ఈఎంఆర్ఎస్ ప్రిన్సిపాళ్ళు తదితరులు పాల్గొన్నారు.

---

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

## ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

### జీజీహెచ్ సిరిసిల్లపై సమీక్ష సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోజూ ఓపీ, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సభ్యత్వ నమోదు పెంచాలని, వైద్యులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులతో నమోదు చేయాలని సూచించారు. ఈ సమీక్షలో జీ జీ హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు ఆవాస్ గౌరీ, ఎం లక్ష్మీ మ్రనారాయణ, సుగుణ ప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ కపిల్ సాయి, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగుల సంతోష్, రెడ్ క్రాస్ బాధ్యులు వేణు, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

---

# సిరిసిల్ల వార్త



# ఆయా పాఠశాలల్లో స్వయం పాలన దినం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఆయా ప్రభుత్వ,ప్రయివేట్ పాఠశాలల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదినం సందర్బంగా స్వయం పాలన దినం ఏర్పాటుచేశారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా, వ్యాయమ ఉపాధ్యాయులుగా మిగతా విద్యార్థులకు పాఠాలు బోధించి తమ విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాధి కారి శ్రీనివాస్ గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థు ఉన్నారు.

# ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడముతో నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకు న్నారు. మండలకేంద్రములో బస్ స్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణి చేశారు. ఉపఎన్నిక గెలుపుతో బిఆర్ఎస్ పార్టీకి హైదరాబాద్‌లో గుబులు పుట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్య క్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు రమణారెడ్డి, ఐలయ్య, నాయకులు, వెంకట్, సంజీవ్, ఆనందరెడ్డి, మహేందర్‌రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయ్, హన్మంత రెడ్డి, రమేష్, రాజు, పుష్పలత, జ్యోతి, రామస్వామి, సుజాత పాల్గొన్నారు.

---

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త



జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సిరిసిల్ల పట్టణంలోని సృజన్ పిల్లల ఆసుపత్రిలో వేడుకలు నిర్వహించారు. స్కూళ్ళలో ఆనందంగా వేడుకలు జరుపుకోవాల్సిన పిల్లలు అనారోగ్యంతో ఆసుపత్రిలో ఉన్నందున ఆ ఆనందాన్ని కోల్పోకూడదని ఆసుపత్రిలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చైర్మన్ డాక్టర్ కందేపి ప్రసాదరావు, మేనేజింగ్ డైరెక్టర్ డా. కందేపి రాణీప్రసాద్లు తెలిపారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం రచించిన పొడుపు కథల పుస్తకం "పజిల్స్ ప్లాంట్" పుస్తక తృతీయ ముద్రణను చిన్నారుల చేత ఆవిష్కరింప చేశారు. ప్రతి సంవత్సరం బాలల దినోత్సవం రోజున పిల్లల పుస్తకాన్ని ఆవిష్కరించాలని రాణిప్రసాద్ భావించి, అదే విధంగా బాలలే అతిధులుగా పుస్తకాలను ఆవిష్కరిస్తున్నారు. బాలగేయాల చార్టులను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనను హాస్పిటల్ మేనేజర్ సృజన్ సింధూర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో చిన్నారులు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయాలి

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారిగా నూతనంగా పదవీ బాధ్యతలు స్వీకరించిన చెరుకు శరత్ కుమార్ తెలంగాణ గెజిటెడ్ జూని యర్ లెక్చరర్స్ అసోసియేషన్ శాలువా బొకేతో ఘనంగా సన్మానిం చారు . ఈసందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి చెరుకు శరత్ కుమార్ మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్యను బలోపేతం చేయాలని, ఈ సంవత్సరం ఉత్తీర్ణత పెంచాలనీ, విద్యార్థుల సంఖ్యను పెంచాలని, అదేవిధంగా లెక్చరర్లకు సంబంధించిన సమస్యలు ఉన్నతాధి కారులకు నివేదించి పరిష్కారం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రేగుల లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి జెల్ల సుమన్, వర్కింగ్ ప్రెసిడెంట్ నీరటి విష్ణు ప్రసాద్, కార్యవర్గం లెక్చరర్లు పండుగ యాదగిరి, వాసరవేణి పర్శరాములు, బాలసాని ప్రవీణ్ కుమార్, వి.శ్రీనివాస్, పోగు సుధాకర్, మాడుగుల కృష్ణాకర్, కన్నం జీవన్ బాబు, పయ్యావుల తిరుపతి, భైరి భూమేశ్, భగత్ ప్రసాద్, పోలెపాక జగన్, దండు రమేష్, గోటేకార్ సుమన్ పాల్గొన్నారు.

# బీహార్ ఎన్నికల్లో బిజెపి కూటమి గెలుపుతో సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి కూటమి విజయంతో నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. బిజెపి అధ్యక్షుడు అనిల్ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు మేకల మల్లేశం, జిల్లా కౌన్సిల్ సభ్యుడు బత్తిని సాయి గౌడ్, జిల్లా నాయకురాలు కొలనూరి ముత్తక్క, మండల నాయకులు చిమ్మన గొట్టు శ్రీనివాస్, లంకోజు చంద్రం, అనంతగిరి ఆదర్శ్, పినికాశి అనిల్, పిల్లి గోపాల్, కమలాకర్ రావు, శ్రీశైలం, బాలరాజు పాల్గొన్నారు.

# అంగన్‌వాడి కేంద్రములో బాలల దినం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని వల్లంపట్ల అంగన్ వాడి మూ డవ కేంద్రములో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిం చారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూ జన్మదినం సందర్బంగా చిత్ర పటానికి పూల మాలవేసి చిన్నారులు, ఉపాధ్యాయురాలు నివాళులు అర్పించారు. చిన్నారులు ఉపాధ్యాయులుగా వ్యవహారించారు.

# ఉచిత వైద్య శిబిరం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

సిరిసిల్ల పట్టణంలోని శాంతినగర్‌లో బిజెపి పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శుక్రవారం బాలల దినోత్సవం పురస్కరించుకొని శాంతినగర్ లో సరయు హాస్పిటల్ సహకారంతో డాక్టర్ రవళి, డాక్టర్ సాయికుమార్ ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మహిళలకు, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి తగు మందుల పంపిణీ చేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని బాలలకు మంచి వైద్యం అందించాలనే ఉద్దేశంతో శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మహిళలందరికీ వైద్య పరీక్షలు చేసి తగు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంతోష్ , శేఖర్ బాబు , అభినయ్, కొంపెల్లి విజయ్, రామారావు , సోమిశెట్టి పూజిత , కౌసల్య , మంజుల, చెవిటి మల్లీశ్వరి , సువర్ణ , సౌజన్య , రూప , తదితరులు పాల్గొన్నారు.

# నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట: ప్రభాతవార్త:



గంభీరావుపేట మండలం నాగంపేట గ్రామంలో మిషన్ భగీరథ నీరు అందించే లక్ష్యంగా నూతన ట్రాన్స్ఫార్మర్ను సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణ రావు శుక్రవారం ప్రారంభించారు. గ్రామంలో అర్బన్ లైన్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో కలిసి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో తహసిల్దార్ మారుతి రెడ్డి, సెస్ ఏఈ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్, ఎంపీటీసీ దోమకొండ ఎల్లం, మెరుగు నాగభూషణం, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షులు మద్దుల రాజిరెడ్డి లతోపాటు సభ్యులు తిరుపతిరెడ్డి, రమేష్, సంతోష్, రాజం లతోపాటు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి శ్రేణుల సంబరాలు



**సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త** : బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి అధికారం దిశగా వెళ్తున్న సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో బిజెపి జిల్లా పార్టీ కార్యాలయం ఎదుట జిల్లా అధ్యక్షులు శ్రీ రెడ్డబోయిన గోపి ఆధ్వర్యంలో పటాకులు కాల్చి సంబరాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో జిల్లా మరియు రాష్ట్ర పదాధికారులు వివిధ మండలాల అధ్యక్షులు బిజెపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# కేంద్రాల లో ధాన్యం వెంటనే తూకం వేయాలి

**తూకం వేసిన దానాన్ని వెంటనే తరలించాలి**

**హమాలీల కొరత లేకుండా చూడాలి**

**సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ధాన్యం కేంద్రాల కు రైతులు తెచ్చిన ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని రైతులను ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని సంక్షేమ శాఖ మంత్రి లక్ష ్మణ్ కుమార్ పేర్కొన్నారుబుగ్గారం మండలంలోని సిరికొండ గ్రామంలో ప్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, వయోవృద్ధుల మరియు ట్రాన్స్ జెండర్ ల శాఖ మంత్రి అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ ప్రారంభించారు. మంత్రి తో అదనపు కలెక్టర్ రెవిన్యూ బి ఎస్ లత పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ అడ్లూరి లక్ష ్మణ్ కుమార్ మాట్లాడుతూరైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించేటప్పుడు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతులకు మోళిక వసతులు కల్పించాలి.హమాలీల కొరత లేకుండా ప్రతి కొనుగోలు కేంద్రంలో రోజువారిగా కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలనీ సూచించారు.48 గంటల్లో రైతుల ఖాతాల్లో జమ నగదు అయ్యేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే నిర్వాహకులకు ఆధార్, పాసుబుక్ కాపీలను ఇచ్చి వివరాలను నమోదు చేసుకోవాలని తెలిపారు.రైతులు దళారులకు ధాన్యం విక్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో నిర్ణిత నిబంధనల మేరకు ధాన్యాన్ని విక్రయించాలని సూచించారు.అధికారులు ప్రతి రోజు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి సెంటర్ ఇంచార్జి లతో సమన్వయం చేసుకుంటూ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో అధికారులు మరియు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం మండలం లోని సిరికొండ గ్రామంలోని రైస్ మిల్లును ఆకస్మిక తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ (రెవిన్యూ) బి ఎస్ లత.డాక్యుమెంట్స్, రిజిస్ట్రేషన్స్, బ్యాంక్ గ్యారంటీ లు త్వరగా ఇవ్వాలని మిల్లర్ యజమానులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన లారీలను వెంట వెంటనే ప్రభుత్వం నిబంధనల మేరకు అన్ లోడింగ్ చేసుకోవాలని సూచించారు.ఈ తనిఖీ లో డి ఎస్ వో జితేందర్ రెడ్డి, మరియు సంబంధిత అధికారులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

**అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన**

**జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల్లో వేగం పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ బి రాజ గౌడ్ పేర్కొన్నారు శుక్రవారం రోజున జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో జిల్లాలోని నియోజకవర్గం ప్రత్యేక అధికారులు,మండల స్పెషల్ అధికారులు, ఎంపీడీవోలు,మున్సిపల్ అధికారులు, ఏఈ లు, డి ఈ లు మరియు క్లస్టర్ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలోని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతంగా పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్. ఈ సందర్భంగాఅదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మంజూరైనా ఇందిరమ్మ ఇండ్లను పూర్తిస్థాయిలో గ్రౌండింగ్ చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం నిర్మించుకునే ప్రతి ఇంటికి 100 శాతం సబ్సిడీ క్రింద ప్రభుత్వం 5 లక్షల రూపాయలు అందజేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల కొరకై ఉచితంగా ఇసుక లభిస్తుందని జగిత్యాల ప్రాంతంలో కొత్తగా ఇసుక బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని లబ్ధిదారులకు తెలియజేయాలనీ కోరారు.ఇటుక,కంకర బేస్మెంట్ పై ధరల నియంత్రణ ఇండ్లు లబ్ధిదారులకు ధరలు అనుగుణంగా ఉండేలా అధికారులను కమిటీ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు . ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వెనుకబడి ఉన్నట్లయితే వేగవంతం పెంచాలని అధికారులకు ఆదేశించిన జిల్లా అదనపు కలెక్టర్.ఇచ్చిన గడువులోపు వారికి కేటాయించిన టార్గెట్లను సకాలంలో పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. జిల్లాలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం పెంచే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని అధికారులకు ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భవనాలు ప్రభుత్వం నిర్దేశించిన పరిణామం కలిగి ఉండాలని లబ్ధిదారులకు ఇట్టి విషయాన్ని తెలియజేయాలని మరియు నిర్మాణాన్ని సకాలంలో నిర్మించుకునేందుకు కావాల్సిన మేస్త్రీ లు, కార్మికులను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లను నిర్మిం చుకునేందుకు ముందుకు రాని లబ్ధిదారుల స్థా నంలో అర్హులైన కొత్త వారిని ఎంపిక చేయా లని ఆదేశాలు ఇచ్చారు. ఆర్థిక పరమైన సమస్యలుంటే సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చూడాలన్నారు.మార్కింగ్, బెస్మెంట్, స్లాబ్ లెవెల్ నిర్మాణాలపై సమీక్ష నిర్వహించారు.దశలవారీగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు బిల్లులు చెల్లింపు నేరుగా ఆధార్ లింక్ చేయబడిన లబ్ధిదారుడి ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఎటువంటి అవంతరాలకు తావు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అక్షర పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

బీర్ పూర్ ప్రభాత వార్త.



జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లో కొల్వాయి గ్రామం లోని అక్షర ఉన్నత పాఠశాలలో బాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బాలల దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పిల్లలు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా అన్ని క్లాసులలో విద్య బోధన చేశారు. పిల్లలే ఉపాధ్యాయులుగా విద్యాబోధన చేయడంతో భవిష్యత్తులో తమ ఏ స్థాయిలో ఉండాలని ఉపాధ్యాయుల కృషి విద్యార్థుల కోసం పడే తపన ఉపాధ్యాయులుగా బోధన చేయడంలో నేర్పరితనం తెలుసుకునే లాగా ఉపయోగపడిందని కరస్పాండెంట్ మారుతి,ఉపాధ్యాయులు తెలిపారు. ఉపాధ్యాయులు స్వయం పాలన ద్వారా భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండటానికి కావలసిన లక్షణాలను నేర్చుకున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మారుతి మాట్లాడుతూ బాలల దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థులకు ఆటల పోటీలు, వ్యాసరచన పోటీలు ఉపన్యాస పోటీలు నిర్వహించి, బాలల దినోత్సవం ప్రాముఖ్యతను బాల్యంలో ఉండే ఆనందాలను బాల్యంలో మంచి నడవడిక లక్షణాలు క్రమశిక్షణతో మెలుగుతే భవిష్యత్తులో మంచి స్థాయిలో ఉండగలుగుతారని మొక్కై వంగనిది మానై వంగునా అని చిన్నతనం నుంచే మంచి అలవాట్లు అలవాటు చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. విద్యార్థులంతా భవిష్యత్తులో మంచి స్థాయిలో నిలబడాలని ఒక్కరోజు గురువుగా కాకుండా ప్రతిరోజు గురువులను ఆదర్శంగా తీసుకొని ఉన్నత చదువులు చదివి జీవితాలను అందంగా మలుచుకోవాలని తల్లిదండ్రులను గురువులను దైవ సమానంగా చూసుకోవాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మారుతి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## గ్రంధాలయాలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గ్రంధాలయాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ బి రాజా గౌడ్ పేర్కొన్నారు58వ జాతీయ గ్రంథాల వారోత్స వాలను శుక్రవారం అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) బి.రాజ గౌడ్, పర్స న్ ఇంచార్జ్ జిల్లా గ్రంధాలయ సంస్థ జ్యోతిని ప్రజ్వలన చేసి వారోత్స వములను ప్రారంభం చేసినారు.ఇట్టి కార్యక్రమానికి స్థానిక వయోజన విద్య ఎస్ఓ. శ్రీనివాస్ తో పాటు జమున తరంగిణి మేడం అనిత మేడం,సరోజిని మేడం,చందన మేడం వివిధ పాఠశాల విద్యార్థిని విద్యార్థులతో గ్రంథాలయ పుస్తక పఠనంపై అవగాహన చేసి న్యాయ నిర్ణేతలు వ్యవహరించినారు.ఇట్టి కార్యక్రమానికి స్థానిక పాఠకులు వివిధ పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కార్యక్రమంలో ఉద్యోగులు శ్రీమతి శకుంతల ,శ్రీ మోహన్ రెడ్డి,,జె వసంత్, శ్రీమతి బి.కవిత, కే కవిత, ఏ.స్వరూప, అనిల్ కుమార్ లో,రాజు, స్వామి, కృష్ణ,విజయ మరియు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా జగిత్యాల జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు.ఈసందర్భంగా తహసిల్ చౌరస్తా వద్ద బాణసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు చేసుకున్నారు. జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష ్మణ్ కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.ఈసందర్భంగా మాజీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ఓటర్లు కు పార్టీ విజయం కోసం కష్ట పడిన నాయకులకు,కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, మాజీ కౌన్సిలర్స్ దాసరి లావణ్య ప్రవీణ్, కూతురు రాజేష్, బొడ్ల జగదీష్, జగన్,మైనార్టీ అధ్యక్షులు ముజ్జు బాయ్, మాజీ కౌన్సిలర్స్, యూత్ నాయకులు, పట్టణ నాయకులు, మహిళ నాయకులు, మైనార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## కొడిమ్యాలలో కాంగ్రెస్ సంబరాలు

**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయంతో జోష్**

**కొడిమ్యాల, ప్రభాతవార్త:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలో టపాసులు పేల్చి, మిఠాయిలు పంచుకుని ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలువేరి నారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో నెలకొన్న విశ్వాసం ఈ విజయానికి ప్రధాన కారణం. ప్రజాభిమానంతోనే జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ జెండా ఎగురేసిందని అన్నారు. సంబరాలలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్, మాజీ వైస్ ఎంపిపి ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు వినోద్ రెడ్డి, కొండూరి రాజేష్, ముమ్మాడి స్వామి, ప్రవీణ్, తాళ్లపెల్లి అంజయ్య గౌడ్, విక్రమ్ గౌడ్, అభిలాష్, నిఖిల్, చంద్రమోహన్ రెడ్డి, గంగయ్య, రాహుల్ పాల్గొన్నారు.

# లక్ష్యసాధనకు కఠోరంగా శ్రమించాలి

## ధ్యాస అంతా చదువుపైనే కేంద్రీకరించాలి

## అనవసర విషయాలను పట్టించుకోవద్దు

### బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

*కరీంనగర్ కలెక్టరేట్,ప్రభాతవార్త:*

విద్యార్థులు ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాన్ని సాధించేందుకు నిత్యం కఠోరంగా శ్రమించాలని కలెక్టర్ పమేలా సత్పతి పిలుపునిచ్చారు. బాల బాలికలు నిత్యం చదువుపైనే ధ్యాస పెట్టాలనీ, అనవసర విషయాలను పట్టించుకోవద్దనీ సూచించారు. శుక్రవారంకరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ మాజీ ప్రధాని స్వర్గీయ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుపై ఇంట్రెస్ట్ చూపాలని బాధ్యతయుతంగా క్రమశిక్షణతో చదువుతూ మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. లక్ష్యాన్ని సాధించేవరకు పట్టుదలతో ముందుకెళ్లాలన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ చిన్నారులు ఎంజాయ్ చేస్తూ చదువుపై దృష్టి పెట్టాలని సూచించారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయుల నమ్మకాన్ని మమ్ము చేయకుండా మంచి పేరు తీసుకురావాలని కోరారు. అత్యుత్తమ ఫలితాలను సాధించాలని సూచించారు. ఈ వేడుకల్లో బాలభవన్ బాలసాధనం కేజీబీవీ సంక్షేమ ట్రస్ట్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు కలెక్టర్, పోలీస్ కమిషనర్, జడ్జ్, టీచరు, రైతు, డాక్టరు, అడ్వకేట్ వృత్తి నిర్వహించి ప్రజలకు వారు ఏ విధంగా సేవలందిస్తారో అవగాహన కల్పించారు. అద్భుతమైన ప్రతిభ కనబరిచి ఆహుతులను ఆకట్టుకున్నారు. ఇందులో ప్రతిభ చూపిన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా సంక్షేమ అధికారి సబిత,సిడబ్ల్యూ సి చైర్ పర్సన్ ధనలక్ష్మి శ్రీ, జెసిబిఓ కృపారాణి,డిసిపిఓ పర్వీన్,1098 జిల్లా కోఆర్డినేటర్ ఆవుల సంపత్, సిడిపివోలు,అధికారులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## అల్ఫోర్స్ లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

*కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:*

పండిత్ జవహర్ లాల్ నెహ్రూ భారతదేశ ప్రప్రథమ ప్రధానమంత్రి అని, వారు చేసిన సేవలు చారిత్రాత్మకమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.శుక్రవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్స్, అల్ఫోర్స్ టైనీ టాట్స్, అల్ఫోర్స్ ప్రైమరీ క్యాంపస్, మంకమ్మతోటలోని అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్, భగత్ నగర్ లోని అల్ఫోర్స్ ఇ టెక్నో పాఠశాల, కిసాన్ నగర్ లోని అల్ఫోర్స్ పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి బాలల దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు చదువుతోపాటు వినోదాత్మక కార్యక్రమాల నిర్వాహణ ద్వారా వారిలో దాగివున్న ప్రతిభను వెలికితీయవచ్చన్నారు. చదువులో ఆసక్తి పెంపొందించగలుగుతామన్నారు. ప్రతి విద్యార్థి తరగతి గదిలో నేర్చుకున్నటువంటి విషయాలను ఎప్పటికప్పుడు సాధన చేసి పలు పరీక్షలలో విజేతలుగా ఉండాలని సూచించారు. పిల్లల సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయింపు ఎంతో అవసరమని నెహ్రూ తెలిపారని ఆయన గుర్తు చేశారు. పాఠశాలలో విద్యార్థులకు ప్రధానంగా చిన్నారులకు వినోదాత్మకంగా విద్యను అందిస్తున్నామన్నారు. చదువులో ఆసక్తి పెంపొందించడానికి పలు వినోదాత్మక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిని ఉత్సాహపరుస్తున్నామని చెప్పారు.బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలో విద్యార్థులకు వివిధ కార్యక్రమాలను నిర్వహించడం జరిగిందన్నారు. క్రీడ పోటీలను నిర్వహించామని చెప్పారు. వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి "హమారా చాచా నెహ్రూ హమారా పండిట్ నెహ్రు" "మేము బాలలం భవిష్యత్తుకు పునాదులం" నృత్యాలు చాలా ఆకర్షణంగా నిలిచాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## పారమితలో ఆర్ట్ ఎగ్జిబిషన్

*కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:*

పద్మనగర్ లోని పారమిత హెరిటేజ్ పాఠశాలలో బాలల దినోత్సవం పురస్కరించుకుని ఆర్ట్, క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను పారమిత విద్యాసంస్థ ల చైర్మన్ డా++ఇనుగంటి ప్రసాదరావు జ్యోతిప్రజ్వలన చేసి శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పారమిత హెరిటేజ్ పాఠశాలలో 6 నుండి 10 వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులచేత,ఉపాధ్యాయులచేత చిత్రించబడిన దాదాపు 700 కి పైగా కళాకృతులను ప్రదర్శిస్తున్నారు. కళాకృతులలో ముఖ్యంగా మహిళా సాధికారత,ప్రకృతి,పర్యావరణం,వివిధ అంశాలపై వేసిన పెన్సిల్ స్కెచ్ లు, పెయింటింగ్ లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. అలాగే విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు చిత్రలేఖన పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పారమిత పాఠశాలల అధినేత ప్రసాదరావు మాట్లాడుతూ మాటలతో వ్యక్త పరచలేని భావాలను ఆర్ట్ ద్వారా మాత్రమే కళాత్మకంగా వ్యక్త పరచగలమన్నారు. ఆర్ట్ ద్వారా మాత్రమే ఎంతటి క్లిష్టమైన అంశాన్నైనా ప్రస్ఫుటంగా వ్యక్త పరచగలమని తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. పారమిత పాఠశాలల డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు,రష్మిత , వి.యు.యం.ప్రసాద్, వినోద్ రావు,హన్మంత రావు,ప్రిన్సిపాల్ గోపికృష్ణ,సమన్వయ కర్తలు నాగరాజు,రాము,ఆర్ట్ టీచర్ అజింక్యా,ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు,విద్యార్థులు పాల్గొన్నారు.



## కేంబ్రిడ్జ్ స్కూల్లో బాలల దినోత్సవం..

*మానకొండూర్, ప్రభాతవార్త:*

మానకొండూరు మండల కేంద్రంలోని కేంబ్రిడ్జ్ స్కూల్లో బాలల దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ దుంపటి అంజలి శ్రీనివాస్ మాట్లాడుతూ.. బాలల దినోత్సవం అంటే జవహర్ లాల్ నెహ్రు జన్మదినోత్సవం సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని, ఆయనకు చిన్నపిల్లలంటే ఎంతో ఇష్టం కాబట్టి ఆయనకున్న అభిమానాన్ని గుర్తు చేస్తూ బాల దినోత్సవం గా నవంబర్ 14న జరుపుకుంటారు. పాఠశాలలోని విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి బోధించారు. అనంతరం పాఠశాలలో సంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీత ,చందన, సువర్ణ ,మంజుల, నర్మద ,మోనిక ,సుధా ,సునంద ,కే.శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు .



# కరీంనగర్ వార్త

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల లక్ష్యం పూర్తి చేయాలి

### అధికారులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ఆదేశం

*తిమ్మాపూర్, ప్రభాత వార్త:*

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు సంబంధించిన లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు అధికారులు సత్వర చర్యలు చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్య డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై వివిధ



శాఖల అధికారులపై ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మానకొండూర్ నియోజకవర్గం పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల ప్రగతిని మండలాల వారీగా సమీక్షి ంచారు. పనుల్లో జరుగుతున్న జాప్యంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్దేశించిన లక్ష ్యం మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు జరిగేలా చూడాల్సిన బాధ్యత అధికారులదేనన్నారు. గ్రేడింగ్ పూర్తయిన ఇళ్లను వెంటనే ప్రారంభించి లబ్ధిదారులకు అందించాలని అధికా రులను ఆదేశించారు. పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సారించాల న్నారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని, ఇళ్ల నిర్మాణాల దశల ప్రకారం లబ్ధిదారుల ఖాతాల్లో బిల్లులు జమ చేయాలన్నారు. సాంకేతిక సమస్యలేవైనా ఉంటే వెంటనే వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను కోరారు.ఈ సమావేశం లో తహసీల్దార్లు టి.నరేందర్ గన్నేరువరం, ఎంఏ ఫారుఖ్ (ఇల్లంతకుంట), కె.శ్రీకాంత్ (బెజ్జంకి), ఎంపీడీలు వరలక్ష్మి శ్రీ, ఎన్.ఆర్.మల్హోత్ర, ఏ.శ్రీనివాస్, కె.ప్రవీణ్, వై.శశికళ, మానకొండూర్, శంకరపట్నం మండలాల డెప్యూటీ తహసీల్దార్లు ఎం.సమ్మయ్య, కె.పార్థసారథి, గృహనిర్మాణ సంస్థ సిద్దిపేట జిల్లా పీడీ టి.శ్రీనివాస్, డిప్యూటీ ఈఈలు శంకర్, కె.ముజాఫరుద్దీన్,ఎం.రవళి,పి.శ్రీజా, డి.మహేశ్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

## నేదునూర్ లో సైకిల్ ల పంపిణి....

*తిమ్మాపూర్, ప్రభాత వార్త :*

మోదీ గిఫ్ట్ పేరిట కేంద్ర మంత్రి బండి సంజయ్ 10 వ తరగతి విద్యార్థులకు ఉచితంగా ఇస్తున్నటువంటి సైకిల్ లను శుక్రవారం నేదునూర్ పాఠశాల లో బీజేపి నాయకులు పంపిణి చేశారు. ఈ సందర్భంగా బీజేపి మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి మాట్లాడుతూ మండలం లోని అన్నీ పాఠశాల లకు సైకిల్ ల పంపిణి జరిగిందని తెలిపారు.రవాణా సౌకర్యం లేని విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని బండి సంజయ్ పిల్లలకు సైకిల్ ల పంపిణి కార్యక్రమాన్ని ప్రారంభం చేశారని పేర్కొన్నారు.మంచిగా చదువుకొని పాఠశాల కు, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావడమే బండి సంజయ్ మీనుంచి ఆశించేదని పిల్లలతో పేర్కొన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్ పిల్లలకు పెన్నులు,పరీక్ష ప్యాడ్ లను అందించారు.హెచ్ ఎం లక్ష ్మణ్ రావు, పాఠశాల సిబ్బంది,సీనియర్ బీజేపి నాయకులు కరివేద లక్ష్మారెడ్డి,మేడిపల్లి జనార్ధన్ రెడ్డి,పార్టీ మండల ఉపాధ్యక్షులు తమ్మనవేణి రాజు యాదవ్, బీజేవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, కోరెపు లక్ష ్మణ్,బూత్ అధ్యక్షులు వర్ణ దేవేందర్ రెడ్డి,బండి స్వామి,మారం శివకుమార్,నీలం మహిపాల్ రెడ్డి,శ్రీకాంత్, మల్లెత్తుల చందు,శ్రీకాంత్, మేడిపల్లి నారాయణ రెడ్డి,నీలం మనోహర్ రెడ్డి బూర సతీష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.



## సహకార సంఘాల 72వ వార్షికోత్సవాలు..

### రైతుల చైతన్యానికి ప్రతిరూపాలు..

### పిఏసిఎస్ అధ్యక్షులు పొనగంటి సంపత్

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

వ్యవసాయ సహకార సంఘాల ద్వారా తెలంగాణ రాష్ట్రంలో గత 72 సంవత్సరాలుగా సహకార సంఘాలు రైతులకు వెన్నుదన్నుగా నిలిచి, హరిత విప్లవానికి దారి తీసాయని సన్న, చిన్నకారు రైతాంగాన్ని చైతన్యంతో హరితవిప్లవం వైపు అడుగులు వేయించాయని, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నవంబర్ 14 శుక్రవారం నుండి ఈ నెల 20వ తేది వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఉన్న వ్యవసాయ సహకార సంఘాలలో 72వ వార్షికోత్సవాలను ఘనంగా జరుపుకోవడం జరుగుతున్నదని అందులో భాగంగానే జమ్మికుంట వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు ముఖ్య అతిథిగా హాజరుకాగా, సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ కొబ్బరికాయ కొట్టి సహకార సంఘం పతాకాన్ని ఎగురవేసారు. ఈ సందర్భంగా పిఏసిఎస్ అధ్యక్షులు సంపత్, మాజీ చైర్మన్ రాజేశ్వర్ రావులు మాట్లాడుతూ సహకార సంఘాలు రైతుల ఐకమత్యంతో ఒకరికొరుగా చేయుతనిస్తూ రైతుల చేత స్వచ్ఛందంగా




ఏర్పాటైన వ్యవసాయ సహకార సంఘాలు నాటి నుండి నేటి వరకు గ్రామాలలో రైతాంగానికి అటు ఖరీఫ్ సీజన్‌లోను, ఇటు రబీ సీజన్‌లోను రైతాంగానికి మేలు రకమైన విత్తనాలతో పాటు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ సహకార సంఘాల ద్వారా అందజేసి రైతులకు అన్ని రకాల పంటలు మంచి దిగుబడి వచ్చే విధంగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలతో వారి తగిన సూచనలు, సలహాలు ఇప్పించడం పంటలలో ఎరువుల వాడకంపై మెలుకువలు చెప్పడం వచ్చిన పంటల ఉత్పత్తులను రైతులు ఎక్కడ దళారులకు పంట అమ్ముకుని మోసపోకుండా ప్రభుత్వ ఎంఎస్‌పి ధరలకు రైతులు తెచ్చిన ధాన్యాలను అమ్మించడం సహకార సంఘాల బాధ్యతగా గుర్తించి సంఘాలు అన్ని వర్గాల రైతుల సహకారంతో సమిష్టిగా మరింత ముందుకు సాగుతున్నాయని ఈ సహకారం ఇదే విధంగా కొనసాగాలని రాజేశ్వర్‌రావు, సంపత్‌లు రైతులకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం డైరెక్టర్లు, వందలాది మంది రైతులు పాల్గొన్నారు.

## జూబ్లిహిల్స్.. సోమాజిగూడ్ డివిజన్‌లో విజయం..

### మంత్రి శ్రీధర్‌బాబు దిశనిర్దేశం వల్లనే..

### గెలుపుపై కృతజ్ఞతలు తెలిపిన ప్రణవ్.. దొంత

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్రంలో జూబ్లిహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రజలు ఎదురుచూసే విధంగా బీహార్ అసెంబ్లీ ఎన్నికలు తలపించే విధంగా కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు నువ్వా..? నేనా..? అనే విధంగా ప్రచారాన్ని 21 రోజుల పాటు హోరెత్తించి, ఉప ఎన్నికలు ఎలా ఉంటాయో.. రాష్ట్ర ప్రజలకు చూపించారు. రాజకీయాలలో ప్రజాస్వామ్య బద్దంగా పోల్ మేనేజ్‌మెంట్‌లో ఆరితేరిన మంథని శాసనసభ్యులు, రాష్ట్ర



ఐటి శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు నెల రోజులుగా సోమాజిగూడ డివిజన్‌లో ఆయన అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ ప్రభుత్వ అభివృద్ధి పనులను ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్న తీరును ప్రజలకు వివరించి, నాయకులను, కార్యకర్తలను సమాయత్తం చేసి రేయింబగళ్లు మంత్రి శ్రీధర్‌బాబు, ఆయన అనుచరగణాన్ని ప్రచారంలో ముందుకు నడిపించిన తీరు శుక్రవారం వెలువడిన ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు మరింత సులభమైపోయిందని, మంత్రి శ్రీధర్‌బాబు రాజకీయ మెలుకువలు, సూచనల మేరకు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబు రాష్ట్ర ఎస్సి సెల్ మాజీ కార్యదర్శి దొంత రమేష్ మరికొంత మంది నాయకులు ఎన్నికలు ఫలితాలు వెలువడిన వెంటనే రాష్ట్ర సచివాలయంలోని మంత్రి శ్రీధర్‌బాబు పేషికి వెళ్లి ఒడితల ప్రణవ్, దొంత రమేష్, హుజూరాబాద్ ప్రాంత కాంగ్రెస్ సీనియర్ నేతలు కొల్లూరి కిరణ్, దొమ్మటి వెంకన్నలతో పాటు కాంగ్రెస్ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నిక ఏదైన ప్రజాస్వామ్య బద్దంగా పోల్ మేనేజ్‌మెంట్ చేయగలిగితే విజయం తప్పనిసరని ఒడితల ప్రణవ్, దొంత రమేష్‌లు అన్నారు. అనంతరం జూబ్లిహిల్స్ ఎన్నికల ఫలితాలలో గెలుపొందిన నవీన్‌యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ అభినందించారు.



# హుజూరాబాద్ వార్త

## హుజూరాబాద్, జమ్మికుంటలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్‌యాదవ్ గెలుపు పట్ల సంబరాలు.. మిఠాయిల పంపిణీ..

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ మహానగరంలోని జూబ్లిహిల్స్ శాసనసభ నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం జరిగిన ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ శుక్రవారం లెక్కించిన ఓట్లలో అత్యధిక మెజార్టీతో గెలుపొందడంతో నిన్న, మొన్నటి వరకు 15రోజుల పాటు హైద్రాబాద్, జూబ్లిహిల్స్ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రచారం నిర్వహించిన హుజూరాబాద్ నేతలు దేశిని కోటి, సుంకరి రమేష్, పొనగంటి



మల్లయ్య, సాయిని రవి, బొంగోని వీరన్న, ఆరుకాల వీరేశలింగం, పూదరి శివకుమార్‌తో పాటు పలువురు నేతలు ఫలితాలు వెలువడడంతో అంబరాన్నంటే సంబరంతో జమ్మికుంట గాంధీచౌక్ వద్ద హుజూరాబాద్ అంబేద్కర్ చౌక్ వద్ద విజయోత్సవ సంబరాలలో భాగంగా బాణసంచా పేల్చి ప్రజలకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్‌లకు అప్పగించిన బాధ్యతలు కష్టపడి అందరు సమిష్టిగా ప్రచారం నిర్వహించి విజయం సాధించారని కాంగ్రెస్ నేతలు కొనియాడారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీ మంత్రులకు, ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్సీలకు, కార్పోరేషన్ చైర్మన్లకు, విజయోత్సవానికి కారకులైన ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలకు హుజూరాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ బాబులకు, జూబ్లిహిల్స్ ప్రాంత ఓటర్లకు హుజూరాబాద్ కాంగ్రెస్ నేతలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనలో ప్రజలందరూ సుభిక్షంగా, సంతోషంగా ఉన్న ఈ తరుణంలో రాష్ట్ర అభివృద్ధి మరింత ముందుకు సాగుతుందని కాంగ్రెస్ నాయకులు ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గూడెపు సారంగపాణి, మెలుగూరి సదయ్య, మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్ర సతీష్‌రెడ్డి, దిడ్డి రామ్మోహన్, మార్కెట్ డైరెక్టర్ రాజేశ్వర్‌రావు, పర్లపల్లి నాగరాజు, బుడిగే శ్రీకాంత్, యండి సలీం, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, కూతాడి రాజయ్య, దేశిని సదానందం

**ఇల్లందకుంటలో..**

శుక్రవారం జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో ఫలితాలు ప్రకటించడంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ అఖండ మెజార్టీతో విజయం సాధించడంతో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ఇల్లందకుంట మండల కేంద్రంలో ప్రజలకు మిఠాయిలు పంపిణీ చేసి బాణసంచా కాల్చి విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక నుండి ఏ ఎన్నికలు జరిగిన విజయం కాంగ్రెస్‌దే ఉంటుందని, కాంగ్రెస్ ప్రజాపాలనను అన్ని వర్గాల ప్రజలు దీవిస్తున్నారని పెద్ది కుమార్ అన్నారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో ఇంచార్జి నేత ఒడితల ప్రణవ్ సారథ్యంలో మరింత కష్టపడి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధిస్తామని పెద్ది కుమార్ ఆశాభావం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## చెల్పూర్‌లో.. ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశాన్ని ప్రారంభించిన ఎంపిడివో.. సునీత

**జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సాధారణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానం మేరకు నిరుపేదలైన అర్హులైన లబ్దిదారులకు వేలాది ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసింది. అందులో భాగంగానే కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్ చేతుల మీదుగా హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కమలాపూర్ మండలాల పరిధిలోని గ్రామాల పరిధిలో ఆరు మాసాల క్రితం సుడిగాలిలా పర్యటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గులు పోసి, భూమి పూజ చేసి ప్రారంభించారు. అనేక గ్రామాలలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి గృహప్రవేశాలు జరుగగా, శుక్రవారం హుజూరాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీలో 54 ఇండ్లకు 49ఇండ్ల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. కార్తిక మాసం శుక్రవారం మంచిరోజు కావడంతో గ్రామానికి చెందిన లబ్దిదారుడు మేకల కృష్ణ ఇందిరమ్మ ఇండ్లుం పూర్తి కావడంతో హుజూరాబాద్ ఎంపిడివో సునీత, ఎంపివో రాజశేఖర్‌రెడ్డిల చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి అంతకుముందే గ్రామ ప్రధాన పూజారి బస్మాంగి శంకరయ్య ఆధ్వర్యంలో పూజలు చేసారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ పరంగా సకాలంలో నిర్మించుకుని గృహప్రవేశం చేసుకున్న మేకల కృష్ణ దంపతులకు



ఎంపిడివో సునీత, ఎంపివో రాజశేఖర్ రెడ్డి, గ్రామ పంచాయితీ కార్యదర్శి బి జయంతి, కారోబార్ వడాల మధుసూదన్‌లు ఇంటి యజమానులకు కొత్త బట్టలు పెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిడివో సునీత మాట్లాడుతూ మండలంలో ఇందిరమ్మ ఇండ్లు అనేక గ్రామాలలో పూర్తి కావచ్చినవని, ఎక్కువ వాంత ఇండ్లు నిర్మాణ దశలో ఉన్నాయని, ఇండ్లు సత్వరంగా నిర్మించుకున్న లబ్దిదారులకు ప్రభుత్వ పరంగా వారి బ్యాంకు



ఖాతాలలో సొమ్ములు జమ చేయడం జరుగుతుందని లబ్దిదారులు నిర్ణిత సమయంలో ఇండ్లు పూర్తి చేసుకోవాలని ఎంపిడివో సునీత విజ్ఞప్తి చేసారు. గ్రామ కార్యదర్శి జయందర్ మాట్లాడుతూ మరో కొదినద రోజులలో మరిన్ని ఇండ్లు పూర్తికావస్తున్నవని, గృహప్రవేశాలకు సిద్దంగా ఉన్నాయన్నారు. కాంగ్రెస్ నేత ఒడితల ప్రణవ్ సహకారంతో ఇండ్ల నిర్మాణం పూర్తవతుందని పూజారి శంకరయ్య వివరించారు.

# బీహార్ ఎన్నికల్లో బీజేపీ కూటమి విజయం

గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో టపాసులు, మిఠాయిల పంపిణీ

బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమరపు

గోదావరిఖని, ప్రభాత వార్త:

బీహార్‌లో జరిగిన సాధారణ ఎన్నికల ఓట్ల లెక్కింపులో బీజేపీ కూటమి అత్యధిక స్థానాలు సాధించిన సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో శుక్రవారం టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు సోమరపు లావణ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లావణ్య మాట్లాడుతూ దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా నరేంద్ర మోదీ నాయకత్వంలో బీజేపీ విజయాలు సాధిస్తుందని తెలిపారు. బీహార్‌లో బీజేపీ కూటమికి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. సెంట్రల్ ఫిల్మ్ సెన్సార్ బోర్డు సభ్యులు మాతంగి రేణుక ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ... బీజేపీ పెద్దపల్లి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మామిడి రాజేష్, మాజీ జిల్లా కార్యదర్శి మహావాది



రామన్న, మాజీ కౌన్సిలర్ దాసరి శ్రీనివాస్, సీనియర్ నాయకులు బూడిద రమేష్, మాజీ మండల అధ్యక్షులు మామిడి సంపత్, అడ్డూరి రాజేష్, గోపగాని నవీన్ గౌడ్, మంద శ్రీనివాస్, నాయకులు కుమ్మరి మల్లేష్, సునీల్, వడ్డేపల్లి సదానందం తో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటున్న 'సబ్కా సాథ్ సబ్కా వికాస్' సిద్ధాంతం

బీహార్‌లో బిజెపి ఘన విజయం పట్ల గోదావరిఖనిలో సంబురాలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



బీహార్ ఎన్నికలలో బిజెపి కూటమి పార్టీ ఘన విజయం సాధించిన సందర్భంగా గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బిజెపి మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య, ఊరగొండ అపర్ణ ఆధ్వర్యంలో శుక్రవారం సంబురాలను ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా బిజెపి రామగుండం ఇన్‌ఛార్జి కందుల సంధ్యారాణి హాజరయ్యారు. ఈ సందర్భంగా బాణ సంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. బీహార్ ఎన్నికలలో ప్రజలు ప్రధాని నరేంద్ర మోడీ అభివృద్ధి పథకాలకు, మంచి పాలనకు, ప్రజాప్రయోజన కార్యక్రమాలకు ఆకర్షితులై స్పష్టమైన మద్దతు అందజేయడం జరిగింది అన్నారు. మోడీ 'సబ్కా సాథ్ సబ్కా వికాస్' సిద్ధాంతం దేశ ప్రజల హృదయాలను గెలుచుకుంటుందన్నారు. దేశాన్ని శక్తివంతమైన, అభివృద్ధి చెందిన భారత దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రధాని మోడీ చేస్తున్న కృషికి బీహార్ ప్రజలు ఇచ్చిన స్పందన ఈ విజయం అన్నారు. ఈ ఫలితం దేశ వ్యాప్తంగా మరోసారి ఎన్‌డిఎ పట్ల నమ్మకాన్ని బలపరుస్తోందన్నారు. ఎన్‌డిఎ ప్రభుత్వ అభివృద్ధి సంకల్పాన్ని ప్రశంసిస్తూ, ఈ విజయం రానున్న ఎన్నికలలో కీలక ప్రభావాన్ని చూపుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు ముస్కుల భాస్కర్ రెడ్డి, కోడూరు రమేష్, పిడుగు కృష్ణ ,గోగుల రవీందర్ రెడ్డి, మామిడి వీరేశం, జక్కుల పద్మ, అందే రాజకుమార్, మచ్చ విశ్వాస్, జక్కన బాలు, ఈదునూరి చిరంజీవి, సిలువేరు అంజి,పంగ రవి, ఏరుకొండ తిరుపతి, పిట్టల కొమురయ్య, బియ్యాల మహేందర్, మాదరబోయిన రాకేష్,దండు పవన్ సాయి, రామగిరి నరేష్, బూడిద హర్ష, జక్కుల ప్రవీణ్, బుంగ మహేష్ తదితరులున్నారు.

## ఘనంగా సింగరేణి పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



దేశ మొదటి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా యైటింక్లయిన్‌కాలనీలోని సింగరేణి సిబి ఎస్‌ఈ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సింగరేణి ఆర్జీ 2 అధికార ప్రతినిధి, పాఠశాల కరస్పాండెంట్ పి.అరవింద్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా పిల్లలకు ఆటల పోటీలు, వ్యాస రచన, ఉపన్యాస పోటీలతోపాటు ఫ్యాన్సీ డ్రెస్ కాంపిటీషన్ నిర్వహించారు. వీటిల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు కరస్పాండెంట్ పి.అరవింద్ రావు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సుందర్ రావు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులున్నారు.

## ఉచిత నేత్ర వైద్య శిబిరం

కాల్వ శ్రీరాంపూర్,ప్రభాతవార్త:




మండలంలోని పెగడపల్లి గ్రామ పంచాయతీ భవనం ఆవరణలో రేకుర్తి ఐ హాస్పిటల్ సౌజన్యంతో మానేర్ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు ఈ కార్యక్రమంలో 85 మందికి కంటి పరీక్షలు చేయగా అందులో 40 మందికి ఆపరేషన్ అవసరం ఉన్నదని టెక్నీషియన్ చెప్పారు వారిలో నుండి పదిమందిని రేకుర్తి కి తీసుకుపోయినారు. ఈ కార్యక్రమంలో 320జి గవర్నర్ లయన్ సింహరాజు కోదండ రాములు లయన్ రమేష్ లయన్ శిరి జగదీశ్వర చారి మానేర్ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ శంకర్ గౌడ్ లయన్ బొద్దుల సత్యం ఆరెల్లి సుజాత రమేష్ సుంకం మల్లారెడ్డి నక్కల కొమురయ్య నాగుల నారాయణ గ్రామ పంచాయతీ కార్యదర్శి శంకర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకం

◆సేంద్రియ ఎరువులనే వాడాలి ◆ఎమ్మెల్యే విజయ రమణారావు

సుల్తానాబాద్, ప్రభాతవార్త

ఆయిల్ ఫామ్ సాగు లాభదాయకమని రైతులు పంటల మార్పిడి పై శ్రద్ధ చూపాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. పట్టణంలోని సింగిల్ విండో ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలను పురస్కరించుకొని సహకార జెండాను ఎమ్మెల్యే ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయిల్ ఫామ్ సాగుపై అవగాహన సదస్సును నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ, తరచూ వరి సాగు వల్ల రసాయనిక ఎరువుల వాడకం పెరిగి భూసారం దెబ్బతింటున్నదని, పంటల మార్పిడి వల్ల భూములు సారు భూములుగా మారే అవకాశం లేదని చెప్పారు. ఇందులో భాగంగా ఆయిల్ ఫామ్ వేసుకుంటే మూడు సంవత్సరాల శ్రమ అనంతరం సుదీర్ఘ కాలం రైతులకు ఎంతో మేలు జరుగుతుందని, విపరీతమైన లాభాలు వస్తాయని అన్నారు. ఫామ్ ఆయిల్ ను ఇతర దేశాల నుండి దిగుమతి చేసుకోకుండా మన దేశంలోనే ఉత్పత్తి అయ్యేవిధంగా రైతులు ముందుకు రావాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాలనుండి కూడా ఆయిల్ ఫామ్ పంట తట్టుకుంటుందన్నారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.



# పెద్దపల్లి వార్త

## తొలి ప్రధాని నెహ్రూ కు ఘనంగా నివాళులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



స్వాతంత్ర్య పోరాట యోధుడు, భారత దేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని ఆయన విగ్రహానికి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పూలమాలవేసి జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, సాయి రే మహేందర్, అబ్బయ్య గౌడ్, చిలుక సతీష్ పన్నాల రాములు, కందుకూరి ప్రకాష్, ముస్తాల రవీందర్, దామోదర్ రావు, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్‌లో బిజెపి గెలుపుపై సంబరాలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త



బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అత్యధిక సీట్లు కైవసం చేసుకుని బిజెపి అధికారంలోకి వచ్చిన సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలో బిజెపి సీనియర్ నాయకుడు, సామాజికవేత్త, బిల్డర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో రాజీవ్ రహదారి గుండా ర్యాలీ నిర్వహించి బాణాసంచా పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రధాని మోడీ నాయకత్వంలో దేశ ప్రజలంతా బిజెపి వైపు చూస్తున్నారని మోడీ తోనే దేశం ఎంతో అభివృద్ధి చెందిందని, భారత దేశ యువత మొత్తం బిజెపి వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా చిల్డ్రన్స్ డే

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా శుక్రవారం పిల్లల దినోత్సవ వేడుకలలో భాగంగా క్రి సెంట్ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రిసెంట్ పాఠశాలల చైర్మన్ సయ్యద్ వజహతుల్లా ఆయాజ్ సీఈవో సయ్యద్ తహ బిలాల్ ఎండి జమీరుద్దీన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తమ జీవితంలో కష్టపడి ప్రముఖమైన వ్యక్తుల జీవితాలను ఆదర్శంగా తీసుకొని వారిలాగా మీరు కూడా ఉన్నతమైన స్థానాన్ని అధిరోహించి సమాజానికి నీతి న్యాయంతో సేవలు అందించాలని విద్యార్థులకు బోధించారు. జవహర్లాల్ నెహ్రూ భారతదేశానికి చేసిన సేవలు వెలకట్టలేనివని ఆయనను ఆదర్శంగా తీసుకొని మీరు కూడా ఉన్నతమైన స్థానంలో ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, నాటికలు, నృత్యాలు చేసి అందర్నీ ఆకట్టుకున్నారు. . ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఎండి జాఫర్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజా ప్రభుత్వం వైపు ప్రజలు

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి

**చొప్పదండి ప్రభాతవార్త,** ప్రజలు ప్రజా ప్రభుత్వం వైపే ఉన్నారని చెప్పడానికి నిదర్శనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సాధించిన ఘనవిజయమే చెప్పవచ్చని కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ సంబరాలలో డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్ తో కలిసి ఆయన మాట్లాడారు రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలే విజయానికి కారణమని అన్నారు రేవంత్ సర్కార్ ప్రజా సంక్షేమానికి కట్టుబడి ముందుకు వెళుతుందని మరోసారి అధికారం కూడా కాంగ్రెస్కే వస్తుందని బిఆర్ఎస్ బిజెపి అభ్యర్థులకు భవిష్యత్తులోడిపాజిట్లు కూడా దక్కే పరిస్థితి లేదన్నారు ఈ కార్యక్రమంలో చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు నిజానపురం చందు మున్సిపల్ మాజీ చైర్పర్సన్ గుర్రం నీరజ కాంగ్రెస్ పార్టీ



జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి కొట్టే అశోక్ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు పురం రాజేశం నాయకులు ముద్దం తిరుపతి గౌడ్ గుర్రం రమేష్ గౌడ్ మునిగాల సుధాకర్ గౌడ్ కున్నమల్ల రాజశేఖర్ తోడేటి విద్యాసాగర్ కడారి శంకర్ మునిగాల రాజేందర్ మునగాల చందు గౌడ్ రాపల్లి ఐలయ్య కొలపురి శ్రీకాంత్ తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఆకుల సురేష్ గుంటి స్వరూప పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు

# ఇది ఆరంభ విజయమే

### జూబ్లీ , బీహార్ ఎన్నికలపై పోటా పోటీగా విజయోత్సవాలు



**మల్యాల, ప్రభాత వార్త** జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించడం పట్ల రానున్న ఏ ఎన్నికైన కాంగ్రెస్ విజయమేనని ఆ పార్టీ నాయకులు,,,,,,బీహార్ లో ఎన్నికల్లో బిజెపి సాధించడం ఒక్క రాష్ట్రానికే కాదు దేశవ్యాప్తంగా రాబోయే రోజుల్లో బిజెపి ప్రభంజనం ఖాయమని బిజెపి నాయకులుఎవరి సంబరాలను వారు జరుపుకున్నారు, ఈ సందర్భంగా, మండల కేంద్రమైన మల్యాల లో సీట్లు పంచుకొని టపాసులు కాల్చి విజయోత్సవ సంబరాలు నిర్వహించుకున్నారు, బీహార్ లో బిజెపికి భారీ విజయం కేవలం రాష్ట్ర ఫలితమే కాదు ప్రజలు బిజెపి వైపు, నరేంద్ర మోడీ వైపు ఉన్నారని నిరూపిస్తుందని బిజెపి మండల అధ్యక్షులు గాజుల మల్లేశం పేర్కొన్నారు, మరోవైపు జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి అత్యధిక మెజార్టీతో గెలుపొందడం కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు ఉన్న విశ్వాసమేనని , రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడం ఖాయమని కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద రెడ్డి పేర్కొన్నారు, ఈ సందర్భంగా అంగడి బజార్ వద్ద ఇరు పార్టీలు వేర్వేరుగా పార్టీ శ్రేణులతో కలిసి సంబరాలను నిర్వహించుకున్నారు,,,

# అంగన్ వాడి కేంద్రాలలో బాలల దినోత్సవాలు

### మల్యాల, ప్రభాతవార్త



మల్యాల మండలం ముత్యంపేట బ్లాక్ సమీపంలో ఎస్సీ కాలనీ, తక్కలపల్లి లో గల అంగన్వాడి కేంద్రాలలో శుక్ర వారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు, అంగన్ వాడి టీచర్లు కటకం రజిత, తాళ్ల శోభారాణి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కేంద్రంలోని విద్యార్థులచే బాలల దినోత్సవం పురస్కరించుకొని చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి అనంతరం టీచర్స్ డే ను విద్యార్థుల చే నిర్వహించారు, ఈ సందర్భంగా కేంద్రంకు చెందిన పలువురు విద్యార్థులు ఉపాధ్యాయుల అలంకరణలో తమ ప్రతిభను ప్రదర్శించారు, కార్యక్రమంలో సమీప ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# అక్షయ పాఠశాలలో బాలల దినోత్సవం

### చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని ఆర్నకొండ గ్రామంలోని అక్షయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ తమ్మడి కనకరాజు ప్రిన్సిపల్ తమ్మడి శ్రీమతి మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతులుగా ఎదగాలని కోరారు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

# సెయింట్ మదర్ తెరిసాలో విద్యార్థులకు పోటీలు



**చొప్పదండి ప్రభాతవార్త,** మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలోని సెయింట్ మదర్ తెరిసా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యార్థులకు బాలల దినోత్సవం సందర్భంగా పలు పోటీలను నిర్వహించారు చిత్రలేఖనం కో కో కబడ్డీ తదితర పోటీలను విద్యార్థులకు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఫాదర్ నాగోతు వినోద్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు బాల్య దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం ప్రయత్నం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో పలువురు ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మల్యాల సింగిల్ విండో లో సహకార దినోత్సవ జెండా ఆవిష్కరణ

**మల్యాల, ప్రభాతవార్త** 72 వ సహకార వారోత్సవాల సందర్భంగా మల్యాల మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం వద్ద శుక్ర వారం విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి సహకార జెండాను ఆవిష్కరించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రాథమిక సహకార సొసైటీ ద్వారా రైతుల సంక్షేమానికి అందుబాటులో సేవలను అందిస్తుందని పేర్కొన్నారు, కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దారం ఆదిరెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కాటిపల్లి శ్రీనివాసరెడ్డి, తాటిపాముల జగదీశ్వర్ , గడ్డం రాజేశ్వర్ రెడ్డి , జనగాం రాములు ,మర్రి మల్లేశం,విండో సీఈవో రుత్త శ్రీనివాస్ తో పాటు రైతులు పాల్గొన్నారు



# చొప్పదండి వార్త

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన జిల్లా కలెక్టర్

### చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పమేల సత్పతి శుక్రవారం సందర్శించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని అవుట్ పేషెంట్ విభాగం, ఐపీ, లేబరేటరీ, లేబర్ రూమ్, ఫార్మసీ స్టోర్స్ లో మందుల నిల్వలను పరిశీలించారు. 13 సంవత్సరముల పైబడిన మహిళలందరికీ 100!! స్క్రీనింగ్ అయ్యేటట్లుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ హెల్త్ స్క్రీనింగ్ లో నాణ్యత పెంచమన్నారు. షుగర్ వ్యాధి అధిక రక్తపోటు వ్యాధి నిర్ధారణ అయిన వారందరికీ ప్రభుత్వ హాస్పిటల్ లో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉచితంగా లభించే మందులను వాడేటట్లు ప్రోత్సహించాలన్నారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను మెరుగుపరచాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట రమణ, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ రాజ్ గోపాల్, పి ఓ డాక్టర్ సయ్యద్ సనా జవేరియా, మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన సిహెచ్ఓ వెంకటస్వామి జాకీర్ హుస్సేన్ శ్రీదేవి పలువురు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# భవిత కేంద్రాన్ని సందర్శించిన ఎంఈఓ

### చొప్పదండి ప్రభాతవార్త,



చొప్పదండి పట్టణంలోని భవిత కేంద్రాన్ని మండల విద్యాధికారి పి మోహన్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులతో ఆయన కాసేపు గడిపారు విద్యార్థులకు ఐఆర్పిలు అందిస్తున్న సేవలను తెలుసుకున్నారు విద్యార్థుల శక్తి సామర్థ్యాలను ఆయన పరీక్షించారు బాలల దినోత్సవం సందర్భంగా ఆయన సందర్శించి పలు సూచనలు చేశారు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధిస్తున్న ఐఆర్పిలు పెద్ది శ్రీనివాస్ కట్టెకోల పద్మ లను ఆయన ప్రత్యేకంగా అభినందించారు విద్యార్థులు పట్ల వారు చూపుతున్న శ్రద్ధను కొనియాడారు మరిన్ని సేవలను అందించాలని సూచించారు

# నేడు రెండు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేత

### వేమల్యాల ,ప్రభాత వార్త

మల్యాల మండలం తాటి పెల్లి విద్యుత్ ఉపకేంద్రం లో సాధారణ మరమ్మతు పనులు చేపట్టనున్నందున శనివారం మధ్యాహ్నం 3 గంటల నుండి సాయంత్రం 4:30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, దీని కారణంగా తాటిపల్లి, లంబాడి పల్లి గ్రామాలలో గృహ వినియోగదారులతో పాటు వ్యవసాయభావులకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని, వినియోగాలు సహకరించాలని మల్యాల విద్యుత్ ఏఈ ఒక ప్రకటనలో కోరారు

# రాజ్యాంగపరమైన రిజర్వేషన్ల ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుంది

బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండ దేవయ్య

వేములవాడలో బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ సాధనకై ధర్మ దీక్ష

**వేములవాడ టౌన్, ప్రభాత వార్త:**



రాష్ట్రంలో రాజ్యాంగపరమైన రిజర్వేషన్లను బీసీలకు అమలు చేయాలని, దాని ద్వారానే బీసీలకు న్యాయం జరుగుతుందని బీసీ సాధికారత సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు, జేఏసీ రాష్ట్ర కన్వీనర్ కొండ దేవయ్య అన్నారు. బీసీ జేఏసీ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు వేములవాడలో శుక్రవారం ధర్మ పోరాట దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న కొండ దేవయ్య మాట్లాడుతూ 42శాతం బీసీ రిజర్వేషన్‌లను 9వ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్ధత కల్పించాలని, అలాగే రాష్ట్ర అసెంబ్లీ ఆమోదం తెలిపిన 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లును కేంద్ర ప్రభుత్వం వెంటనే ఆమోదించాలని డిమాండ్ చేశారు. బీసీల హక్కుల సాధన కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. తమిళనాడు తరహాలో రాజ్యాంగపరంగా విద్యా , ఉద్యోగ అవకాశాల్లో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్రంలోని బిజెపి ఎంపీలు రాజ్యాంగపరమైన రిజర్వేషన్ల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తేవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్, సత్తయ్య, వెంకటేష్, రామాగౌడ్, అనిల్ , మల్లేశం, కూరగాయల కొమురయ్య, మారం కుమార్, కొండ కనుకయ్య, లింగంపల్లి దేవయ్య, నేరెళ్ల నర్సయ్య, వాసం మల్లేష్ యాదవ్, ఉయ్యాల భూమయ్య గౌడ్, కనపర్తి సుధాకర్, జాప ప్రసంగి, చేను హేలపతి, బుర్ర దశ గౌడ్, ముద్రాకోల నర్సయ్య, గణేష్, నగేష్, లింబాద్రీ, మ్యాణ రాజేష్, శ్రీధర్, కుంభం రవీందర్, కనపర్తి హన్మాన్లు, ఒన్నారపు దేవయ్య, దండ్ల జంపయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపుతో చందుర్తిలో సంబరాలు

చందుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త



హైదరాబాద్ లో జూబ్లీ హిల్స్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేగా నవీన్ యాదవ్ భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల చందుర్తి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు చింతపంటి రామస్వామి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం టపాసులు పేల్చ సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామస్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రజా పాలన సంక్షేమ పథకాలను చూసి జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు తిప్పి కొట్టారన్నారు. ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో ఎర్రగడ్డ ప్రాంతంలో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులతో పాటు, చందుర్తి మండల నాయకులను కలుపుకొని ప్రచారాన్ని నిర్వహించి మెజార్టీ సాధించారన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలతో రానున్న రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలను హస్తం పార్టీ కైవసం చేసుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మార్కెట్ కమిటీ బొజ్జ మల్లేశం నాయకులు ముస్కు ముకుంద రెడ్డి. గొట్టే ప్రభాకర్. సంతపురి బాలు, ఇందూరి మధు, దూది శ్రీనివాసరెడ్డి, గసికంటి ప్రభాకర్, గంట మల్లేశం, బాణాల రవీందర్ రెడ్డి, సంటి దాసు, అమరబండ సాయి, ధర్మపురి శ్రీనివాస్, చంటి ప్రసాద్, పులి సత్యం, ఆదిత్య రెడ్డి, లాండే తిరుపతి, సత్యం, కాసరపు శ్రీనివాసరెడ్డి, కరీం, లింగంపల్లి సత్తయ్య, అజయ్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ వార్త



## జూబ్లీహిల్స్ లో బిజెపి,బీఆర్ఎస్‌కు షాక్ ఇచ్చిన ఓటర్లు

పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్

కాంగ్రెస్ విజయంతో వేములవాడలో కాంగ్రెస్ సంబరాలు

వేములవాడ టౌన్, ప్రభాత వార్త:



జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను దాదాపు 25 వేల ఓట్ల మెజారిటీతో గెలిపించారని, ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని వేములవాడ పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ గెలుపొందడం పట్ల తిప్పాపూర్ బస్టాండ్ లో బాణాసంచా కాల్చి సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలను ప్రజలు పట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నిరూపించారని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రో0డి రాజు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి, నాయకులు కూరగాయల కొమురయ్య, వస్తాది కృష్ణ, అన్నారం శ్రీనివాస్, ఇప్పపుల అజయ్, పుల్కం రాజు, పులి పులి రాంబాబు, కోయల్ కార్ మస్తాన్, కోలాకాని రాజు, అబ్దుల్ రజాక్, కట్కూరు శ్రీనివాస్, నాగుల విష్ణు, నాగుల రవీందర్, కొక్కుల బాలు, అంబాటి చందు, సాబీర్, మర్రిపల్లి రాజు, జగదాంబ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో బాలల దినోత్సవ వేడుకలు

చందుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త



చందుర్తి మండలం నర్సింగాపూర్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. జవహర్ లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొని స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. . ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు జితేందర్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే మిగతా గ్రామాల్లో పాఠశాలల్లో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు.

## వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ దినోత్సవం

వేములవాడ టౌన్,ప్రభాతవార్త

వేములవాడ ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని, వేములవాడ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహం పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వేములవాడ సినారె కళాభవన్ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్ మాట్లా డుతూ షుగర్ వ్యాధి నియంత్రించడం, దాని వల్ల జరిగే అనర్థాల గురించి వివరించారు. యువత మధుమేహం బారిన పడకుండా ప్రతిరోజు వాకింగ్ యోగా చేయాలని సూచించారు. అలాగే ఈ కార్యక్రమానికి హాజరైన వైద్యులు కూడా మధుమేహంపై ప్రజలకు అవగాహన కల్పిం చారు. అనంతరం సినారె కళాభవన్ చౌరస్తా నుండి పోలీస్ స్టేషన్ వరకు వాకథాన్ నిర్వహించి, మధుమేహంపై పట్టణ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ చీకోటి సంతోష్ కుమార్, కొలిపాక నరసయ్య తోపాటు లయన్స్ క్లబ్ సభ్యులు డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు



## బాలల సంరక్షణకు అన్ని చర్యలు తీసుకుంటాం

జిల్లా శిశు పరిరక్షణ అధికారికవిత

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



బాలల హక్కుల పరిరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నట్లు జిల్లా శిశు పరిరక్షణ అధికారి కవిత తెలిపారు. హనుమాజీపేటకు చెందిన వరలక్ష్మి తన కూతురు మానస తో కలిసి వేములవాడ లోని ఓ ఇంటిలో అద్దెకు ఉన్నారు. వారి ఆర్థిక పరిస్థితి కారణంగా ఇంటి అద్దె చెల్లించక పోవడంతో ఇంటి యజమాని ఇల్లును ఖాళీ చేయించారు.. గత మూడు రోజులుగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలోని బహిరంగ ప్రదేశంలో వరలక్ష్మి కుటుంబం ఆశ్రయం పొందుతున్నారు. ఈ విషయం మీడియాలో ప్రసారం కావడంతో జిల్లా శిశు సంరక్షణ అధికారి సఖి పోలీస్ అధికారులు మండల పరిషత్ కార్యాలయ ఆవరణకు చేరుకున్నారు. వరలక్ష్మి మానసతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. మానస కొడుకు కూతురు కు వసతితో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎదుట హాజరు పరిచి తగు చర్యలు తీసుకుంటామని డిసిపిఓ కవిత తెలిపారు. మానస కుటుంబ పరిస్థితిని తమ దృష్టికి తీసుకువచ్చిన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో బాలలకు సంబంధించిన ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని పరిశీలించి పరిష్కరిస్తామన్నారు.

## భవిత కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవం

వేములవాడ టౌన్,ప్రభాతవార్త



వేములవాడ భవిత కేంద్రంలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఉపాధ్యాయురాలు జయలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాజారత్నం భవిత కేంద్ర చిన్నారులతో కలసి కేక్ కట్ చేసి, చిన్నారులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది రాంప్రసాద్, మంగ, కనకయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



రుద్రంగి ప్రభాత వార్త:

రుద్రంగి మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడంపలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్‌రాజు మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొనిపాఠశాలల్లో చిల్డ్రన్స్ డే, స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకుంటామన్నారు. బాల్యం నుండే కష్టపడి చదివితే పెద్దయ్యాకా ఉన్నత శిఖరాలకుఎదుగుతారని విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేష్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్ రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలు హక్కులు.. బాధ్యతలపై అవగాహన కలిగి ఉండాలి

మంథని ప్రభాతవార్త:

విద్యార్థులలో హక్కులు బాధ్యతల నిర్వహణపై మంథని ఇంచార్జ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ నల్లాల వెంకట సచిన్ రెడ్డి వివరించారు. మండల న్యాయసేవ అధికార సంస్థ మంథని ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు తో పాటు బాలల దినోత్సవాన్నీ పురస్కరించుకొని ఆయన మాట్లాడారు. విద్యార్థి విద్యార్థినిలకు బాలల హక్కులు బాధ్యతలు చట్టాల పై అవగాహన కల్పించారు. ఆర్టికల్ 21 ఏ, ఆర్టికల్ 45 ప్రకారం 18 సం లోపు విద్యార్థి విద్యార్థినీ లకు ఉచిత నిర్బంధ విద్య అమలులో ఉన్నాయని వీటిని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. బాల కార్మిక నిర్మూలన, విద్యార్థిని విద్యార్థుల పట్ల వేదింపులకు గురి చేస్తే పాక్స్ చట్టం క్రింద కఠిన శిక్షలు అమలవుతాయన్నారు. విద్యార్థులు పౌష్టికాహారం పొందే హక్కు కూడా ఉందని వీటిని వినియోగించుకోనీ ఉత్తమ పౌరులుగా ఎదగాలని కోరారు .బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవిఎన్ హరిబాబు మాట్లాడుతూ చట్టాల



పట్ల అవగాహన కలిగి ఉండాలన్నరు. బార్ అసోసియేషన్ ఉప అధ్యక్షులు కె రగోత్తం రెడ్డీ మాట్లాడుతూ జవహరాల్ నెహ్రూ దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ చట్టాల పట్ల విద్యార్థి విద్యార్థినిలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఏస్. సుమలత, ఏ జి పి బి. ఆంజనేయులు, న్యాయవాదులు కె. సదన్ కుమార్, శశిభూషణ్ కాచే, లోక్ అదాలత్ సభ్యులు కనుకుంట్ల స్వామి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రెండు వారాల్లో ధరఖాస్తుదారునికి పూర్తి సమాచారం ఇవ్వండి

**జిల్లా సహకార అధికారిణికి రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాలు**

మంథని ప్రభాతవార్త:

మంథని సింగిల్ విండో కు సంబంధించిన ఆదాయ, వ్యయాల వివరాలతో పాటు ధరఖాస్తుదారుడు మాజీ సింగిల్ విండో డైరెక్టర్ ఇనుముల సత్యనారాయణ సమాచార హక్కు చట్టం కింద కోరిన పూర్తి వివరాలను రెండు వారాల్లో ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాలు శుక్రవారం జారీ చేసింది.మంథని సింగిల్ విండో కు సంబంధించిన 2020 ఏప్రిల్ 1 నుండి సొసైటీ నిర్వహించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలు, వార్షిక నివేదికలు, ఆదాయ వ్యయాల వివరాలు, సుతిలి, వరి కల్లాల ఏర్పాటు ఖర్చులు, వాటర్, ఎలక్ట్రిక్ సామాగ్రీ కొనుగోలు, సొసైటీ ఆడిట్ నివేదికలు, విచారణల నివేదికలు, వచ్చిన ఫిర్యాదు లపై తీసుకున్న చర్యల నివేదికలు వంటి వివరాలు కోరుతూ పెద్దపల్లి జిల్లా సహకార అధికారికి ఏప్రిల్ 1,2023న సత్యనారాయణ దరఖాస్తు చేయగా పిఐఓ స్పందించనందున తిరిగి జూన్ 16, 2023 రోజున అప్పీలేట్ అధికారి జిల్లా సహకార అధికారికి అప్పీల్ చేసినట్లు దరఖాస్తుదారుడు తెలిపారు.అయినను సమాచారం ఇవ్వని జిల్లా సహకార శాఖ అధికారులపై తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో అప్పీల్ చేయగా నోటీసులు జారీ చేసి,రాష్ట్ర సమాచార కమిషన్ కార్యాలయంలో విచారణ చేసి రాష్ట్ర సమాచార కమిషనర్ ఎం.వైష్ణవి రెండు వారాల్లో పూర్తి సమాచారం ఇవ్వాలని జిల్లా సహకార శాఖ అధికారులను ఆదేశించారు. కాగా ఈ విచారణలో దరఖాస్తుదారుడు, న్యాయవాది ఇనుముల సత్యనారాయణ, పెద్దపల్లి జిల్లా సహకార అధికారిణి సి.శ్రీమాల కార్యాలయం పిఐ ఓ అహ్మద్ అలీ మంథని సింగిల్ విండో సిఇఓ ఆర్టీఐ ఏ పిఐఓ,మామిడాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# 19న జాబ్ మేళా

## జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

జిల్లాలోని నిరుద్యోగ యువకులకు కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో ఉద్యోగాలు కల్పించేందుకు ఈ నెల 19న బుధవారం రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి ఎం.రాజశేఖర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కృషి విజ్ఞాన్ ఫెర్టిలైజర్స్ కంపెనీలో మొత్తం 67 ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయని, సేల్స్ ఎగ్జిక్యూటివ్ 60, ఫీల్డ్ డెవలప్మెంట్ ఆఫీసర్స్ 4, హెచ్ఆర్ 2, ఆఫీస్ బాయ్ 1 పోస్టులు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు నవంబర్ 19న ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో తమ పేర్లు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9908674056, 8985336947, 8121262441 ఫోన్ నెంబర్ లో సంప్రదించాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ ఆ ప్రకటనలో తెలిపారు.

# అరెస్టయిన ఆజాద్, అశోక్‌ల్ని వెంటనే కోర్టులో హాజరుపర్చాలి

## పౌరహక్కుల సంఘం

గోదావరిఖని ,ప్రభాతవార్త:

ములుగు జిల్లా పస్రా వద్ద మూడు రోజుల క్రితం అరెస్టయిన భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యేపార్టీ (మావోయిస్టు) కార్యదర్శి కొయ్యడ సాంబయ్య అలియాస్ ఆజాద్, గోదావరిఖని చెందిన సికాసా నిర్వాహకుడు అశోక్‌లను ఇప్పటికీ కోర్టుకు హాజరుపరచకపోవడాన్ని పౌర హక్కుల సంఘం శుక్రవారం తీవ్రంగా ఖండించింది. పోలీసులు అదుపులోకి తీసుకున్నప్పటి నుంచి ఈ ఇద్దరూ బయటకు రాకుండా నిర్బంధం కొనసాగుతుండటంపై ఆందోళన వ్యక్తమైంది.వారిని కోర్టులో హాజరు చేయకుండా చిత్రహింసలకు గురిచేసే అవకాశం ఉందని సంఘం సమాచారం. "వారి ప్రాణాలకు ముప్పు ఉన్నందున, వెంటనే కోర్టు ముందు ప్రవేశపెట్టాలని, న్యాయ ప్రక్రియకు లోబడి చట్టపరంగా చర్యలు తీసుకోవాలని" రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది.ఈ నేపథ్యంలో రాష్ట్ర పౌరహక్కుల సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, కార్యదర్శి ఎన్ నారాయణరావు మీడియాకు ప్రకటన విడుదల చేశారు.వేణు తక్షణమే స్పందించాల్సిందిగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. "ప్రజాస్వామ్యంలో ఇలా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం సహించలేం," అని వారు వ్యాఖ్యానించారు.

# ఈ నెల 25 నుంచి మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభ

మత్స్య సహకార సంఘాల

సమాఖ్య జిల్లా చెర్మన్ కొలిపాక నర్సయ్య

పెద్దపల్లి, ప్రభాతవార్త:



మత్స్యవృత్తి రక్షణ ఉపాధి, సామాజిక భద్రత సాధనకై ఈ నెల 25న కరీంనగర్‌లో మత్స్యకారుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం జరుగనుందని మత్స్య సహకార సంఘాల సమాఖ్య జిల్లా చైర్మన్ కొలిపాక నర్సయ్య తెలిపారు. శుక్రవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరించారు. మత్స్య వృత్తి రక్షణ మత్స్యకారుల సంక్షేమం సామాజిక భద్రతకై వచ్చే బడ్జెట్లో రూ.5000 కోట్లు కేటాయించాలని వేలాది మంది మత్స్యకారులతో గీత భవన్ చౌరస్తా నుండి రెవెన్యూ గార్డెన్ వరకు మత్స్యకారుల మహా ప్రదర్శన, బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. పెద్దపల్లి జిల్లా నుండి పెద్ద సంఖ్యలో మత్స్యకారులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు దగ్గుల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బొల్లారం రమేష్, మత్స్య కార్మిక సహకార సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు కొలిపాక నర్సయ్య, డైరెక్టర్ బోయిరి శ్రీకాంత్, నాయకులు లక్ష్మణ్, సౌతకారి రవీందర్, గుమ్ముల నర్సయ్య, ఏంపల్లి ప్రవీణ్ తదితరులున్నారు.

# ఓసిపి 1ను సందర్శించిన సింగరేణి డెరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1ను శుక్రవారం సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్వి.సూర్య నారాయణ సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుంచి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను జిఎం నరేంద్ర సుధాకర రావు డెరెక్టర్‌కి వివరించారు. అనంతరం ఎస్ఎంఎస్ ప్లాంట్ సందర్శించి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వైవి.శేఖర్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, మేనేజర్ పాపయ్య తదితరులున్నారు.

# మంథని వార్త

# కాకతీయ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం

మంథని రూరల్ ప్రభాతవార్త:





మంథని పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో భారత మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన పురస్కరించుకొని పాఠశాలలో చిల్డ్రన్స్ డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని 10వ తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి విద్యా బోధన చేశారు. పాఠశాలలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని అలరించాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ పిల్లల పట్ల నెహ్రూ చూపించిన ప్రేమ ఆప్యాయతల కారణంగా ఆయనను చాచా నెహ్రూ అని పిలుస్తారని అన్నారు. పిల్లల మనసత్వాన్ని గౌరవించడం వారిలో సృజనాత్మకతను మేధస్సును ప్రోత్సహించి వారు సురక్షితమైన మంచి వాతావరణంలో చదువుకోవడానికి పిల్లల్ని ప్రోత్సహించాలని ప్రదీప్ రెడ్డి అన్నారు.ఉత్తమ విద్యాబోధన చేసిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి బహుకరణ చేశారు.అలగే మంథని కి చెందిన నిఖిల్ డిజిటల్ మార్కెటింగ్ రంగంలో ఆయన చేస్తున్న కృషి గాను పాఠశాల యాజమాన్యం అభినందించి మెమంటాను బహుకరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ రవి కిరణ్ రెడ్డి,శ్రావణ్ రెడ్డి ,స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సింగిల్విండో చైర్మన్

మంథని రూరల్ ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంథని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, రైతులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. మండలంలోని సూరయ్యపల్లి,కాకర్లపల్లి, అక్కేపల్లి, పుట్టపాక,నగరంపల్లి, మహబూబ్ పల్లి,లక్కెపూర్, గుమ్నూర్,గాజులపల్లి కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్లు ఆకుల రాజబాపు,కొత్త శ్రీనివాస్, దాసరి లక్ష్మి, దేవళ్ళ విజయకుమార్, మేదరవేన ఓదెలు, మాజీ ఎంపీపీ కొండ శంకర్, ఏఎంసీ మాజీ చైర్మన్ ఆకుల కిరణ్, యూత్ అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, నాయకులు భీముని వెంకటస్వామి, అరెల్లి కిరణ్, వరుణ్, మెండే రాజయ్య,రేపాక శ్రీనివాస్, మంథని రాకేష్,కృష్ణ వంశీ,రామక్క,ఆర్ల వెంకన్న, తన్నీరు లక్ష్మణ్, అయిలి శ్రీనివాస్,పోరెడ్డి తిరుపతి రెడ్డి,రేపాక లక్ష్మణ్,కన్నూరి సుదర్శన్, పెయ్యాల రమేష్, పెయ్యాల గట్టయ్య,మబ్బు శంకర్, చాట్లపల్లి సంతోష్, హుస్సేన్ బీ,ఎడ్ల శ్రీనివాస్,ఆకుల సురేష్,చాట్లపల్లి రాజయ్య, గద్దల రాజయ్య, శ్రీనివాస్, బూడిద రాజయ్య,నాయకులు, కార్యకర్తలు,రైతులు పాల్గొన్నారు.



# మధుమేహం వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ధర్మపురి, ప్రభాతవార్త

మధుమేహం వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వ్యాధి నియంత్రణకు పలు జాగ్రత్తలు తీసుకోవాలని జగిత్యాల కు చెందిన ప్రముఖ సీనియర్ వైద్యులు భీమనాతిని శంకర్,పట్నాల చక్రధర్ లు అన్నారు.ధర్మపురి పట్టణంలోని ఎస్ హెచ్ గార్డెన్ లో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం మధుమేహంపై అవగాహన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధుమేహం వ్యాధి గుండెపోటు మూత్రపిండాల వ్యాధి దృష్టి నష్టం తదితర అనారోగ్య సమస్యలకు దారితీస్తుందని వివరించారు. రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడానికి ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడంతోపాటు క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచించారు.దురలవాట్లకు దూరంగా ఉండాలని,తరచుగా వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ



కార్యక్రమంలో డిప్యూటీ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్, జగిత్యాల కు చెందిన వైద్యులు ఆకుతోట శ్రీనివాస్ రెడ్డి, గూడూరి హేమంత్ వాసల శ్రీధర్,స్థానిక వైద్యులు పాము శ్రీనివాస్,ఇందారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం బస్తాలపై రేడియం స్టిక్కర్లు

### పోలీసులకు హాట్సాఫ్ చెపుతున్న వాహనదారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :




ధాన్యం బస్తాల పై రేడియం స్టిక్కర్లు వేసి ప్రమాదాల నివారణకు కొత్త ఆలోచన చేశారు గొల్లపల్లి పోలీసులు. రైతులు రోడ్లపై దాన్యం ఆరబోస్తుండడంతో ప్రమాదాలు చోటు చేసుకున్న ఘటనలు చాలా ఉన్నాయి ప్రమాదాల నివారణకు ధాన్యం బస్తాలపై రేడియం స్టిక్కర్లు వేయాలని గొల్లపల్లి ఎస్సై కృష్ణ సాగర్ రెడ్డి ఆద్వర్యంలో మండలంలోని తిరుమలాపూర్ గ్రామంలో ధాన్యం రోడ్డుపై ఆరబోయడం వల్ల జరుగుతున్న ప్రమాదాల గూర్చి రైతులకు అవగాహన కల్పించారు.రాత్రి సమయంలో ధాన్యం కుప్పలు గమ నించకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలు నివారించడానికి దాన్యం ఆరబోసిన స్థలంలో రేడియం స్టిక్కర్లు వేయాలని రైతులకు ,నంచర్ల ఫాక్స్ సిబ్బందికి ఎస్సై సూచించారు. దీంతో ప్యాక్ సిబ్బంది తిరుమలాపూర్ ధాన్యం కొనుగోలు కేంద్రం లో రోడ్డుపై ఆరబోసిన ధాన్యానికి ఇరువైపులా దాన్యం బస్తాలకు గో స్లో,నెమ్మదిగా వెళ్ళండి అంటూ రేడియం స్టిక్కర్లు వేశారు. రోడ్లపై దాన్యం ఆరబోసిన చోట రేడియం స్టిక్కర్లు వేయడం వల్ల ప్రమాదాల నివారణకు రైతులు సహకరించిన వారవుతారని ఎస్సై అన్నారు. పోలీసులను,ఫ్యాక్స్ సిబ్బందిని వాహనదారులు అభినందిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు

ధర్మపురి,ప్రభాతవార్త



హైదరాబాదులోని జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు ఉండడంతో స్థానిక కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. సాయంత్రం వేళలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు నంది విగ్రహం వద్దకు చేరుకొని బాణసంచా పేల్చి, సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంగనబట్ల దినేష్, జక్కు రవీందర్,వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్, అప్పం తిరుపతి, స్తంభంకాడి గణేష్, గుడ్ల రవి,గాజు సాగర్, ఆశెట్టి శ్రీను, ఒజ్జల లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ పారదర్శకత దిశగా సహకార సంఘాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా సహకార సంఘాలు సంపూర్ణ పారదర్శకత దిశ గా అభివృద్ధి చేస్తున్నామని జిల్లా సహకార అధికారి సి హెచ్ . మనోజ్ కుమార్ పేర్కొన్నారు. 72వ అఖిల భారత సహకార వారోత్సవాలను ఆయన శుక్రవారం రోజున గొల్లపల్లి ప్రాధమిక వ్యవసాయ సహకార సంఘంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూదేశంలో సహకార సంఘాల ను పూర్తిగా కంప్యూటరైజ్ చేసిన తొలి రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. భవిష్యత్ లో సహకార రంగాన్ని పూర్తి స్థాయి పారదర్శకత రంగం దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు. జగిత్యాల జిల్లాలో ప్రస్తుతమున్నా 51 పీ.ఏ.సీ.ఎస్ లకు అదనంగా కొత్త సంఘాల ఏర్పాటుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ ఆర్గనైజేషన్ ల కింద జిల్లాలో 16 సహకార సంఘాలను అభివృద్ధి చేస్తున్నట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో గొల్లపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ భీమ సంతోష్, సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్లు నాగ సంకీర్త్, మహేష్, శ్రీనివాస్, ఫాక్స్ సిబ్బంది వావిలాల పవన్,రామ్ సుధాకర్ రావు, మధుకర్, పవన్, శైలజ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణుల సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే కూటమి అఖండ విజయం సాధించడంతో మండలంలోని వెనుగుమట్ల గ్రామంలో బిజెపి శ్రేణులు టపాసులు పేల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు ఏలేటి లింగారెడ్డి మాట్లాడుతూ ప్రతివర్గానికి న్యాయం చేసే దిశగా బీహార్లో ఎన్డీయే పాలన సాగుతుందన్నారు. దేశంలో మోదీ హవా ఎలా ఉందో బీహార్ అసెంబ్లీ ఫలితాలతో మరోసారి నిరూపితమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్లాల శైలేందర్ రెడ్డి, మార్త లవన్, ఒడ్నాల రాజేశం,గాజేంగి శ్రీనివాస్, మహేందర్, నక్క నరేష్, రాజు గౌడ్, అనంత రెడ్డి, మల్లారెడ్డి, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ లో గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితాలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో గొల్లపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్మన్ భీమ సంతోష్ మాట్లాడుతూ ఈ గెలుపు ప్రజా పాలన ప్రభుత్వంపై ప్రజలు ఉంచిన నమ్మకానికి నిదర్శనం అని ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి పథకాలు ఈ విజయానికి కారణం అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు రెవెళ్ళ సత్యనారాయణ గౌడ్, చిర్ర గంగాధర్,ఈర్నాల రాజేశ్వరరావు, రెవెళ్ళ లింగయ్య, ఎంపిటిసిలు దాసరి తిరుపతి గౌడ్,మార్కెట్ డైరెక్టర్ లు కట్ట లక్ష్మణ్ రావు, అత్తెన శివయ్య, కొక్కుల జలందర్,మండల యూత్ అధ్యక్షులు పురంశెట్టి గౌతం,బిసి సెల్ అధ్యక్షులు



కాశ గంగాధర్, నాయకులు కాసారపు ప్రవీణ్ గౌడ్,తడగొండ విజయ్, తాడురి సత్యనారాయణ,గురిజల బుచ్చిరెడ్డి, ఆకుల సుమన్ గౌడ్,బొలిశెట్టి నరేష్,నల్ల విక్రమ్ రెడ్డి,ఓర్సు విజయ్,చెవులమద్ది గంగాధర్ ,నేరెళ్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు




## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేయాలి

### అదనపు కలెక్టర్ రాజా గౌడు

పెగడపల్లి, ప్రభాతవార్త:



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను సరిత గతిన పూర్తి చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడు పేర్కొన్నారు. పెగడపల్లి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి అయ్యే చూడాలని అధికారులను ఆదేశించారు. మోడల్ స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అవసరమైన మోలిక సదుపాయాల కల్పన మరియు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. భోజనశాలను తనిఖీ చేసి నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. ప్రేమ్ సాగర్ , మండల పంచాయతీ అధికారి శశి కుమార్ రెడ్డి , మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ ఏఈ జ్యోతి పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, స్థానిక కాంగ్రెస్ నాయకులు ఓరుగల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల రుణాలపై దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఇంటర్వ్యూలు

పెగడపల్లి, ప్రభాతవార్త:



దివ్యాంగుల రుణాలకు దరఖాస్తు చేస్తున్న అభ్యర్థులకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. 2526 ఆర్థిక సంవత్సరానికి గాను దివ్యాంగుల లోన్స్ రెండు యూనిట్ లకు దరఖాస్తు చేసుకున్న12మంది అభ్యర్థులకు మండల స్థాయి కమిటీ ఇంటర్వ్యూలు నిర్వహించరు. దరఖాస్తు చేసుకున్న12 మంది అభ్యర్థులకు గాను 11 మంది మోఖిక పరీక్షకు హాజరయ్యారని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ ఐసిడిఎస్ మల్యాల ప్రాజెక్టు సిడిపిఓ వీరలక్ష్మి , సభ్యు లుగా ఐకెపి ఎపిఎమ్ ఎ. రవి వర్మ,మండల పరిషత్ అభివృద్ధి అది. కారి ఇ. ప్రేమ్ సాగర్ ఇంటర్వ్యూలు నిర్వహించారు.

## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయ సాధించడంతో శుక్రవారం మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు సంబరాలు జరుపుకున్నారు. పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వద్దకు ర్యాలీగా వెళ్లి టపాసులు పేల్చారు.ఈ సందర్భంగా నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బడి బయట పిల్లలను అంగన్వాడీ కేంద్రాలలో చేర్పించాలి

◆పోషకాహారంతో కూడిన ఆహారంతోనే తల్లి పిల్లలు ఆరోగ్యం

◆ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

◆గంభీరావుపేట లో అంగన్వాడీ కేంద్రం ప్రారంభం

గంభీరావుపేట, ప్రభాతవార్త:



బడి బయట పిల్లలను అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు. పోషకాహారంతో కూడిన ఆహారంతోనే తల్లి పిల్లలు ఆరోగ్యవంతంగా ఉంటారని సూచించారు. శుక్రవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగెలగూడెంలో రూ. 14 లక్షల నిధులతో నిర్మించిన అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి తో కలిసి ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. అంగన్వాడి కేంద్రాలలో చదివే విద్యార్థులకు కుట్టించిన యూనిఫాంలు పోషకాహారం చిన్నారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి చిన్నారిని సమీప అంగన్వాడీ కేంద్రాల్లో చేర్పించి, కేంద్రాలలో అందించే కోడి గుడ్లు, బాలామృతం, అన్నం ఇతర పోషకాహారాన్ని వారికి తినిపించాలని సూచించారు. పిల్లలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువు, ఆటల్లో రాణిస్తారని వివరించారు. పిల్లలు బడి బయట ఉండవద్దని, రోజూ అంగన్వాడీ కేంద్రాలకు రావాలని కోరారు. ప్రతి దినం చేతులు శుభ్రం చేసుకొని తినాలన్నారు. పోషకాహార లోపం ఉన్న పిల్లలను గుర్తించి, అంగన్వాడిలో మూడు నెలలపాటు పోషకాహారం ఇవ్వాలని ఆదేశించారు. గర్భిణులు, బాలింతలు మునగ ఆకు, నువ్వులు, ఇతర కూరగాయలు, కోడి గుడ్లు, పాలు ఆహారంలో భాగం చేసుకుని తిన్నట్లయితే మందులు వాడే అవసరం ఉండదని స్పష్టం చేశారు. ప్రతి ఇంట్లో మహిళలు పోషకాహారం తీసుకోవాలని, వారు ఆరోగ్యంగా ఉంటే కుటుంబం అంతా బాగుంటుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీరాజం, తహసిల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీవో రాజేందర్, సిడిపిఒ ఉమారాణి, అంగన్వాడీ సూపర్వైజర్లు రేణుక, వనిత, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హమీద్, బీసీ సంఘ నాయకులు పర్శ హనుమాన్ల తోపాటు వివిధ శాఖల సిబ్బంది అంగన్వాడి టీచర్లు ఆయాలు చిన్నారులు పాల్గొన్నారు.ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలగంభీరావుపేట మండల కేంద్రంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ధాన్యం నిల్వలు పరిశీలించి, రైతులతో మాట్లాడారు. ఇప్పటిదాకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రైస్ మిల్లులకు తరలించారో అధికారులతో ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లక్ష్మీ రాజం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ర్యాగింగ్ అనేది నేరం

పాల్గొన్న వారిపై కఠిన చర్యలు తప్పవు

సీపీ అంబర్ కిషోర్

మెడికల్ కళాశాలలో అవగాహన శిబిరం



గోదావరిఖని ,ప్రభాతవార్త:



విద్యార్థుల భద్రత, క్రమశిక్షణ కాపాడడంలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జోన్ గోదావరిఖని సింగరేణి వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం శుక్రవారం జరిగింది. పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు గోదావరిఖని వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, పెద్దపల్లి జోన్ షీ టీమ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ర్యాగింగ్ వల్ల కలిగే చట్టపరమైన పరిణామాలు, శిక్షలు, ర్యాగింగ్ బాధితులకు అందుబాటులో ఉన్న సేవల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏసీపీ రమేష్ మాట్లాడుతూ సీనియర్ విద్యార్థులు జూనియర్‌లను ప్రోత్సహించి, సహాయం చేయాలని, బాధ పెట్టరాదని సూచించారు. కళాశాలలో క్రమశిక్షణ, పరస్పర గౌరవం ఉండాలని, నిర్భయ వాతావరణం నెలకొల్పేలా అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.సీపీ అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ ర్యాగింగ్ ఏ రూపంలోనైనా నేరమేనని హెచ్చరించారు. అలాంటి చర్యలకు పాల్పడితే కేసులు నమోదు చేసి జైలుశిక్ష, కళాశాల నుండి సస్పెన్షన్ లేదా తొలగింపు తప్పవని స్పష్టం చేశారు. “మీ తల్లితండ్రులు పెట్టుకున్న ఆశలు, మీరు ఎంచుకున్న లక్ష్యాలు నాశనం కాకుండా జాగ్రత్త పడాలి” అని విద్యార్థులకు సూచించారు. ఎవరైనా ర్యాగింగ్‌కి గురయితే భయపడకుండా వెంటనే పోలీసులకు లేదా యాంటీ ర్యాగింగ్ కమిటీకి సమాచారం ఇవ్వాలని అన్నారు.వైద్య వృత్తి దైవసమానమైనదని, “వైద్యో నారాయణ హరి” అనే సూక్తి ఆ భావాన్ని ప్రతిబింబిస్తుందని సీపీ ఝా తెలిపారు. గంజాయి వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడకూడదని, అలాంటి వాటికి ఆకర్షితులు కాకుండా తమ బంగారు భవిష్యత్తు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. క్యాంపస్‌లో సీసీ కెమెరా నిఘా కొనసాగుతుందని, ప్రత్యేక పోలీసు పట్రోలింగ్ నిర్వహిస్తున్నామని తెలిపారు.డ్రగ్స్ దుర్వినియోగం, గంజాయి వినియోగం, నిల్వ, రవాణా, విక్రయంలో పాల్గొనే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సైబర్ నేరాల పెరుగుదల నేపథ్యంలో తెలియని లింకులు, సందేశాలు క్లిక్ చేయకూడదని, అనుమానాస్పద వెబ్‌సైట్లను వాడరాదని సూచించారు. సైబర్ నేరాలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం 1930 హెల్ప్‌లైన్ సంప్రదించవచ్చని పేర్కొన్నారు.వి ఈ కార్యక్రమంలో ఏసీపీ ఎం.రమేష్, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ నాగేంద్రగౌడ్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ నరేందర్, ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి, ఎస్ఐ లావణ్య, షీ టీమ్ సభ్యులు, పోలీసు సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు సుమారు 500మంది పాల్గొన్నారు.

# వివాదాస్పద భూమి చుట్టూ రాజకీయం

138 సర్వే నెంబర్ 20 స్థలం పై అందరి దృష్టి

నివేదిక తయారు చేసిన అదనపు కలెక్టర్ రాజా గౌడ్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల నడి ఒడ్డున ఉన్న భూమి రోజు రోజు కు వివాదాస్పదంగా మారుతుంది. జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో గల 138వ సర్వే నెంబర్ 20 గుంటల స్థలాన్ని గతంలోని కొనుగోలు చేశామని నిర్వాహ కులు పేర్కొనగా మున్సిపల్ అధికారులు మాత్రం 20 గుంటల భూమి ప్రజా ల అవసర నిమిత్తం లీజుకు 1952లో కిరోసిన్ డీజిల్ పెట్రోల్ అమ్ముకోవడానికి ఇచ్చామని పేర్కొంటున్నారు.కాగా 20 గుంటల స్థలం వివాదాస్పదం కావడంతో జిల్లా ప్రజల ప్రతి ఒక్కరు దృష్టి పడడంతో కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని జిల్లా అదనపు కలెక్టర్ రాజా గౌడ్ ఆర్డిఓ మధుసూదన్ అర్బన్ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్లతో కమిటీ వేయడంతోపాటు పూర్తిస్థాయిలో నివేదిక అందజేయాల నీ ఆదేశించారు. సంబంధిత కమిటీ అధికారులు ఆ 20 గుంటల వివాదాస్పద భూమిని సర్వే చేసిన నివేదికను బుధవారం కలెక్టర్కు అందజేసినట్లు సమాచారం. నివేదికలో 20 గుంటల భూమి విషయమై ఎలాంటి సమాచారం ఉన్నదో జిల్లా ప్రజలు ఆసక్తిగా ఎదిరి చూస్తున్నారు .అంతేకాకుండా 70 సంవత్సరాల నుండి భూమిని అనుభవిస్తూ కాంప్లెక్స్ రూమ్లో కడుతూ లక్షలలో అద్దె పొందడం ఎంతవరకు సమంజసం అని అంటు న్నారుఈ సమ



యంలోనే ప్రభుత్వ స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలని బిజెపి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి మున్సిపల్ కమిషనర్ స్పందనకు వినతిపత్రం అందజేశారు. అంతేకాకుండా కలెక్టర్ వేసిన కమిటీ రాజా గౌడ్ ఆర్డీవో అర్బన్ తాసిల్దార్ మున్సిపల్ కమిషనర్లు ఈ ఉన్నారు. కాగా వేరు ఈ స్థలాన్ని కొలిపించడం తోపాటు ప్రతి ఫైలు క్షుణ్ణంగా పరిశీలించి కలెక్టర్కు అందజేశారు. కలెక్టర్ సంబంధిత ఫైలు పరిశీలించి భూ సంబంధించిన విషయాన్ని తెలుపనున్నారు. ఇట్టి వివాదాస్పద భూమి విషయమే రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి వడ్లూరు లక్ష్మణ్ కుమార్ అడగగా ప్రభుత్వ నిబంధనల ప్రకారం విచారణ కొనసాగుతుందని నివేదిక రాగానే పరిశీలించడం జరుగుతుందని ప్రభుత్వ సంబంధించిన భూములు అన్యక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు అధికారులపై ఎంతగానో ఉన్నదని పేర్కొన్నారు నివేదిక ఫైలు రాగానే ఈ 20 గుంటల సంబంధించిన భూ విషయం తెలుపుతానని పేర్కొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలి

❖ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ❖జీజీహెచ్ సిరిసిల్లపై సమీక్ష సమావేశం

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ (జీజీహెచ్)పై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శుక్రవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందుగా ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ రోజూ ఓపీ, అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. టీజీఎంఎస్ఐడీసీ ఆధ్వర్యంలో ఆయా అభివృద్ధి పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గైనకాలజిస్ట్ పోస్టులను భర్తీ చేయాలని సూచించారు. రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. సభ్యత్వ నమోదు పెంచాలని, వైద్యులు, సిబ్బంది, ఆయా శాఖల అధికారులతో నమోదు చేయాలని సూచించారు.ఈ సమీక్షలో జీ జీ హెచ్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజేశ్వరి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ చికోటి సంతోష్ కుమార్, డీఎంహెచ్ఓ డాక్టర్ రజిత, డీసీ హెచ్ ఎస్ డాక్టర్ పెంచలయ్య, వైద్యులు ఆవాస్ గౌరీ, ఎం లక్ష్మీ నారాయణ, సుగుణ ప్రసాద్, ఐఎంఏ ప్రెసిడెంట్ శోభారాణి, ఆర్ ఎం ఓ డాక్టర్ కపిల్ సాయి, లయన్స్ క్లబ్ బాధ్యులు నాగుల సంతోష్, రెడ్ క్రాస్ బాధ్యులు వేణు, టీజీఎంఎస్ఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతికి తావు లేకుండా ప్రజా సేవే గెలిచింది

▶పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

▶కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుతో పెద్దపల్లిలో సంబురాలు

పెద్దపల్లి, ప్రభాతవార్త:



జూబ్లీహిల్స్ ఎన్నికల్లో సానుభూతికి తావు లేకుండా ప్రజాసేవ గెలుపొందిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు అన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ కుమార్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల పెద్దపల్లిలో కాంగ్రెస్ శ్రేణులు సంబురాలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పెద్దపల్లిలోని జెండా చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులతో, మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి టపాసులు కాల్చి, మిఠాయిలు పంచారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించడం ఆనందదాయకమని అన్నారు. ఈ నెల 11వ తేదీన జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసిన జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. నవీన్ యాదవ్ గెలుపుతో కాంగ్రెస్ పార్టీకి మరింత జోష్ పెరిగిందని, ఈ దెబ్బతో బిఆర్ఎస్ పార్టీ పని ఖేల్ ఖతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సీనియర్ న్యాయవాది ఉప్పు రాజు, కలవేన మహేందర్, మాజీ కౌన్సిలర్స్ భూత గడ్డ సంపత్, శ్రీకాంత్, మందల సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులున్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**జగిత్యాల పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాలలో నవంబర్ 14 చాచా నెహ్రూ జయంతి సందర్భంగా ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు విద్యార్థుల చే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆలోచింపజేశాయి ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సచిన్ మాట్లాడుతూ విద్యతో పాటు సృజనాత్మక నైపుణ్యాన్ని వెలికి తీసి వారిని బావి భారత పౌరులుగా తీర్చిదిద్దరమే శ్రీ చైతన్య టెక్నో కర్క్యులం పాఠశాల ల లక్ష్యం అని అన్నారు . ఈ కార్యక్రమంలో ఏజీఎం రాజు, కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సచిన్, వైస్ ప్రిన్సిపల్ సారిక, డీన్ నిరోష, మరియు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## బీహార్ రాష్ట్రంలో బిజెపి విజయం పట్ల బిజెపి నేతల సంబరాలు..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

భారతదేశం నలుమూలాల బీహార్ రాష్ట్రంలో జరిగిన శాసనసభ సాధారణ ఎన్నికలలో 243 స్థానాలకు గాను, 207 స్థానాలలో బిజెపి, ఎన్‌డిఏ కూటమి విజయం సాధించడం పట్ల జమ్మికుంట పట్టణంలో జమ్మికుంట పట్టణ బిజెపి అధ్యక్షులు కొలకాని రాజు, హుజురాబాద్‌లో పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజుల ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్, అంబేద్కర్ చౌక్ వద్ద టపాసులు కాల్చి మిఠాయిలు పంపిణీ చేసారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొలకాని రాజు, బిజెపి నాయకులు మాట్లాడుతూ బీహార్ రాష్ట్ర ప్రజలను దేశ ప్రజలను రాహుల్ గాంధీ దొంగ ఓట్లు తప్పుడు ఈవిఎంలు అంటూ ఆరోపణలు చేయడంతో బీహార్ ప్రజలు రాహుల్ గాంధీ, కాంగ్రెస్‌పార్టీని ఓటుతో తిరస్కరించడం చెంప పెట్టు అని బిజెపి నేతలు ఎద్దేవ చేసారు. ఇప్పటికైన ప్రధాన, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ప్రజాతీర్పును, ప్రజాస్వామ్యాన్ని గౌరవించాలని వారు హితవు పలికారు. ప్రజాసంక్షేమం కోసం దేశ భద్రత కోసం మోడి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ దేశాన్ని అటు శత్రు దేశాల నుండి ఇటు దేశంలోని అంతర్గత శక్తుల నుండి దేశాన్ని కాపాడుతున్నాడని, భారతదేశంతో పాటు ప్రపంచ దేశాలలో భారతదేశానికి మోది ప్రభుత్వ పాలన తీరును కొనియాడాతున్నారని రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రేపు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి పార్టీకి ప్రజలు పట్టం కడుతారని వారు అశాభావం వ్యక్తం చేసారు. దేశంలో ఉంటూ, ఇక్కడ గాలి, నీరు, ఆహారాన్ని అనుభవిస్తూ వైద్య వృత్తిలో ఉన్న కొందరు ముస్లిం వైద్యులు దేశాన్ని విచ్ఛిన్నం చేయడానికి కుట్రలు పొందడం వారి కుటిల జీవితానికి నిదర్శనమని ఇప్పటికైన అలాంటి పద్ధతులు మానుకోకపోతే మోది ప్రభుత్వం కూకటి వేళ్ళతో పీకి మిమ్మల్ని పారదొలుతుందని బిజెపి నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, జీడి మల్లేష్, శీలం శ్రీనివాస్, కోరే రవీందర్, పల్లపు రవి, రాజ్‌కుమార్, రాజేష్‌ఠాకూర్, గణేష్, తూడి రవీచందర్‌రెడ్డి, మోతే స్వామి, ఇటుకల స్వరూప, శివన్న, రాము, ప్రశాంత్‌లతో పాటు పలువురు బిజెపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలి

### -- సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:

వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) పత్తి కొనుగోలు చేయాలని, సిసిఐ నిబంధనలు సడలించి పత్తి కొనుగోలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సిపిఎం పార్టీ ప్రతినిధి బృందం జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో పత్తి కొనుగోళ్ల తీరును పరిశీలించింది. అనంతరం వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ ఈ వ్యవసాయ సీజన్ లో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల మూలంగా పత్తి పంట పొలాల్లో వర్షం నీరు నిల్వ ఉండి మొక్కలు వేర్లు చచ్చు పడి, ఆకులు రాలి, కాయలు నల్లబారి పంట దిగుబడి మూడవ వంతుకి పడిపోయిందన్నారు. అరకొరగా రైతు చేతికి వచ్చిన పత్తి కూడా సిసిఐ కఠిన నిబంధనలు పెట్టి కొనుగోలు చేయడం లేదని అన్నారు. జమ్మికుంటలో నాలుగు సిసిఐ జిన్నింగ్ మిల్లుల వద్ద కొనుగోలు కేంద్రాలు



ప్రారంభం చేసి ఇరవై రోజులు దాటినా 300 క్వింటాళ్ల లోపు మాత్రమే కొనుగోలు చేశారన్నారు. జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ లో ప్రతి రోజు 8 నుంచి 12వేల క్వింటాళ్ల పత్తి ప్రైవేటు ట్రేడర్స్ కొనుగోలు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ తీసుకు వచ్చి, కఠిన నిబంధనలు విధించి పత్తి రైతులను గోస పెడుతున్నారని అన్నారు. కిసాన్ కపాస్ రిజిస్ట్రేషన్ లో అనేక టెక్నికల్ సమస్యలు తలెత్తి అగచాట్లు పడుతున్నారన్నారు. కిసాన్ కపాస్ యాప్ రిజిస్ట్రేషన్ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తేమశాతం నిబంధనలు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఎకరాకు ఏడు క్వింటాళ్ల కొనుగోలు నిబంధన తొలగించి గతంలో లాగా 12 క్వింటాళ్లు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. నాణ్యత ప్రమాణాలు సడలించి కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర క్వింటాలకు రూ. 8110 పత్తి రైతులకు అందించాలని కోరారు. మిల్లుల్లో ట్రేడర్స్ పత్తిని దిగుమతి చేస్తే క్వింటాల్ కు 25 రూపాయలు హమాలి చార్జీ రైతు దగ్గర వసూలు చేయడం శోచనీయమన్నారు. ప్రతి బండికి 30 నుండి 50 కిలోలు తారం కట్ చేస్తున్నారని, వెంటనే ఆపే విధంగా కఠిన చర్యలు తీసుకోవాలని మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్నకి, మార్కెట్ సెక్రటరి రాజా లకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇద్దరు బిజెపి మంత్రులు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి పత్తి రైతులపై పెట్టిన ఆంక్షలు, సడలించే విధంగా ఒత్తిడి తేవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు మండల కార్యదర్శి శీలం అశోక్, జిల్లా కమిటి కొప్పుల శంకర్, మండల కమిటి సభ్యులు జక్కుల రమేష్ యాదవ్, వడ్లూరి కిషోర్, కన్నం సదానందం, దండిగారి సతీష్, వీణవంక మండల కార్యదర్శి పిల్లి రవి యాదవ్, రైతు సంఘం నాయకులు బాసిర సంపత్ రావు, కాగిత లింగారెడ్డి, సిపిఎం పార్టీ నాయకులు సిరికొండ పోచయ్య, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో డయాబెటిస్ డే.. జెండా ఊపి 2కె రన్ ప్రారంభించిన డాక్టర్ రాజేశ్వరయ్య..

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలో శుక్రవారం ప్రపంచ డయాబెటిస్ (షుగర్ వ్యాధి) దినోత్సవం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని ఐఎంఏ (ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వరల్డ్ డయాబెటిస్ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ సీనియర్ వైద్యులు డాక్టర్ ముక్క రాజేశ్వరయ్య జెండా ఊపి ప్రారంభించారు. మోత్కులగూడెం అంబేద్కర్ చౌరస్తా నుండి స్థానిక గాంధీచౌక్ మీదుగా ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాల వరకు ప్రజల్లో చైతన్యం కల్పిస్తూ వాకర్స్, వైద్యులు స్వచ్ఛంద సంస్థల నిర్వాహకుల ఆధ్వర్యంలో వందలాది మందితో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు, మానవహక్కుల సంఘం రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎం తిరుపతయ్య మాట్లాడుతూ షుగర్ వ్యాధి వచ్చిన వారు ఆహార నియంత్రణతో పాటు నడక, వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని అప్పుడే షుగర్ కంట్రోల్‌కు వస్తుందని ఆయన అన్నారు. భవిష్యత్తులో ఈ వ్యాధి బారిన పడకుండా ఉండాలంటే డాక్టర్ల సూచన మేరకు ఆహారాన్ని తీసుకోవాలని ఇప్పటికే ప్రపంచంలోనే అత్యధిక శాతం షుగర్ వ్యాధి గ్రస్తులు ఇండియాలోనే ఎక్కువగా ఉన్నారని తిరుపతయ్య ఆవేదన వ్యక్తం చేసారు. మహిళ డాక్టర్లు మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు మధుమేహం రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఈ వ్యాధి ద్వారా శరీరంలో ఇతర బాగాలపై దుష్ప్రభావం చూపుతాయని ముఖ్యంగా మహిళలు షుగర్ వ్యాధి రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వీలైనంత వరకు వ్యాయామం చేయాలని వారు సూచించారు. కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యమధుమేహ శిబిరాన్ని డాక్టర్లు సందర్శించి వందలాది మంది ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు నిత్యం చెక్కర, స్వీట్లు, సాఫ్ట్ డ్రింక్స్ త్రాగడం తగ్గించాలని, ఎక్కువ కూరగాయలు, ఆకుకూరలు సంపూర్ణ ధాన్యాలు తీసుకోవాలని డాక్టర్లు వివరించారు. రాత్రి భోజనం తేలిక చేయాలని వెల్లడించారు. రోజుకు 30నిమిషాలు నడవడం, తేలికపాటి వ్యాయామం చేయడం మంచిదన్నారు. పొగత్రాగడం, మద్యత్రాగడం పూర్తిగా మానేయాలని, ప్రతి వ్యక్తి ఒత్తిడిని తగ్గించుకోవాలని, యోగ, ధ్యానం, సరద కార్యకలాపాలు చేయాలని వైద్యులు సూచించారు. సరిపడ నిద్ర 6-8 గంటలు పడుకోవాలని రెగ్యూలర్ హెల్త్ చెకప్ చేసుకోవాలని డాక్టర్ వెల్లడించారు. రక్తంలో చెక్కర స్థాయిలను ఎఫ్‌బిఎస్, పిపిబిఎస్, హెచ్‌బిఎ1సిలను నియమితంగా పరిశీలించుకోవాలని, కంటి, మూత్రపిండాలు, పాదాల ఆరోగ్యం కూడా పరిరక్షించుకోవాలని వైద్యుల సూచనల మేరకు మందులు వాడాలని డాక్టర్లు ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కనవేన తిరుపతి, అంకం సుధాకర్, డాక్టర్ రాము, డాక్టర్ వాణి, డాక్టర్ రాణి, డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ పచ్చిక శ్రీకాంత్ రెడ్డి, డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, డాక్టర్ కాంసెట్టి కిషోర్, డాక్టర్ పద్మజ, డాక్టర్ లావణ్య, జమ్మికుంట మాజీ సర్పంచ్ పొనగంటి మల్లయ్య, సామల ప్రతాప్‌రెడ్డి, ఎదులాపూరం అశోక్‌లతో పాటు పలువురు వైద్యులు, పట్టణ ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

### -- జిల్లా విద్యాశాఖ అధికారి సిఎంఓ సందర్శన

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలం ఉప్పల్ బాలుర ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులచే స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా అన్ని సబ్జెక్టులు బోధించారు. అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశములో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖాధికారి సిఎంఒ, ఐఈడి కో ఆర్డినేటర్ బి. సుదర్శన్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశం ఏర్పాటు కారణం, ప్రాముఖ్యతను వివరించి విద్యార్థులను విద్యావిషయక కార్యక్రమాల్లో పాల్గొనేట్లు తల్లిదండ్రులు తోడ్పాటు అందించాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నిర్వహణ లో భాగంగా ప్రతి రోజు స్నాక్స్ అందిస్తున్నట్లు ప్రధానోపాధ్యాయురాలు ఎం. నిర్మల తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజేందర్, రఘుపతి, సదాశివ రెడ్డి, మాధవి, ఉమారాణి, కళావతి, ప్రకాష్ బాబు, మహేందర్ లతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు. అదే విధంగా కమలాపూర్ మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో వివిధ వేషధారణతో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిఎస్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సువర్ణ, ప్రభావతి, ఏడబ్ల్యూటి పద్మ, ఆయా అమృత, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.




## విద్యార్థులకు చట్టాలపై అవగాహన ఉండాలి

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని హుజురాబాద్ సీనియర్ సివిల్ జడ్జి పిబి కిరణ్ కుమార్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేరళ హైస్కూల్ లో బాలల దినోత్సవ వేడుకలకు ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టేలా విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా అత్యవసర పరిస్థితుల్లో ఇవి ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విన్సెంట్ జార్జ్, డైరెక్టర్లు గౌతమ్ రెడ్డి, సంపత్, ఉపాధ్యాయులు రాజు, సంపత్, పీటర్, వాణిశ్రీ, సరిత, రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



## మధుమేహ దినోత్సవ అవగాహన ర్యాలీ

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు, ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజురాబాద్ పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, సిబ్బంది ర్యాలీ




నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పలు నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ షుగర్ వ్యాధి ప్రతి ముగ్గురిలో ఇద్దరికి సోకుతుందని, ఆహారపు అలవాట్లు సక్రమంగా లేకపోవడం వల్ల ఇది సంక్రమిస్తుందని అన్నారు. షుగర్ వ్యాధి సోకిన వారు మితా ఆహారం తీసుకోవాలని, శారీరక వ్యాయామం అవసరమని అన్నారు. వైద్యుల సలహా, సూచనలను తప్పనిసరిగా పాటించి వ్యాధిని అదుపులో పెట్టుకోవాలన్నారు. షుగర్ వ్యాధి అదుపులో పెట్టుకోకుంటే కిడ్నీ, కంటిచూపు, ఇతర ఇబ్బందులు వస్తాయని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా మందులు ఇస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కెంసారపు సమ్మయ్య, డాక్టర్ జరీనా, హెచ్ఈఓ విజయేందర్ రెడ్డి, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ లో బిజెపి విజయం పట్ల నేతల సంబరాలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:

బీహార్ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం పట్ల శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి



నాయకులు సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా టపాకాయలు కాల్చారు. అనంతరం వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశంలో మంచి పాలన జరుగుతుందని ప్రజలు విశ్వాశించారని అన్నారు. బీహార్ ప్రజలు ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని అన్నారు. మరో 10 సంవత్సరాలు ఎన్డీఏ కూటమి దేశంలో అధికారం ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్ని అసత్యాలు ప్రచారం చేసిన బీహార్ ప్రజలు నమ్మలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, నాయకులు తూర్పాటి రాజు, రాముల కుమార్, రావుల వేణు, నల్ల సుమన్, శశి, ప్రభాకర్, రాజు, వాసు, మధు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలుపు పై కాంగ్రెస్ నేతల సంబరాలు

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యములో శుక్రవారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ గెలిచినందున కాంగ్రెస్ నేతలు టపాసులు కాల్చి సంబరాలు పంచుకొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రఘుపాల్ రెడ్డి, మాజీ అధ్యక్షుడు సాహెబ్ హుస్సేన్ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలే ఉప ఎన్నికల్లో విజయం సాధించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ కు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు కొమ్మిడి రాకేష్ రెడ్డి, మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య, ఎల్లారెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లు శ్రీపతి రెడ్డి, రషీద్, ధర్మకర్త మధుకర్ రెడ్డి, కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా సోషల్ మీడియా కో కోర్డినేటర్ బొంగోని ప్రశాంత్, నేతలు గంటి రవీందర్, ఒరెం శ్రీనివాస్, అనిల్ రెడ్డి, గెల్లు కొమురయ్య, గట్టయ్య, సంపత్, జగదీశ్వర రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో కాంగ్రెస్ వర్గ విభేదాలు

## -- వర్గ విభేదాలతో ఉద్రిక్తత

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీలో వర్గ విభేదాలు తారాస్థాయికి చేరాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో పార్టీలోని రెండు వర్గాల మధ్య ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ ఇరు వర్గాలు విజేత సంబరాల ఫ్లెక్సీలోహుజురాబాద్ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఫోటో లేదని, కేవలం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఫోటోనే ఉందని బస్టాండ్ వద్ద ఇరువర్గాల మధ్య



వాగ్వాదం, తీవ్రమైన విభేదాలు ఏర్పడ్డాయి. బల్మూరు వెంకట్ జిందాబాద్ అంటూ ఓ వర్గం... ప్రణవ్ జిందాబాద్ అంటూ మరో వర్గం... అంటూ నినాదాలు చేశారు. ఒకరిపై ఒకరు బస్టాండ్ కేంద్రంలోకి దూసుకెళ్లి పోటాపోటీ నినాదాలు చేస్తూ ఘర్షణకు దిగాయి. ఈ నేపథ్యంలో రెండు వర్గాలకు చెందిన నేతలు ఒకరిపై ఒకరు నెట్టుకుని తీవ్ర స్థాయికి ఉద్రిక్తత పెరిగింది. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు, సిఐ హరికృష్ణ, ఎస్ఐ మధు ఇరువర్గాలను అదుపులోకి తీసుకుని, పరిస్థితిని శాంతియుతంగా నియంత్రించారు. ఘటనా స్థలంలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పరిస్థితిని సమీక్షించిన పోలీసు అధికారులు ఇరువర్గాల నేతలను పిలిపించి వారికి సర్దుబాటు చర్యలు చేపట్టారు. ఇదే సందర్భంగా పార్టీలోని వర్గ విభేదాలను పరిష్కరించాలని పార్టీ నేతలు ఆందోళన వ్యక్తం చేశారు. కాగా కమలాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీలో నెలకొన్న ఉద్రిక్తతలు పార్టీకి చెడు ప్రచారాన్ని తెచ్చిపెట్టాయి. పార్టీలోని వర్గ విభేదాలు పరిష్కరించకపోతే, భవిష్యత్తులో పార్టీకి ఎదురుచూస్తున్న సవాళ్లను ఎదుర్కోవడం కష్టమని, పార్టీ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## అభివృద్ధి సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

### 50 పడకల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ 70 కళ్యాణ లక్ష్మి, 35 సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి..

మానకొండూర్, ప్రభాతవార్త :

అభివృద్ధి సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మానకొండూరు మండల కేంద్రంలో ఎమ్మెల్యే కవ్వంపల్లి పర్యటించారు. జిల్లాపరిషత్ (బాలుర )పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని భారత తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రు జన్మదిన సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ రకాల ఆటల పోటీలు తిలకించి విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్ల పంపిణీ తోపాటు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం జుబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24 వేల పైచిలుకు ఓట్ల ఆదిక్యంతో గెలుపొందడంతో పల్లె



మీద చౌరస్తాలో నిర్వహించిన విజయోత్సవ సంబరాలలో ఎమ్మెల్యే పాల్గొని పార్టీ నాయకులు,కార్యకర్తలతో పాటు నృత్యం చేసి ఉత్సాహపరిచారు. పల్లె మీద చౌరస్తా నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు డీజేతో ర్యాలీగా వెళ్లి రూ.17 కోట్ల 50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న 50 పడకల సామాజిక ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ చేసారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 70మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి ఌ. షాది ముబారక్, 35 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మిగిల్చినప్పటికి రాష్ట్రంలో సంక్షేమాన్ని ఆపడం లేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి,ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులైన జుబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టడం జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అసత్య ప్రచారాలు చేసిన జుబ్లీహిల్స్ ప్రజలు నమ్మకుండా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మి ఓటు వేయడం జరిగిందన్నారు, ఈ ఎన్నికలు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చెంప పెట్టులాంటివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. వెంకట రమణ, ఉప వైద్యఆరోగ్యశాఖ అధికారి డా. రాజగోపాల్, టీజీఎమ్మెస్ ఐడీసీ ఈ ఈ విశ్వప్రసాద్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. సల్మాన్, ఎంపీడీవో వి.వరలక్ష్మి ఌ.నాయిబ్ తహసీల్దార్ సమ్మయ్య, ఏఎంసి చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, తాళ్ల పెళ్లి సంపత్ గౌడ్, దూలం దేవేంద్ర, నాయకులు ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రెమిడీ శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, జీడీ శ్యామ్ సుందర్, వరహాల చారి, కొండ్ర సురేష్, గుజ్జ ప్రభాకర్, బోళ్ల మురలీధర్, ప్రేమ్ కుమార్,మల్లేశం గౌడ్, ముక్కెర సతీష్, నరేష్, ఇర్ఫాన్, సహదేవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయంపై పార్టీశ్రేణుల సంబురాలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంపై మానకొండూర్ నియోజవకవర్గంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ వద్ద ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబురాలు జరుపురున్నారు. స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేశారు.



కేరింతలు కొడుతూ నృత్యాలు చేశారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కూడా స్టెప్పులు వేసి పార్టీ శ్రేణులను మరింత ఉత్సాహపర్చారు. ఈ సంబురాల్లో నాయకులు గోపు మల్లారెడ్డి, మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, శ్రీగిరి రంగారావు, గంకిడి లక్ష్మారెడ్డి, పులి కృష్ణ, సాదిక్, బండి మల్లేశం, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పోతుగంటి శ్రీనివాస్, ఆశిక్ పాషాతోపాటు వివిధ విభాగాల నాయకులు, కర్యకర్తలు పాల్గొన్నారు. అల్గునూర్ చౌరస్తాలో.. జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో విజయం సాధించడంపై కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అల్గునూర్ చౌరస్తా టపాసులు కాల్చి వద్ద సంబురాలు జరుపుకున్నారు. ఈ సంబరాల్లో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపర్చారు. ఆధ్వర్యంలో కార్యకర్తలు సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పాలుపంచుకున్నార లక్ష్మారెడ్డి, గొల్లెన కొమురయ్య, సాయిరి దేవయ్య, శ్రీనివాస్ గౌడ్, చెలికాని సదయ్య, మీస సత్యనారాయణ, వరహాల చారి, బుర్ర శ్రీకాంత్, ఎన్. బాపురావు, గుజ్జె ప్రభాకర్, మహేందర్, బుర్ర చంద్రాకర్ తదితరులు పాల్గొన్నారు.

# బిపిహెచ్ కి యశోదలో ఆధునిక చికిత్స

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

బిపిహెచ్ కి యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ లో ఆధునిక పద్ధతుల ద్వారా చికిత్స అందిస్తున్నట్లుప్రముఖ యూరాలజిస్ట్ డాక్టర్ అమన్ చంద్రదేశ్ పాండే తెలిపారు. శుక్రవారం కరీంనగర్ యశోద హాస్పిటల్ లో ప్రెస్ మీట్ నిర్వహించి ఆయన మాట్లాడారు. పురుషులలో వయస్సు పెరిగేకొద్ది ప్రొటెస్ట్ గ్రంథి అనే చిన్న అవయవం క్రమంగా పెద్దది అవుతుందన్నారు. దీనిని బేనైన్ ప్రోస్టాటిక్ హైపర్ ప్లేసియా(బిపిహెచ్) అని వైద్యపరంగా అంటారని వివరించారు. ఇది క్యాన్సర్ కాదు, కానీ మూత్ర విసర్జనలో ఇబ్బందులు కలిగిస్తుందన్నారు.. వయస్సుతో వచ్చే హార్మోన్ మార్పులు ముఖ్యంగా డైహైడ్రో టెస్టోస్టిరాన్ అనే హార్మోన్ ప్రభావంతో ప్రొటెస్ట్ కణాలు పెరుగుతాయన్నారు. ఈ పెరుగుదల ఎక్కువగా ఉండి మూత్ర ప్రవాహనికి అడ్డుకట్టగా మారుతుందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు మూత్రం నెమ్మదిగా రావడం, పూర్తిగా వెళ్ళలేదు అనే భావన, మూత్రం త్వరగా రావడం వంటి సమస్యలతో పేషెంట్ బాధపడతారని తెలిపారు. ఈ వ్యాధికి మందులతోపాటు సాంప్రదాయ శస్త్ర చికిత్స, లేజర్ ఎన్యూక్లియేషన్ చికిత్సలు సాధారణంగా ఉంటాయన్నారు. వీటితో పాటు కొత్త మినిమల్ ఇన్వెసిన్ పద్ధతులు, యూరోలిఫ్ట్ ప్రొటెస్ట్ లిఫ్ట్ వంటి ఆధునాతన పద్ధతుల ద్వారా ఎటువంటి ఇబ్బందులు లేకుండా శస్త్ర చికిత్స అందిస్తున్నట్లు వెల్లడించారు. ఈ పద్ధతి కేవలం ఒక్కరోజు లోనే ట్రీట్మెంట్ తీసుకొని హాస్పిటల్ నుంచి డిశార్జ్ అవ్వచ్చని అన్నారు. ఇప్పటి వరకు యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్ లో సుమారు 50 మందికి ఈ పద్ధతి ద్వారా విజయవంతంగా శస్త్ర చికిత్స అందించినట్లు పేర్కొన్నారు... ప్రైస్ మీట్ లో యశోద ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు..



# భగవతి, ఆర్విన్ ట్రీలో బాలల దినోత్సవ వేడుకలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

నవంబర్14న బాలల దినోత్సవం పురస్కరించుకొని కరీంనగర్ పట్టణంలోని భగవతి, ఆర్విన్ ట్రీ పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని ముందుగా పాఠశాల చైర్మన్ రమణ



రావు, నెహ్రూ చిత్రపటాన్ని పూలమాలలతో అలంకరించి దీప ప్రజ్వలన చేసి ప్రారంభించారు. స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా తరగతి గదులలో బోధించారు. పాఠశాల చైర్మన్ రమణారావు మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థులుగా చేసి తమ బాల్య స్మృతులను గుర్తు చేసుకున్నారని అదేవిధంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం వల్ల వారికి ఉపాధ్యాయుల పాత్ర గురించి అర్థమవుతుందని తెలియజేశారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు తన అభినందనలు తెలియజేస్తూ అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# నవీన్ యాదవ్ గెలుపు పట్ల మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి హర్షం..

**మానకొండూర్, ప్రభాతవార్త:**

హైదరాబాదులోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వల్లాల నవీన్ యాదవ్ 24,658 ఓట్ల మెజారిటీతో బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీతపై గెలుపొందడం పట్ల కాంగ్రెస్ నేత, మానకొండూర్



మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక విలేఖరులతో మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలోని తాను ఇంచార్జిగా వ్యవహరించిన సోమాజిగూడ డివిజన్ లో నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ వచ్చింద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధిని చూసి జూబ్లీహిల్స్ ఓటర్లు నవీన్ యాదవ్ కు పట్టం కట్టారన్నారు. ఆయన గెలుపుకు కృషి చేసిన ముఖ్యమంత్రి, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, జూబ్లీహిల్స్ ఓటర్లకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఆరెపల్లి మోహన్ కృతజ్ఞతలు తెలిపారు.

# పోలంపల్లి లో ఘనంగా బాలల దినోత్సవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**

తిమ్మాపూర్ మండలం పోలంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత మొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ చిత్ర పటానికి



ప్రధానోపాధ్యాయులు మేడారం కర్ణాకర్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధించారు. విద్యార్థులు చేసిన సంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏం ఈ ఓ వంగ శ్రీనివాస్, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మేడారం కరుణాకర్, ఉపాధ్యాయులు టి యాదాదేవి, కనకం సరోజాదేవి, కే సతీష్ కుమార్, బిల్లా కరుణాకర్ రెడ్డి, పిట్టల తిరుపతి, రౌతు రవికుమార్, కనకం భారతి, జూనియర్ అసిస్టెంట్ శీలం విజ్ఞాన్, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి ముఠా గుట్టు రట్టు ముగ్గురు అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

కరీంనగర్ రూరల్ మండలం గుంటూరుపల్లి , బొమ్మకల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా 250 గ్రాముల గంజాయి లభ్యమయింది. పట్టుబడిన వారిలో దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్ , గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్ , మైనర్ బాలుడు ఉన్నారు. ఆ తరువాత విచారణ చేయగా పై ముగ్గురు వ్యక్తులు చదువులు మధ్యలోనే మానివేసి జల్సాలకు అలవాటుపడి, వారి అవసరాలను తీర్చుకొనుటకు గంజాయి ని మరో వ్యక్తి నుండి కొనుకొని వచ్చి కరీంనగర్ లోని చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే క్రమములో ముగ్గురు వ్యక్తులు మరో వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కొంత అధిక లాభాలకు అమ్మినారు. మరికొంత ఈ రోజు అమ్ముటకు వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయి 260 గ్రాములు , ఒక యమహా మోటార్ సైకిల్ , కొంత నగదు , సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా నిందితులను పట్టుకోవడంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మారెడ్డి కానిస్టేబుళ్లను , మహిళా సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఎసిపి విజయకుమార్ అభినందించారు.



# కరీంనగర్ బిజెపి శ్రేణుల సంబరాలు

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ గెలుపుతో కరీంనగర్ బిజెపి శ్రేణులు సంబరాలు శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నేతలు మాజీ మేయర్ సునీల్ రావు , మాజీ డిప్యూటీ మేయర్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిలపు రమేష్ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ బీహార్ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ విజయాన్ని చేకూర్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ప్రధాని నరేంద్ర మోడీ , బీహార్ సీఎం నితీష్ కుమార్ నాయకత్వం పట్ల ప్రజలు ఎంతో విశ్వాసంతో ఉన్నారని స్పష్టమైందన్నారు. ఆ విశ్వాసమే ఈ ఎన్నికల్లో చూపెట్టి ఘన విజయాన్ని చేకూర్చారని తెలిపారు. ముఖ్యంగా కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ బీహార్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ పట్ల, బిజెపిపై చేసిన విష ప్రచారం బెడిసి కొట్టిందన్నారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నీ ఎవరు విశ్వసించలేదని, ప్రజలంతా ఎన్నికల్లో కాంగ్రెస్ ను చావు దెబ్బ కొట్టారని తెలిపారు. దేశంలో ఎన్డిఏ ప్రభంజనం మొదలై నేడు, తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు. కాంగ్రెస్ కూటమి, మహా ఘటబంధన్ రోజురోజుకు దిగజారి పోతుందన్నారు. ఆ కూటమిలో ఉన్న పార్టీలన్నీ వరుస పరాజయాలతో కొట్టుకపోయే పరిస్థితి వచ్చిందన్నారు.



## పీ.ఎం.శ్రీ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

బీర్ పూర్ ప్రభాత వార్త



జగిత్యాల జిల్లా బీర్పూర్ మండల కేంద్రంలో ని పీ.ఎం.శ్రీ ఎం.పీ.పీ.ఎస్ బీర్పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులను నిర్వహిస్తున్న నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత జూపాక సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఉదయం పేరెంట్ టీచర్స్ మీటింగ్ నిర్వహించి విద్యార్థుల హాజరు శాతం 100 శాతం పెంచడం గూర్చి మరియు నాణ్యమైన చదువు గురించి మరియు రాష్ట్రస్థాయిలో "ఉత్తమ పాఠశాల పిఎం శ్రీ అవార్డు" రావడం గురించి మధ్యాహ్న భోజనం మెనూ కిచెన్ గార్డెన్ గూర్చి విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియజేశారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఉపాధ్యాయులుగా తమ పాత్రను నిర్వహించారు , ఉపాధ్యాయులుగా తరగతి గదిలో విద్యార్థులకు సొంతగా పాఠాలు బోధించారు,అనుభవాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం జూపాక సుదర్శన్ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన అనంతరం మొట్ట మొదటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు నవంబర్ 14 విశిష్టత గూర్చి మరియు నెహ్రూ యొక్క జీవిత చరిత్ర గురించి విద్యార్థులకు అవగాహన చేశారు, అనంతరం ఉత్తమ ఉపాధ్యాయ విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులను అందజేశారు.ఇట్టి కార్యక్రమంలో అమ్మ ఆదర్శ దర్శ పాఠశాల కమిటీ చైర్మన్ సముద్రాల శ్రీలత ,ప్రధానోపాధ్యాయులు జూపాక సుదర్శన్ ,ఉపాధ్యాయులు మ్యాన రమాదేవి ,భోగ నాగరాణి, బి. స్వరూప, బి. లలిత, జి. మానిక మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఐఎఫ్బి షోరూమ్ ప్రారంభించిన మాజీ మున్సిపల్ చైర్మన్ అడ్వాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

జగిత్యాల పట్టణం కరీంనగర్ రోడ్డు ఐ ఎఫ్ బి లివింగ్ కిచెన్ లాండ్రీ షోరూం ప్రారంభోత్సవ కార్యక్రమంలో హాజరై శుభాకాంక్షలు తెలిపిన తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ అనంతరం చిల్డ్రన్స్ డే సందర్భంగా పిల్లలతో కలసి కేక్ కట్ చేసి చిల్డ్రన్స్ డే శుభాకాంక్షలు తెలిపిన జగిత్యాల మున్సిపల్ తాజా మాజీ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ బి యజమాన్యం, నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళా మెగా విజయవంతం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ఎమ్మెల్యే డాక్టర్ మాకునూరి సంజయ్ కుమార్ సహకారంతో ప్రముఖ మొబైల్ ఫోన్ విడిభాగాల తయారీ కంపెనీ ఫాక్స్ కాన్ కంపెనీ లో బ్లూ ఓషన్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్మెంట్ కంపెనీ జగిత్యాల పద్మనాయక కళ్యాణ మండపం లో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో దాదాపు 1000 మంది మహిళా నిరుద్యోగులు పాల్గొనగా దాదాపు 350 మంది ఫాక్స్ కాన్ కంపెనీ లో ఉద్యోగాలు పొందారని నిర్వాహకులు తెలిపారు. జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు సోమవారం నియామక పత్రాలు తీసుకొని విధుల్లో చేరడానికి జగిత్యాల నుండి బస్సు లను ప్రారంభిస్తారని తెలిపారు. ఉద్యోగాలు సాధించిన మహిళా నిరుద్యోగులు వారి కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఉపాధి లేక ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారికి ఈ ఉద్యోగం కొండంత అండ అని వారు అన్నారు.కంపెనీకి సెలెక్ట్ అయిన నిరోగ్యోగులతో ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ గారు చరవాని ద్వారా మాట్లాడి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫాక్స్ కాన్ ఆఫీస్ ఇంచార్జీ వీర మహేష్ కుమార్ కో ఆర్డినేటర్ సదా శివ రెడ్డి రాయికల్ మున్సిపల్ చైర్మన్ మోర హనుమండ్లు మాజీ ఏఎంసీ ఛైర్మెన్ గన్నె రాజిరెడ్డి పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి నాయకులు శ్రీనివాస్ మల్లేష్ మహేంద్ర బాబు డా.రాజీ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల సంబరాలు

ప్రభాతవార్త కోనరావుపేట



కొనరావుపేట మండల కేంద్రంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోజూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపొందిన పట్ల కాంగ్రెస్ నాయకులు విజయోత్సవ సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా పాలనకే ప్రజలు మొగ్గు చూపారని రేవంత్ రెడ్డి పరిపాలనలో ప్రజలకు సంక్షేమ ఫలాలు అందడంతో ప్రజల సుఖసంతోషాలతో ఉన్నారని, ఎన్నికల సమయంలో కేటీఆర్ హైడ్రా పేరుతో ఓటర్లను భయభ్రాంతులకు గురి చేశారని, అయినా ప్రజలు కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టారని, బిజెపి, బిఆర్ఎస్ మాటలను ప్రజలుపట్టించుకోలేదని, జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ప్రజలు నిరూపించారని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలుపొందడానికి జూబ్లీహిల్స్ ఎన్నిక శుభసూచకమఅని అన్నారు. ఈ మార్కెట్ డైరెక్టర్ లు మాందాల లింబయ్య. ప్రభాకర్ రెడ్డి సింగల్ విండో డైరెక్టర్ రమేష్ రెడ్డి మాజీ జెడ్పిటిసి గొట్టే రుక్మిణి మాజీ ఎంపీటీసీ దేవరకొండ నరసింహా చారి నాయకులు ముదాం ప్రదీప్ రాస రవీందర్ రెడ్డి ముదాం సత్యం దుర్ల నారాయణ లింబయ్య ప్రకాష్ గొట్టే శంకర్ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## మార్గదర్శిలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:




మండలంలోని కొలనూరు గ్రామంలో మార్గదర్శి విద్యానికేతన్ ప్రైవేట్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాలలో చిన్నారులు ఉపాధ్యాయ వృత్తిలో తోటి విద్యార్థులకు పాఠాలను భోదించడంపలువురిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కారస్పాండెంట్ చిరంజీవి మాట్లాడుతూ భారత మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జయంతి పురస్కరించుకొనిపాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. బాల్యం నుండే కష్టపడి చదివితేనే, ఉన్నత శిఖరాలను చేరుతారన్నారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు, పాడిన పాటలు అలరించాయి.

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల హర్షం

### తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన జూబ్లీహిల్స్ ఉప ఎలక్షన్స్ లో ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపు మొగ్గుచూపి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు జూబ్లీహిల్స్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ మహిళ ప్రచార కమిటీ ఆర్గనైజర్, జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ హర్షం వ్యక్తం చేశారు.

## గంజాయి ముఠా గుట్టు రట్టు

ముగ్గురు అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం గుంటూరుపల్లి , బొమ్మకల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా 250 గ్రాముల గంజాయి లభ్యమయింది. పట్టుబడిన వారిలో దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్ , గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్ , మైనర్ బాలుడు ఉన్నారు. ఆ తరువాత విచారణ చేయగా పై ముగ్గురు వ్యక్తులు చదువులు మధ్యలోనే మానివేసి జల్సాలకు అలవాటుపడి, వారి అవసరాలను తీర్చుకొనుటకు గంజాయి ని మరో వ్యక్తి నుండి కొనుకొని వచ్చి కరీంనగర్ లోని చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే క్రమములో ముగ్గురు వ్యక్తులు మరో వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కొంత అధిక లాభాలకు అమ్మినారు. మరికొంత ఈ రోజు అమ్ముటకు వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయి 260 గ్రాములు , ఒక యమహా మోటార్ సైకిల్ , కొంత నగదు , సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నిందితులను పట్టుకోవడంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మారెడ్డి కానిస్టేబుళ్లను , మహిళా సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఎసిపి విజయకుమార్ అభినందించారు.

## ప్రభుత్వ పాఠశాలలకు భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివి

-జిల్లా సైన్స్ అధికారి పాముల దేవభ్యారతి

ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలకు ఇన్నోవేషన్ కిట్

వేములవాడ టౌన్,పభాత వార్త



ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించడంలో భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ సేవలు వెలకట్టలేనివని రాజన్న సిరిసిల్ల జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య పేర్కొన్నారు. భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ప్రణీత్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇన్నోవేషన్ కిట్ ను జిల్లా సైన్స్ అధికారి పాముల దేవయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా దేవయ్య మాట్లాడుతూ ఇన్నోవేషన్ కిట్ విద్యార్థులలో సృజనాత్మకత తో పాటు శాస్త్ర సాంకేతిక విద్యను పెంపొందించడంలో ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తులో సాంకేతిక విద్య ఆవశ్యకత ఎంతగానో ఉందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజారత్నం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతి ఎయిర్టెల్ ఫౌండేషన్ పాఠశాల ఇంచార్జ్ ప్రవీణ్, ఉపాధ్యాయులు మల్లేశం, రవీందర్, సలాం, కోటేశ్వర్, బాలకృష్ణ, హామీద్, జ్యోతి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో మల్యాల విద్యార్థిని ప్రతిభ

చందుర్తి అక్టోబర్ 14 ప్రభాతవార్త




తెలంగాణ స్కిల్స్ అకడమిక్ ట్రైనింగ్ ( టి సాట్) తెలంగాణ స్టేట్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో టీసాట్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన రాష్ట్రస్థాయి క్విజ్ పోటీలో రాజన్న జోన్ జట్టు ప్రథమ స్థానాన్ని పొందింది. రాజన్న జోన్ జట్టుకు చందుర్తి మండలం మల్యాల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న పులి కీర్తన ప్రాతినిథ్యం వహించారు, రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొందిన విద్యార్థులకు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు మెమెంటో అందజేశారు.రాష్ట్రస్థాయి క్విజ్ పార్టీలో ప్రతిమ స్థానం పొందిన పులి కీర్తనను చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్, మల్యాల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శరత్ చంద్ర, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు పీసరి మంజుల, స్వామి వివేకానంద సేవాసమితి సభ్యులు అభినందించారు.

## టిఆర్టిఎఫ్ 80వసంతాల విద్యాసదస్సు పోస్టర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త:

డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సు పోస్టర్లను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 1944 లో స్వాతంత్ర పూర్వం నిజాం నిరంకుశ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడానికి ఏర్పడిన ఏర్పడిన సంఘమన్నారు. మొదట ఏపీటిఎఫ్ ఏర్పడిన సంఘం, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత టిఆర్టిఎఫ్ గా అవతరించిందన్నారు. నాటి నుంచి నేటి వరకు ఉద్యోగ, ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పట్ల ఉద్యమిస్తున్న సంఘం అన్నారు. అనంతరం టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ... నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కొరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఉద్యమిస్తూ 80 సంవత్సరాలు గడిచిన సందర్భంగా డిసెంబర్ 21వ తేదీన హైదరాబాద్ లో జరుగుతున్న తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 80వసంతాల అభ్యుదయోత్సవ వేడుకల విద్యాసదస్సుకు ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై తెలంగాణ రాష్ట్రం టీచర్ ఫెడరేషన్ 80 వసంతాలు రాష్ట్ర సదస్సు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## ఉత్సాహంగా ఎన్‌టిపిసి 48వ రైజింగ్ డే వేడుకలు

గోదావరిఖని, ప్రభాతవార్త:.



దేశంలోని అగ్రశ్రేణి విద్యుత్ సంస్థ ఎన్‌టిపిసి రామగుండం యూనిట్ 48వ రైజింగ్ డే వేడుకలు శుక్రవారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. రామగుండం ప్రాజెక్ట్ పరిపాలనా భవనం ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, సంఘ ప్రతినిధులు, డీఎంఎస్ సభ్యులు, సిఐఎస్ఎఫ్ సిబ్బంది, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.ప్రధాన అతిథిగా హాజరైన ఎన్‌టిపిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం !! తెలంగాణ) చంద్రన్ కుమార్ సమంత సంస్థ జెండా ఆవిష్కరించి ఎన్టిపిసి గీతం ఆలపించారు. అనంతరం విద్యుత్ ఉత్పత్తి విభాగం, మానవ వనరుల విభాగం, యూనియన్ల ప్రతినిధులు, ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘ అధ్యక్షులు, సిఐఎస్ఎఫ్ డిప్యూటీ కమాండెంట్‌లు మాట్లాడుతూ సంస్థలోని ఐక్యత, క్రమశిక్షణ, నిబద్ధతే విజయానికి ఆధారం అని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సైబర్ సెక్యూరిటీ క్విజ్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అలాగే రాష్ట్రీయ కర్మయోగి జనసేవల విస్తృత శిక్షణా కార్యక్రమంలో ముందుండి సేవలందించిన లీడ్ మరియు మాస్టర్ ట్రైనర్లను అభినందించారు.తన ప్రసంగంలో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సమంత మాట్లాడుతూ, ఉద్యోగుల కృషి, నిబద్ధత, సమిష్టి భాగస్వామ్యం వల్లే రామగుండం ప్రాజెక్ట్ విజయవంతంగా ముందుకు సాగుతోందన్నారు. సేవ, క్రమశిక్షణ, ఉన్నతత అనే సంస్థ విలువలను ఎల్లప్పుడూ కాపాడాలని ఉద్యోగులను కోరారు. ఉద్యోగుల సంక్షేమం, సమాజ అభివృద్ధిపై ఎన్‌టిపిసి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు.వోటు ఆఫ్ థ్యాంక్స్‌తో కార్యక్రమం ముగిసింది. అనంతరం అల్పాహారంతో హాజరైన వారందరూ ఆత్మీయంగా సంభాషించి వేడుకలను ముగించారు.

## ఎన్టీపీసీ బాధిత యువతకు న్యాయం చేయాలి

ఉద్యోగాలు, శిక్షణ కల్పించాలని జనసేన డిమాండ్.

నిరుద్యోగ సమస్యపై గళమెత్తిన యువజన నాయకులు

గోదావరిఖని, ప్రభాతవార్త: ...



ఎన్టీపీసీ ప్రాజెక్టులో విస్తరణలో భూములు కోల్పోయి, పునరావాస హామీలతో ఎదురుచూస్తున్న ప్రభావిత గ్రామాల యువతకు తక్షణమే ఉద్యోగావకాశాలు కల్పించాలని జనసేన పార్టీ డిమాండ్ చేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లా యువజన నాయకులు రావుల మధు శుక్రవారం ఇక్కడ మాట్లాడుతూ.. ప్రాజెక్టులు స్థానికులకు ఉపాధి కల్పించకుండా కేవలం నిరుద్యోగాన్ని పెంచడం సరికాదన్నారు.ప్రాజెక్టుల కారణంగా ఏళ్లుగా వేచి చూస్తున్న విద్యావంతులైన యువతకు ప్రాధాన్యతా హక్కుల కింద స్థానిక ఉద్యోగాలు, కాంట్రాక్టుల్లో అవకాశాలు ఇవ్వాలని కోరారు. అలాగే, వారికి సాంకేతిక కోర్సుల్లో శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలకు అర్హులుగా తీర్చిదిద్దాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగ సమస్యపై స్పష్టమైన పాలసీని ప్రకటించాలని ఎన్టీపీసీ అధికారులను ఆయన కోరారు. యువతకు న్యాయం జరిగే వరకు తాము పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని, ఉద్యమాన్ని కొనసాగిస్తామని మధు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మంథని శ్రావణ్, ఎమ్ముర్ల రంజిత్, రవీందర్ గౌడ్, గోపీకృష్ణ, మార్క అశిత్ గౌడ్, గణేష్, కుమార్, ఇతర జన సైనికులు పాల్గొన్నారు.

## స్వశక్తి మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష

సెర్ప్ కార్యకలాపాలపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని స్వశక్తి మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సెర్ప్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు బలోపేతం ఏవిధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని, ప్రతి మహిళా సంఘం ఆదాయ మార్గాలు పెంచుకునేందుకు కృషి చేయాలని అన్నారు. నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం బ్యాంకు లింకేజీ రుణాల లక్ష్యాలను పూర్తి చేయాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యం కొనుగోలు సజావుగా జరిగేలా చూడాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ట్యాబ్ లో ఎంట్రీ చేయాలని అన్నారు. బ్యాంకు లింకేజీ, స్త్రీ నిధి రుణాల రికవరి వసూలు 100!! చేయాలని, జిల్లాలో ఎన్.పి.ఏ ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరైన లబ్దిదారులకు బ్యాంకు లింకేజీ రుణాల అందించాలని, ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించేందుకు సహకరించాలని అన్నారు. స్త్రీనిధి రుణాల పంపిణీలో రాష్ట్రంలోని ప్రథమ స్థానంలో పెద్దపల్లి జిల్లా నిలిచినందుకు ఏపిఎం, డిపిఎం లను కలెక్టర్ అభినందించారు. ఈ సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి గ్రామీణ అభివృద్ధి అధికారి నరేందర్, అదనపు డిఆర్‌డిఓ రవీందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణిలో చిన్నారుల కోలాహలం

### బాలల దినోత్సవం అంబరాన్ని తాకింది

గోదావరిఖని,ప్రభాతవార్త:



స్థానిక కృష్ణవేణి విద్యాసంస్థల్లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఉల్లాసంగా నిర్వహించారు. పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని జరిగిన ఈ వేడుకలో చిన్నారుల ప్రతిభ



వెలుగులీనింది.ముఖ్య అతిథిగా విచ్చేసిన మంజుల శ్రీనివాస్ రెడ్డి ముందుగా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె కేక్ కట్ చేసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా క్విజ్, వ్యాసరచన, డ్రాయింగ్ వంటి పలు పోటీలను నిర్వహించారు. చిన్నపిల్లలు ఫ్యాషన్ షోలో పాల్గొని అలరించారు. ప్రతి కార్యక్రమంలో విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు. పాఠశాల ప్రాంగణం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలతో కళకళలాడింది.ఈ సందర్భంగా మంజుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ... నేటి బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని, మంచి సమాజాన్ని నిర్మించే బాధ్యత ఈ చిన్నారులపైనే ఉందని ఉద్ఘాటించారు. విజేతలకు ఆమె బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందాన్ని ఆమె ప్రత్యేకంగా కొనియాడారు.

## ఓసిపి 1ను సందర్శించిన సింగరేణి డైరెక్టర్

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1ను శుక్రవారం సంస్థ డైరెక్టర్ ఆపరేషన్స్ ఎల్.వి.సూర్యనారాయణ సందర్శించారు. వారు వ్యూ పాయింట్ నుంచి క్వారీలో నడుస్తున్న పనులను పరిశీలించారు. నిర్దేశించిన లక్ష్యాలను సాధించుటకు తీసుకుంటున్న భద్రతా చర్యలు, ప్రణాళికల వివరాలను జిఎం నరేంద్ర సుధాకర రావు డైరెక్టర్‌కి వివరించారు. అనంతరం ఎస్ఎంఎస్ ప్లాంట్ సందర్శించి ప్లాంట్ సామర్థ్యాన్ని పెంచడం కోసం నడుస్తున్న పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖర్ బాబు, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్ వి ఫాంటింగ్, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఉదయ్ భాస్కర్, సివిల్ డిజిఎం రాజేంద్ర కుమార్, మేనేజర్ పాపయ్య తదితరులున్నారు.

## ఘనంగా 72వ సహకార వారోత్సవాలు

ఓదెల ప్రభాతవార్త

72వ సహకార వారోత్సవాల సందర్భంగా ఓదెల మండలంలోని పొత్కపల్లి సహకార సంఘంలో పాక్స్ చైర్మన్ ఆల్ల సుమన్ రెడ్డి



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా సహకార జెండాను ఎగురవేశారు అనంతరం చైర్మన్ సుమన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న రోజుల్లో సహకార సంఘాలన్నీ అభివృద్ధి చెంది రైతులకు కుల వృత్తుల సభ్యులకు అండగా ఉండి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి సహకార సంఘాలు సహకారాన్ని అందిస్తాయని అలాగే వడ్ల కొనుగోలు విషయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేసి 48 గంటల్లోనే రైతుల అకౌంట్లో డబ్బులు జమ చేస్తున్నామని రైతులకు కావాల్సిన ఎరువులను కూడా సకాలంలో అందిస్తూ రైతుల అభ్యున్నతికి పాటుపడుతున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తాళ్లపల్లి సదయ్య డైరెక్టర్లు బొంగోని శ్రీనివాస్ గౌడ్ కొట్టి దేవేందర్ కాంతాల సమ్మిరెడ్డి గుగులోతు వర్శ నాయక్ సీతఓ అంజిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి రజనీకాంత్ బండారు శ్రీనివాస్, ప్రాక్స్ సిబ్బంది పాల్గొన్నారు

## గంజాయి ముఠా గుట్టు రట్టు ముగ్గురు అరెస్ట్

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:** కరీంనగర్ రూరల్ మండలం గుంటూరుపల్లి , బొమ్మకల్ వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు పరారయ్యేందుకు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారిని తనిఖీ చేయగా 250 గ్రాముల గంజాయి లభ్యమయింది. పట్టుబడిన వారిలో దుర్శేడ్ గ్రామానికి చెందిన నేరెళ్ల చరణ్ , గోపాల్ పూర్ గ్రామానికి చెందిన బెజ్జంకి లోకేష్ , మైనర్ బాలుడు ఉన్నారు. ఆ తరువాత విచారణ చేయగా పై ముగ్గురు వ్యక్తులు చదువులు మధ్యలోనే మానివేసి జల్సాలకు అలవాటుపడి, వారి అవసరాలను తీర్చుకొనుటకు గంజాయి ని మరో వ్యక్తి నుండి కొనుకొని వచ్చి కరీంనగర్ లోని చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇదే క్రమములో ముగ్గురు వ్యక్తులు మరో వ్యక్తి వద్ద గంజాయిని కొనుగోలు చేసి కొంత అధిక లాభాలకు అమ్మినారు. మరికొంత ఈ రోజు అమ్ముటకు వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుండి గంజాయి 260 గ్రాములు , ఒక యమహా మోటార్ సైకిల్ , కొంత నగదు , సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా నిందితులను పట్టుకోవడంలో పాల్గొన్న ఎస్ఐ లక్ష్మారెడ్డి కానిస్టేబుళ్లను , మహిళా సిబ్బందిని కరీంనగర్ రూరల్ ఏసిపి విజయకుమార్ అభినందించారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్

వరంగల్/రాయపర్తి నవంబర్ 14 ప్రభాతవార్త



వర్ధన్నపేట మండల కేంద్రంలోని మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదా శుక్రవారం ప్రారంభించారు. రాయపర్తి మండల కేంద్రంలో ఐకెపి, పిఎసిఎస్, పెరికేడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహించే ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని. పర్వతగిరి మండలంలోని అన్నారం గ్రామంలో, రావూరు గ్రామాల్లో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించి సమర్థ నిర్వహణకు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రావూరు కొనుగోలు కేంద్రం అనుకూలంగా లేనట్టు గమనించిన కలెక్టర్ వెంటనే ఈ కేంద్రాన్ని వేరే ప్రదేశంలోకి మార్చాలని ఆదేశించారు. ధాన్యం తడవకుండా టార్పాలిన్లు అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చేయాలని నిర్వాహకులకు ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులను వద్ద నుండి కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని వెంటనే రైస్ మిల్లులకు తరలించాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ట్యాబ్ లో నమోదు చేసి వెంటనే లారీల ద్వారా మిల్లులకి తరలించాలని సూచించారు. తేమా శాతం చెక్ చేయాలని, ప్రతిరోజు సంబంధిత అధికారులు, మండల అధికారులు కేంద్రాలను పర్యవేక్షి ంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో, ఇంచార్జ్ డిఆర్డిఓ రామిరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అనురాధ, సివిల్ సప్లై డిఎం సంధ్యారాణి, జిల్లా హార్టికల్చర్ అధికారి శ్రీనివాసరావు కేంద్రాల నిర్వహకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పద్ధతులు పాటిస్తే అధిక లాభాలు

### కెవికె శాస్త్రవేత్త డాక్టర్ బిందు మాధవి

వరంగల్ సిటి నవంబర్14 ప్రభాతవార్త

కృషి విజ్ఞాన కేంద్రం మామునూరులో అధిక సాంద్రత పత్తి సాగు పై క్షేత్ర స్థాయి దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. బిందు మాధురి మాట్లాడుతూ అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు చేస్తే కూలీల ఖర్చు తగ్గడంతో పాటు పంటకాలం కూడా తగ్గి, ఎక్కువ దిగుబడి సాధించవచ్చని తెలిపారు. రైతులు ఈ ఆధునిక పద్ధతిని అవలంబించాలని సూచించారు. సేద్య శాస్త్ర విభాగం శాస్త్రవేత్త డా. చ. సౌమ్య, డాక్టర్ రాజు మాట్లాడుతూ ఈ పద్ధతిలో అనుసరించాల్సిన యాజమాన్య పద్ధతులు వరంగల్, హన్మకొండ జిల్లాల్లో 625 ఎకరాల్లో అధిక సాంద్రత పత్తి సాగు జరుగుతోందని వివరించారు. అధిక సాంద్రతలో పత్తి సాగు చేయడం వలన గులాబీ రంగు పురుగు(పింక్ బోల్వార్మ్)నివారణకు సమగ్ర సస్యరక్షణ పద్ధతులు పాటించడం రైతులకు ఎంతో ముఖ్యమని సూచించారు. అనంతరం రైతులు అడిగిన ప్రశ్నలకు శాస్త్రవేత్తలు తగిన శాస్త్రీయ సలహాలు మరియు సమాధానాలు అందించారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డా. అరుణ జ్యోతి, డా. సాయికిరణ్, డా. గణేష్ యంగ్ ప్రొఫెషనల్స్ హర్ష రెడ్డి, సాయి రాశి విత్తన సంస్థ టెరిటరీ మేనేజర్ రాజిరెడ్డి, ఏషియన్ అగ్రిటెక్ సేల్స్ ఆఫీసర్ సాయి రైతులు పాల్గొన్నారు.



## బాలలు ఉన్నత స్థాయి ఎదగడానికి కృషి చేయాలి

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్

వరంగల్ సిటీ నవంబర్ 14 ప్రభాతవార్త



పరిశీలక గృహంలో ఉన్న ప్రతీ బాలుడు ఉన్నత స్థాయికి చేరుకోవడానికి కావాల్సిన అన్ని సానుకూల మార్గదర్శకాలను అందుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, కార్యదర్శి యం.సాయి కుమార్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆటోనగర్ లోని బాలుర పరిశీలక గృహములో నిర్వహించిన కార్యక్రమంలో యం.సాయి కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని నెహ్రూ చిత్ర పటానికి పూలమాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా చిన్నారులతో కేక్ కట్ చేపించి అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడుకున్న జీవనాన్ని కొనసాగించాలని తెలిపారు. మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించి తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలని సూచించారు. బాలలకు ఆరోగ్యకరమైన జీవనశైలి, మంచి విద్య, మరియు సురక్షి తమైన వాతావరణం అందించే బాధ్యత నిర్వాహకులు తీసుకోవాలని అన్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైననూ బాలురు ఎవరైననూ న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చునని తెలియజేశారు. ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, హోమ్ సూపరింటెండెంట్ రమణమూర్తి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా

## మృతుని కుటుంబానికి మాజీ సర్పంచ్ చేయూత



ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామానికి చెందిన యువకుడు కొమ్మురాజుల తిరుపతి రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించగా కుటుంబానికి మాజీ సర్పంచ్ జితేందర్ గౌడ్ శుక్రవారం బాసటగా నిలిచారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ సహాయం క్రింద 5 వేలు నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గన్నేరం నర్సయ్య, ఎద్దు కుమార్, రేగుల బిక్షపతి, ల్యాగల బాగయ్య, పసుల బాలరాజ్, అంతగిరి రాజు, కొడిముంజ రవీందర్, ల్యాగల సంపత్, స్వామి, పయ్యావుల రామకృష్ణ పాల్గొన్నారు.

## ఉప ఎన్నిక గెలుపుతో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడముతో నాయకులు శుక్రవారం సంబరాలు చేసుకున్నారు. మండలకేంద్రములో బస్ స్టాండ్ ఆవరణలో టపాసులు పేల్చి, స్వీట్లు పంపిణి చేశారు. ఉపఎన్నిక గెలుపుతో బి ఆర్ ఎస్ పార్టీకి హైదరాబాద్ లో గుబులు పుట్టుకుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, మాజీ ఎంపిపిలు రమణారెడ్డి, ఐలయ్య, నాయకులు, వెంకట్, సంజీవ్, ఆనందరెడ్డి, మహేందర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి, విజయ్, హన్మంత రెడ్డి, రమేష్, రాజు, పుష్పలత, జ్యోతి, రామస్వామి, సుజాత పాల్గొన్నారు.

## కొత్తపల్లి లో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:




గంభీరావుపేట మండలం కొత్తపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కార్యాలయంలో శుక్రవారం 72వ అఖిలభారత సహకార వారోత్సవాలు నిర్వహించారు. వారోత్సవాలు పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ భూపతి సురేందర్, సిఓ రాజయ్య, శ్రీనివాస్ రెడ్డి సంఘ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ

అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

ఎన్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ మాక్ డ్రిల్

సిరిసిల్ల మానేరు తీరంలో అవగాహన సదస్సు

సిరిసిల్ల టౌన్ , ప్రభాతవార్త :



అవగాహనతోనే వరదలు, నీటి ముంపు నుంచి రక్షణ పొందవచ్చని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పేర్కొన్నారు. కమ్యూనిటీ అవేర్ నెస్ లో భాగంగా భారత ప్రభుత్వం, హోమ్ శాఖ ఆదేశాల మేరకు ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ ఆద్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని మానేరు తీరంలో మాక్ డ్రిల్ నిర్వహించగా, ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ హాజరయ్యారు. అనంతరం అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మాట్లాడుతూ ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఆపద సమయంలో ఎంతో మేలు చేస్తాయని తెలిపారు. అవగాహన పొందిన వారు తమ కుటుంబ సభ్యులు, సమీప ప్రజలకు వివరించాలని పిలుపుఇచ్చారు. చాలా చక్కగా మాక్ డ్రిల్ చేసిన ఎన్డీఆర్ఎఫ్ బెటాలియన్, సిరిసిల్ల అగ్నిమాపక శాఖ అధికారులు, సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకటేశ్వర్లు, ఎన్డీఆర్ఎఫ్ కమాండెంట్ గౌతం, జిల్లా అగ్ని మాపకశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, డీఏఓ అఫ్జల్ బేగం, సీపీఓ శ్రీనివాసాచారి, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, అధికారులు, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ స్టూడెంట్స్, మత్స్యకారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

గంభీరావుపేట, ప్రభాతవార్త:

జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం పురస్కరించుకొని బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం గంభీరావుపేట మండలంలో ఘనంగా జరిగాయి. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. నేటి బాలలే రేపటి పౌరులుగా పలు పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై వివిధ పాఠ్యాంశాలను బోధించారు. వివిధ పాఠశాలల్లో నిర్వహించిన బాలల దినోత్సవం లో ఆయా పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఉత్తమ పాఠ్యాంశాలు బోధించిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.



## అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో నవీన్ యాదవ్ గెలుపు సంబరాలు

మల్లాపూర్ ప్రభాత వార్త

మల్లాపూర్ మండల కేంద్రంలో ని భారత్ మాత విగ్రహం వద్ద జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో నవీన్ యాదవ్ గెలుపొందడంతో అఖిల భారత యాదవ మహాసభ మల్లాపూర్ మండల అధ్యక్షుడు సంగ గంగరాజం ఆధ్వర్యంలో మండల యాదవ సోదరులు బనసంచాలు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకున్నరు

## రేగుంటలో నిరాహార దీక్ష శిబిరాన్ని సందర్శించిన మల్లాపూర్ స్వర్ణకారులు

మల్లాపూర్,ప్రభాతవార్త:



రేగుంట గ్రామంలో గత మూడు రోజుల నుంచి నిరాహార దీక్ష చేస్తున్న స్వర్ణకార మహిళ ఇనుగుర్తి సరితను ఈరోజు మల్లాపూర్ స్వర్ణకారులు దీక్ష శిబిరాన్ని సందర్శించి స్వర్ణకారుల తరపున మద్దతు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎగ్యారపు శ్రీనివాస్ జిల్లా సంయుక్త కార్యదర్శి తిప్పర్తి కిషన్, స్వర్ణకార సంఘం మల్లాపూర్ అధ్యక్షులు బెజ్జరపు గంగాధర్, సింహరాజు మునిస్వామి, తుమ్మనపల్లి శ్రీనివాస్, తిప్పర్తి నరసయ్య, తిప్పర్తి సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నెహ్రూ జయంతి వేడుకలు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జిల్లాకిసాన్ సెల్ అధ్యక్షులు ఎలాల జలపతి రెడ్డి మాట్లాడుతూ గురువుగారు జయంతి వేడుకలు పురస్కరించుకుని భారతదేశం మొట్ట మొదటి ప్రధాని ప్రధానిగా దేశ అభివృద్ధిలో రంగంలో విద్య, వైద్యం ప్రాజెక్టు చాలా సంక్షేమ పథకాలను భారత ప్రజలకు అందించడం జరిగింది అలాంటి మహనీయుని జన్మదిన వేడుకల్లో పాల్గొనడం లో ఎంతో ఆనందంగా ఉంది ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి, నల్ల రాజన్న ఎక్స్ ఎంపీపీ ఈట్టెడి నారాయణరెడ్డి, సిరిపురం రవీందర్, బందారి రమేష్, మాట్ల సోమయ్య ఎర్ర భూమయ్య నుతుపల్లి రాజాము, పెరుమాల రాజేందర్ గౌడ్ బద్దం సుధాకర్ పంజరం మల్లేశం ఇసపెల్లి రాఘవులు పుండ్ర లక్ష్మారెడ్డి గోపిడి రాజశేఖర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నవీన్ యాదవ్ గెలుపు పట్ల కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

మెట్ పల్లి, ప్రభాతవార్త:

హైదరాబాద్ జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీ తో గెలుపొందటం పట్ల మెటుపల్లి లో కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు.. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడం పట్ల టపాసులు పేల్చి,మిఠాయిలు పంపిణీ చేసి సంబరాలు జరిపామని కాంగ్రెస్ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లింగం,తిప్పిరెడ్డి అంజిరెడ్డి,మాజీ కౌన్సిలర్లు యమ రాజయ్య, ఎండి షాకీర్, కొమిరెడ్డి లింగారెడ్డి, పూదరి నర్సాగౌడ్ , సేవాదళ్ జిల్లా అధ్యక్షులు నాయిని సురేష్, యూత్ కాంగ్రెస్ పట్టణ,మండల అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్, పుల్లూరి వెంకటేష్,కాంగ్రెస్ నాయకులు మీసేవ నరేష్,బుర్ర మహేందర్,కంబ సురేష్, రాజగోపాల్ జాకీర్,షకీల్,బర్ల సురేష్,బొడ్ల ఆనంద్,కంభ నాగరాజ్,బాలరాజ్,తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా బాలల దినోత్సవం వేడుకలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :

కోరుట్ల పట్టణంలోని కేరళ హై స్కూల్ లో భారత తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన, పాఠశాల 28వ వార్షికోత్సవ సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల అరెస్పాండెంట్ ఎంఏ భారీ మాట్లాడుతూ మన భారతదేశ మొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ జన్మదిన సందర్భంగా మన దేశమంతా బాలల దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామన్నారు. పిల్లలందరూ రాబోయే తరానికి కాబోయే భావి భారత నిర్మాతలుగా మారాలని సందేశం ఇచ్చారు. విద్యార్థులకు పలు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్య క్రమాలు ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సెలీనా భారీ, చైర్మన్ హాది, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. నవజ్యోతి




పాఠశాలలో..... పట్టణంలోని నవజ్యోతి పాఠశాల లో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నవజ్యోతి పాఠశాల లో ఘనంగా వేడుకలు జరుపుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ సునీత కుమారన్ తెలిపారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అనంతరం విద్యార్థులు చేపట్టిన నృత్యాలు అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక వ్యవసాయ రుణ శిబిరం

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, మెట్పల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో కోరుట్ల మండలంలోని యూసుఫ్‌నగర్ గ్రామంలో ప్రత్యేక వ్యవసాయ రుణ శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో రైతులకు అవసరమైన పలు రకాల రుణాలను తక్కువ వడ్డీ రేటుతో అందించే కార్యక్రమాన్ని బ్యాంకు అధికారులు చేపట్టారు. బ్రాంచ్ మేనేజర్ మహేందర్ మాట్లాడుతూ శిబిరంలో ముఖ్యంగా ఎస్‌హెచ్‌జి రుణాలు, వ్యవసాయ బంగారు రుణాలు, పంట రుణాలు, కోళ్ల, పాల ఉత్పత్తి, హార్వెస్టర్ రుణాలు మంజూరు చేయబడతాయని బ్రాంచ్ అధికారులు తెలిపారు.రైతు సోదరులు ఈ అవకాశాన్ని సద్వి నియోగం చేసుకుని తాము సాగు చేస్తున్న పంటలు, పశుపోషణ, ద్వారక పరిశ్రమలు అభివృద్ధి చేసుకునేందుకు ఈ శిబిరంలో అన్ని రకాల వ్యవసాయ రుణాలు పంట రుణాలు పౌల్ట్రీ పరిశ్రమ కోసం రుణాలు గ్రామీణ గిడ్డంగులు విత్తన ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలు రుణాలు రైస్ మిల్లులు కోల్డ్ స్టోరేజ్ రుణాలు అన్ని ప్రభుత్వ ప్రయోజిత పథకాలు వాటి గురించి అవగాహన స్వీకృతి కల్పించబడుతుందన్నారు. అర్హత కలిగిన లబ్దిదారులు ఈ అవకాశన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ మహేందర్, బ్యాంకు స్టాఫ్, గ్రామ మాజీ సర్పంచ్ తుక్కారం గౌడ్, లింబాద్రి, సురేష్,మారుతి గ్రామ వ్యవసాయదారులు పాల్గొన్నారు..

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం పట్ల సంబరాలు

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సమీప భారత రాష్ట్ర సమితి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత పై 24 వేల 658 ఓట్ల మెజార్టీతో గెలుపొందడంపై కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి ఆధ్వర్యంలో టపాసులు పేల్చి సంబరాలు నిర్వహించు కున్నారు. ఈ సందర్భంగా పన్నాల అంజిరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలతోనే కాంగ్రెస్ పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో విజయం సాధించిందని, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఇచ్చిన హామీలను ఒకటొకటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్న తరుణంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం జరిగిందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా ఇలానే ప్రజలు కాంగ్రెస్ పార్టీని



ఆదరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుకుంటున్నా మన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకటేష్ గౌడ్ ,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ ,డైరెక్టర్లు బొల్లె నర్సయ్య, శ్రీరాముల అమరేందర్, మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎఆర్ అక్బర్, కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ,మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మండల కాంగ్రెస్ నాయకులు దోడ రంజిత్ రెడ్డి, మరిపెల్లి జనార్దన్, ఏనుగు రకేష్ రెడ్డి, ఎండీ రహీం, పసుల కృష్ణ ప్రసాద్, నవీన్ రెడ్డి, రసూల్, అనంత్ రెడ్డి, పల్లపు అశోక్, అయిండ్ల గణేష్, మోహన్ రెడ్డి, తొట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జవహర్లాల్ నెహ్రూ జయంతి వేడుకలు.

మెట్పల్లి అర్బన్, ప్రభాతవార్త :



భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నవంబర్ 14 ను బాలల దినోత్సవంగా జరుపుకుంటారు. శుక్రవారం పట్టణంలోని 22వ వార్డులో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పార్టీ పుస్తకాలు జెట్టి లింగం ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. పిల్లల హక్కులు, విద్య మరియు శ్రేయస్సు గురించి అవగాహన కల్పించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... జవహర్‌లాల్ నెహ్రూ నవంబర్ 14 నవంబర్ 1889న అలహాబాద్‌లో జన్మించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టం ఉన్నందున, ఆయన పుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటారు స్వతంత్ర భారతదేశ తొలి ప్రధానిగా, నెహ్రూ ఆర్థిక, సామాజిక మరియు రాజకీయ సంస్కరణలతో దేశ అభివృద్ధికి బాటలు వేశారు. భారతదేశ పిల్లలు మరియు యువతకు విద్యను అందించడానికి నెహ్రూ ఎంతో ఆసక్తి చూపేవారు. తాగునీటి, సాగునీటి ప్రాజెక్టులే ఆధునిక ప్రార్థన మందిరాలు అని పిలుపు ఇచ్చి వాటిని కట్టి చూపించిన మహానీయుడు జవహర్ లాల్ నెహ్రూ ఆయన ప్రభుత్వం ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ , ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ మరియు నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో సహా అనేక ఉన్నత విద్యా సంస్థల స్థాపనను పర్యవేక్షించింది భారతదేశంలోని పిల్లలందరికీ ఉచిత మరియు తప్పనిసరి ప్రాథమిక విద్యను హామీ ఇవ్వడానికి నెహ్రూ తన ఐదు సంవత్సరాల ప్రణాళికలలో ఒక నిబద్ధతను కూడా వివరించారు . ఈ ప్రయోజనం కోసం, నెహ్రూ సామూహిక గ్రామ నమోదు కార్యక్రమాల సృష్టిని మరియు వేలాది పాఠశాలల నిర్మాణాన్ని పర్యవేక్షించారు. పోషకాహార లోపాన్ని ఎదుర్కోవడానికి పిల్లలకు ఉచిత పాలు మరియు భోజనం అందించడం వంటి చొరవలను కూడా నెహ్రూ ప్రారంభించారు. వయోజన విద్యా కేంద్రాలు మరియు వృత్తి మరియు సాంకేతిక పాఠశాలలు కూడా పెదల కోసం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి,నాయిని సురేష్ గౌడ్ , జాకీర్, ముహమ్మద్ షాకీర్, యామ రాజయ్య,పూదరి నర్సాగౌడ్, జెటీ లక్ష్మణ్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో అధిక లాభాలు

### వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి

**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త:** ఆయిల్ పామ్ సాగుతో రైతులు అధిక లాభాలు పొందవచ్చని వెలిమినేడు పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి అన్నారు. చిట్యాల మండలంలోని వెలిమినేడు గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఆయిల్ పామ్ పంటల సాగు విధానంపై శుక్రవారం రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట మిగతా పంటలను పోల్చుకుంటే ఖర్చు చాలా తక్కువగా ఉంటుం దన్నారు. ఈ పంటకు చీడపీడ పురుగుల బెడద తక్కువ ఉంటుందని, ఆయిల్ పామ్ పంటకు ఎరువులు కూడా తక్కువగా వాడు కోవచ్చని సూచించారు. దీనివల్ల రైతులకు ఉపయోగమే కాకుండా పంట మార్పిడి చేయడం వల్ల నేల సారవంతం కూడా పెరుగుతుందన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను ఒకసారి నాటితే 30 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తాయన్నారు. నాలుగో సంవత్సరం నుంచి రైతుకు పంట చేతికి వస్తుంది. మొదటి నాలుగు సంవత్సరాల వరకు ప్రభుత్వమే నిర్వహణ ఖర్చులు భరిస్తున్నదని తెలిపారు. మొదటి మూడు సంవత్సరాలు మొక్కజొన్న, పత్తి, వేరుశనగ లాంటి పంటలను అంతర పంటగా సాగు వేసుకోవచ్చని, నాలుగో సంవత్సరం నుంచి పంట దిగుబడి వస్తుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగుచేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరాల్లో అంతర పంటల సాగుకు, కలుపు తీయడానికి, ఇతర నిర్వహణ ఖర్చుల కోసం ఎకరానికి రూ.4,200 ఆర్థిక సాయం అందిస్తోందని తెలిపారు. మార్కెట్లో రూ.193 ఉన్న మొక్కలను సబ్సిడీపై కేవలం రూ.20కే రైతులకు సప్లై చేస్తోందని, డ్రిప్ యూనిట్ ఖర్చులో ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం సబ్సిడీగా అందిస్తోందని, ప్రతిరైతు



సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తున్నందున ఆసక్తితో పలువురు రైతులు సాగుచేస్తామని పేర్లను నమోదు చేసుకున్నారని పేర్కొన్నారు. అంతకు ముందు సహకార వారోత్సవాల సందర్భంగా పీఏసీఎస్ కార్యాలయంలో ఆయన సహకార జెండాను రైతులు, డైరెక్టర్లతో కలిసి ఎగురవేశారు. ఈకార్య క్రమంలో జిల్లా సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ జ్యోతిర్మయి, పతాంజలి సంస్థ మేనేజర్ వినయ్ కుమార్, మండల వ్యవసాయాధికారి పగిడిమర్రి గిరిబాబు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ చైర్మన్ పిశాటి భీష్మారెడ్డి, డైరెక్టర్లు గంగాపురం భాస్కర్ గౌడ్, మామిడి శ్రీరాములు, బోయపల్లి స్వామి గౌడ్, సీఈవో బొంతల రాజిరెడ్డి, ఏఈవో కృష్ణకుమారి, మాజీ సర్పంచులు దేశబోయిన మల్లమ్మపాపయ్య, సామిడి మోహన్ రెడ్డి, మాజీ సింగిల్విండో వైస్ చైర్మన్ కొంపల్లి వెంకట్ రెడ్డి, చీమల వీరేశం, పాలసంఘం చైర్మన్ మారగోని యాదయ్య, మాజీ వార్డు సభ్యులు అంశల సత్యనారాయణ, ఏనుగు పద్మారెడ్డి, మాజీ ఎఎంసీ డైరెక్టర్ చింతకింది వెంకటేష్, పాలసంఘం మాజీ చైర్మన్ కర్నాటి మల్లారెడ్డి, రైతులు మేడి స్వామి, దేశబోయిన మల్లేష్, దేవరపల్లి ప్రతాప్ రెడ్డి, సుర్కంటి నర్సిరెడ్డి, నాతి కాటమయ్య, మెట్టు యాదయ్య, దాసరి కిష్టమ్మ పాల్గొన్నారు.

# సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు

### 80 మంది విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్ పంపిణి

### సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలి గిరి



**పెద్ద అడిశర్లపల్లి,14 నవంబర్ ప్రభాతవార్త:** అంతర్జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా సిఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గుడిపల్లి, కేశంనేనితండా పాఠశాలలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠ శాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంఈఓ సముద్రాల శ్రీనివాస్, సిఎస్ ఫౌండేషన్ చైర్మన్ గోలిగిరి పర్యావరణ పరిరక్షణపైన విద్యార్థులకు అవ గాహన అవగాహన కల్పించారు, గుడిపల్లి మండలం కేంద్రం, కేశంనేనిపల్లి మండల పరిషత్ పాఠశాలలోని విద్యార్థుని విద్యార్థులకు స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ చేయడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ కాలుష్య కోరలలో చిక్కుకున్న పర్యావరణాన్ని పరిరక్షి ఒడదానికి విద్యార్థులు నడుంబిగించాలని, దానికి మొదటగా ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టాలని, భూమిపై పుట్టిన మనిషిగా, భూతల్లిని కాపాడుకునే బాధ్యత, తరగతి గదుల నుంచి ప్రారంభించాలన్నారు. ప్రభుత్వాలు ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు చేపట్టినప్పటికీ ప్రజలలో చైతన్యం రాక ప్లాస్టిక్ వాడకం తో ప్రజలు అనా రోగ్యానికి గురవుతున్నారు. పాఠశాల విద్యార్థులు సైతం ప్లాస్టిక్ బాటిళ్లలో నీళ్లు తాగుతూ, బాల్యంలోనే అనారోగ్యాలు గురి కావడం జరుగు తుంది. విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే, నాణ్యమైన చదువు అభ్యసించి ఉన్నతమైన స్థానాలను అధిరోహిస్తారని తదనంతరం ఆరోగ్య భారతావని నిర్మాణం సాధ్యమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దానికి నా వంతు ప్రయత్నం గా స్టీల్ వాటర్ బాటిల్స్ పంపిణీ మొదటగా పాఠశాలనుండే ప్రారంభించానని అన్నారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండలాధికారి సముద్రాల శ్రీనయ్య గారు ప్రభుత్వ పాఠశాలలో చదివే అటువంటి విద్యార్థుల, ఆరోగ్య రక్షణకు, సిఎస్ ఫౌండేషన్ చేపట్టిన పర్యావరణ పరిరక్షణ కార్యక్రమం గర్వించదగ్గదన్నారు. ఆరుగురు ఉన్న విద్యార్థుల నుండి 80 మంది విద్యార్థులను పాఠశాలలో చదివే విధంగా వారిని ప్రోత్సహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీను అన్నయ్య గారితో పాటు, పాఠశాల హెడ్మాస్టర్ దేశిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, అంగన్వాడి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ బాలల దినోత్సవం

### అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**నల్గొండ రూరల్ నవంబర్ 14, ప్రభాతవార్త:** నల్గొండ మండలం లోని ఖాజీ రామారం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాల దినోత్సవం వేడుకలు ప్రధానో పాధ్యాయులు యుగేంధర చారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వతంత్ర భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాఠశాలలో బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శన పలువురిని అలరించాయి. హెచ్ఎమ్ యుగేంధరా చారి విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే చదువు ప్రధాన లక్ష్యంగా ఎంచుకొని ముందుకు వెళ్లాలని, బలమైన లక్ష్యంతో చదువు కొనసాగిస్తే గమ్యం చేరుకోవడం సులభతరం అవుతుందని, విద్యార్థులు ఆ దశగా అడుగులు వేయాలని, బంగారు భవిష్యత్తును చదువుతోనే నిర్మించుకోవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాధిక, బిక్షం, భారతి, పారిజాత, నాగయ్య, రామకృష్ణ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కు అందజేత

**చిట్యాల రూరల్, నవంబర్ 14, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని ఉరుమడ్ల గ్రామానికి చెందిన పాలకూరి చంద్రయ్య ఇటీవల అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందాడు. వైద్యఖర్చులకు సంబంధించిన బిల్లులతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా ప్రభుత్వం నుంచి రూ.10,500 విలువైన చెక్కు మంజూరైంది. ఈ చెక్కును శుక్రవారం తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి లబ్ధిదారుడి భార్య ఇందిరకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతిఒక్కరు సీఎం సహాయనిధి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపీటీసీ పోలగోని స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు, మాజీ ఉప సర్పంచ్ ఉయ్యాల లింగయ్య, జనపాల శ్రీను, బొడ్డు శ్రీను, గుత్తా రవీందర్ రెడ్డి, అనంతుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

**చొప్పదండి ప్రభాతవార్త,** మండలంలోని పలు ప్రైవేటు ప్రభుత్వ విద్యా సంస్థలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల పాఠశాలలో శ్రీకృష్ణవేణి టాలెంట్ స్కూల్ గీత విద్యాలయం లిటిల్ ఐలాండ్ వినాదరి విద్యాలయం గిర్వాణి ఎక్సలెంట్ పాఠశాల ఆకాష్ పబ్లిక్ స్కూల్ హరికిషన్ ఇప్పనపల్లి జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఆర్నకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాగంపేట ప్రాథమిక పాఠశాల తదితర విద్యాసంస్థలలో బాలా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమాలలో గురుకుల ప్రిన్సిపల్ ఎల్ స్వాతి కరస్పాండెంట్లు కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి గుర్రం ఆనందర్ రెడ్డి లింగారావు కడారి రవికుమార్ కునమల్ల దేవానంద్ కొండ గంగయ్య సిరిపురం శ్రీనివాస్ కొండ నాగరాజు ప్రభుత్వ ఉపాధ్యాయులు బిజిలి కనకయ్య తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థి దశలోనే లక్ష్యాలను ఎంచుకోవాలి

### సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి



**చొప్పదండి ప్రభాతవార్త,** విద్యార్థులు విద్యార్థి దశలోనే నిర్దేశిత లక్ష్యాలను ఎంచుకొని లక్ష సాధన కోసం కృషి చేయాలని సిద్ధార్థ విద్యా సంస్థల అధినేత దాసరి శ్రీపాల్ రెడ్డి అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని సిద్ధార్థ పాఠశాలలో నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకలలో ఆయన పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా ర్థులు విద్యార్థి దశలోనే భవిష్యత్తు ప్రణాళికను సిద్ధం చేసుకుని ముందుకు సాగితే లక్ష సాధనలో విజయం సాధిస్తారని అన్నారు స్వర్గీయ మాజీ ప్రధాని జవహర్లాల్ నెహ్రూకు పిల్లలంటే చాలా ఇష్టమని అందుకే ఆయన జన్మదినం సందర్భాన్ని బాలల దినోత్సవం గా దేశమంతా నిర్వహించు కుంటారని అన్నారు ప్రతి విద్యార్థి చదువును కష్టం అనుకోకుండా ఇష్టం అనుకొని చదివితే విజయాలను సాధిస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్ధార్థ బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు

## సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముు

**ప్రభాతవార్త ఏటూరునాగారం నవంబర్ 14:**



సహకార సంఘాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక లాంటివని సీఈఓ జగన్నాథ రావు అన్నారు మండల కేంద్రంలోనిప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఏటూరునాగారం ఆధ్వర్యంలో 72వ అఖిల భారత సహకార వారోత్సవాలు శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 14 నుండి 20 వరకు సహకార వారోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు . సహకార భావనను ప్రజల్లో విస్తృతంగా చాటిచెప్పి, రైతులు, మహిళలు, యువత, గ్రామీణాభివృద్ధి రంగాల్లో సహకార సంస్థల పాత్రను మరింత బలోపేతం చేయడం ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు.. రైతుల ఉత్పత్తిదారులందరూ కలిసి ముందడుగు వేస్తేనే గ్రామాల అభివృద్ధి సాధ్యమవుతుందనీ, ఏటూరునాగారం శితిదీలే ఈ దిశగా ఎన్నో నూతన కార్యక్రమాలను చేపడుతోంది" అని తెలిపారు ఈ కార్యక్రమంలోసంఘ సిబ్బంది అజ్మద్ పాష ,పర్వీన్ పాల్గొన్నారు.